

తిరుపతి తారకరామా మైదానంలో ఆగస్టు 15వేడుకల రిహార్సల్స్


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
చిత్తూరు
బుధవారం, 9 ఆగస్టు 2017 | 16

పాలెగాళ్ల పోరు

చిత్తూరు జిల్లాలో స్వాతంత్ర్య పోరాటం పాలెగాళ్లతోనే మొదలైంది. తొమ్మిదిమంది పాలెగాళ్లు పరాయి పాలనకు వ్యతిరేకంగా ఐదేళ్ల పాటు పోరాడారు. బ్రిటీష్ పాలకులను ముప్పు తిప్పలు పెట్టారు.పాలెగాళ్ల వీరోచిత పోరాటం విఫలమైనా.. భావితరాలకు స్ఫూర్తినిచ్చింది. అందరినీ సమైక్యపరచి జాతీయోద్యమ దిశగా నడిపింది.

వివరాలు 2లో..

నవ్యాంధ్ర ప్రదేశ్ స్వాతంత్ర్య దినోత్సవాలకు తిరుపతి ముస్తాబవుతున్న వేళ...జిల్లాకు సంబంధించిన స్వాతంత్ర్య పోరాట గాథలు నేటినుంచి...



1801లోనే ఆంగ్లేయులపై తిరుగుబాటు ● ఓడిపోయినా.. స్ఫూర్తి నింపిన పోరాటం

ఆన్‌లైన్‌లో పోలీసు పాలన

పేపర్‌లెస్ పోలీసుస్టేషన్లకు బృహత్తర ప్రణాళిక సిద్ధం

దర్యాప్తు వివరాలు ఇంట్లోనే తెలుసుకునే అవకాశం

అందుబాటులోకి సీసీటీఎన్ఎస్

ఇప్పటికే 30470 కేసుల అప్‌లోడింగ్ పూర్తి

వివరాలు 14లో..

టీచర్ల కౌన్సెలింగ్‌కు కరెంటు కష్టాలు

- 700మంది ఎస్జీటీలకు బదిలీలు
- పూర్తయిన మ్యాథ్స్, ఫిజికల్‌సైన్సు స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు
- నేడు మరో 700మందికి కౌన్సెలింగ్

2

కార్పెంటర్‌ను బలిగొన్న మద్యం మత్తు

3

- పెద్దమండ్యంలో దారుణం

ప్రజల వద్దకే పాలన

- రేపటినుంచి రెవెన్యూ అధికారుల పల్లెబాట
- తొలివిడతలో మండలానికో గ్రామం ఎంపిక
- వారానికి రెండురోజులు గ్రామాల్లోనే నిద్ర
- వందశాతం భూసమస్యల పరిష్కారానికి కృషి
- చుక్కల భూములపై అనుభవదారుల పేరిట రైత్వారీ పట్టాలు జారీ
- వంద గజాల్లోపు ఆక్రమణల క్రమబద్ధీకరణ
- జాయింట్ కలెక్టర్ శ్రీగిరీషా వెల్లడి

దశాబ్దాల తరబడి భూసమస్యలతో ఇబ్బంది పడుతున్న గ్రామీణప్రజల ఇంటివద్దకే రెవెన్యూ యంత్రాంగం వెళ్లనుంది.తొలి విడతగా మండలానికొక రెవిన్యూ గ్రామానికి వెళ్లి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న భూవివాదాలను, పట్టాదారు పాసుపుస్తకాల సమస్యలను, భూగట్టు సమస్యలను వందశాతం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనుంది. తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్వో, సర్వేయర్ ఓ బృందంగా ఏర్పడి ప్రతి వారంలో గురు, శుక్రవారాలు గ్రామాల్లోనే నిద్ర చేసి సమస్యలను పరిష్కరించనుంది.

వివరాలు 6లో..





బెంగళూరు-చెన్నై రహదారిలోని లక్ష్మయ్యకండ్రిగ వద్ద తరచూ ప్రమాదాలు జరిగే మలుపు

ప్రమాదాలపై అప్రమత్తం

7

జిల్లావ్యాప్తంగా 255 బ్లాక్‌స్పాట్ల గుర్తింపు

ప్రమాదాలెక్కువ జరిగే 95 ప్రదేశాల్లో నివారణ చర్యలపై కలెక్టరుకు నివేదిక



బ్రిటీష్‌పై వ్యతిరేకత.. స్వాతంత్ర్య పోరాటం.. జిల్లాలో 1801లోనే మొదలైంది. ఐదేళ్లపాటు జిల్లాకు చెందిన తొమ్మిది మంది పాలెగాళ్లు వీరోచిత పోరాటం జరిపారు. పరాయి పాలనకు వ్యతిరేకంగా బ్రిటీష్ ఐదేళ్ల పాటు పోరాడారు. ఆంగ్ల సేనలను ముప్పుతిప్పలు పెట్టారు. ఈ పోరులో పాలేగాళ్లు ఓటమి చెందినా.. భావి తరాలకు మాత్రం స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తినింపారు.

తొలిపోరు ఐదేళ్లు..!

1801లోనే ఆంగ్లేయులపై పాలెగాళ్ల తిరుగుబాటు

ఓడినా.. స్ఫూర్తినింపిన పోరాటం

ఆంధ్రజ్యోతి
తిరుపతి

■ తిరుగుబాటుకు నేపథ్యం

ప్రాచీన చరిత్ర, స్వతంత్ర భావాలు గల చిత్తూరు పాలెగాళ్లపై 1801లో ఆంగ్లేయులు తమ పెత్తనాన్ని మొదలు పెట్టారు. విపరీతంగా పేష్కష్ (పన్ను) భారం మోపారు. వారి స్వాతంత్ర్యాన్నీ హరించే ప్రయత్నం చేశారు. వీరికి చెందిన పలు హక్కులు తొలగించారు. కావలి అధికారం (పోలీసు) ప్రభుత్వ పరం చేశారు. కావలిగాళ్ల హోదాలో పాలెగాళ్ల అధీనంలోని సర్కారు భూములు లాక్కొన్నారు. పాలెగాళ్ల అనుచరులు అనుభవిస్తున్న అమరం, చెల్లూరు, కట్టుబడి, మాన్యం తదితర ఇనాంలు, మిరాశీలు, మేరలు రద్దు చేశారు. పేష్కష్ బాకీ పడితే బంధించేవారు. బాకీకి బదులు పాళేలను పూర్తిగా లేదా పాక్షికంగా ఇవ్వమనేవారు.వీరి అనుచరులైన ప్యూన్లను తొలగించా లని ఆంగ్లేయులు ఆజ్ఞాపించారు. పాళేల్లోని కోటలు కూల్చమన్నారు. ఆంగ్ల సైన్యాలు నడవటానికి రోడ్లు వేయమన్నారు. పాలెగాళ్లతో ఆంగ్లాధికారులు అతి కరకుగా ప్రవర్తించేవారు. వీరి అనుచర సైనికులను (అమరం, కట్టుబడి ప్యూన్లు) దొంగలని, దోపిడీదారులని ముద్రవేసి బాధించేవారు. ఇవన్నీ పాలెగాళ్ల తిరుగుబాటుకు దారి తీశాయి.

■ ఐదేళ్లపాటు పోరు

బ్రిటీష్ చర్యలతో కోపోద్రిక్తులైన పాలెగాళ్లు తొలుత పన్నుల నిరాకరణోద్యమాన్ని ప్రారంభించారు. దీంతో ఆంగ్లేయులు వీరిని బంధించి.. హింసించేవారు. ఈ క్రమంలో పాలెగాళ్లు తిరుగుబాటు తీవ్రం చేశారు.తమ ప్రాంతాల్లో పయనించే ఆంగ్లేయులను ముట్టడించి బాధిం చేవారు. ఆ తర్వాత ఆంగ్లేయుల అధీనంలోని అంబూర్ వంటి సర్కారు జిల్లాలను ముట్టడించారు. ఇక, నర్గంతి పాలెగాడు, అతడి మిత్రులు కలిసి సర్కారు జిల్లాలను ధ్వంసం చేశారు. చిత్తూరులోని సర్కారు ఖజానా కొల్లగొట్టేందుకు ప్రయత్నించారు. దీంతో లెఫ్టినెంట్ కల్నల్ డార్లీ పెద్ద సైన్యంతో చిత్తూరు పాళేల్లోకి ప్రవేశించాడు. పెనుమూరు వైపు సైన్యంతో పయనించి మొగరాలను ముట్టడించి ఆ పాళేన్ని స్వాధీనం చేసుకున్నాడు. మొగరాల, పాకాల పాలెగాళ్లయిన చెన్నప్పనాయుడు, శేషమ నాయుడును వెల్లూరు, చెంగల్పట్టులో బందీగా ఉంచారు. తర్వాత కల్లూరు, పులిచర్ల కోటలను ఆంగ్లేయుల సైన్యం ముట్టడించింది.పుల్లూరు కోట వద్ద భీకర పోరాటం జరిగింది. అనంతరం మొగరాలలోని ఆంగ్ల సైన్యాన్ని ముట్టడించి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. గుడియాత్తంలోని కలెక్టర్ రక్షక భటులను ముట్టడించారు. ఆ దశలోనే నాగపేట వద్ద ఆంగ్ల సైనిక నాయకుడు కెప్టెన్ బ్రూస్‌కు కల్లూరు, పుల్టూరు, పులిచర్ల పాలెగాళ్ల మధ్య తీవ్ర పోరాటం సాగింది. ఈ పోరాటంలో పాలెగేళ్లు ఓడిపోయినా.. తిరుగుబాటును మాత్రం ఆపలేదు. సర్కారు ప్రాంతాలైన పల్లికొండ, కీలేశ్వర్, కలతనూరు, కళత్తూరులను ముట్టడించారు. శాంతియుత మార్గాల ద్వారా పాలెగాళ్ల ఉద్యమాన్ని ఆపాలని బ్రిటీష్ ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 1801 నుంచి 1805 వరకు ఐదేళ్ల పాటు జిల్లాలోని పాలెగాళ్లు బ్రిటీష్ సైన్యాన్ని ముప్పుతిప్పలు పెట్టారు.

■ స్ఫూర్తి నింపిన పోరాటం

బ్రిటీష్ సేనతో సుదీర్ఘ కాలం పోరాడే శక్తిలేక పలువురు పాలెగాళ్లు పరారయ్యారు. ఎదురుకొండ ముద్దురామప్ప మాత్రం మడమ తిప్పకుండా పోరాడి.. ఉరిశిక్షకు గురయ్యాడు. పాలెగాళ్ల పోరాటంలో వారి బంధువులు, అనుచరులు, కట్టుబడిదారులు, ఇనాందారులు, గ్రామాధికారులు, మిరాశీదారులు కులపెద్దలు, బ్రాహ్మణులు, రైతులు, వృత్తిపనుల వారు భాగస్వాములయ్యారు. ఆంగ్లేయుల నుంచి స్వాతంత్ర్యాన్ని పొందేందుకు కృషి చేశారు. జిల్లాలోని పాలెగాళ్ల వీరోచిత పోరాటం విఫలమైనా.. భావితరాలకు స్ఫూర్తినిచ్చింది. అందరినీ సమైక్య పరచి జాతీయోద్యమ దిశగా నడిపింది.

■ తొలి పోరాటంలో తొమ్మిదిమంది

చిత్తూరు పాళేగాళ్లని పేరుగాంచిన తొమ్మిది మంది తొలి పోరాటానికి నాయకత్వం వహించారు.ఇది ఉమ్మడి నాయకత్వాన సాగిన ఉద్యమం. ఆరు.. పాకాలను పాలించిన శేషమ నాయుడు, పుల్లూరు.. కుమార రఘునాథనాయుడు, కల్లూరు..రంగపతి రాజు, మొగరాల.. చెన్నప్పనాయుడు, పులిచర్ల.. తిమ్మానాయుడు, ఎదురుకొండ..ముద్దు రామప్పనాయుడు, నర్గంతి.. అనంతప్ప నాయుడు,తుంబ.. మల్లప్ప నాయుడు, బంగారుపాళ్యం.. చంద్రశేఖర నాయుడు.



టీచర్ల కౌన్సెలింగ్‌కు కరెంటు కష్టాలు

ఒకరోజే 700 మంది ఎస్జీటీలకు కౌన్సెలింగ్

పూర్తయిన మ్యాథ్స్, ఫిజికల్‌సైన్సు స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు ● నేడు మరో 700 మందికి





కౌన్సెలింగ్‌లో పాల్గొన్న అధికారులు - షర్మన్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో వేచి ఉన్న ఉపాధ్యాయులు

చిత్తూరు సిటీ: జిల్లా కేంద్రంలో మంగళవారం రాత్రి 7.30 నుంచి గంటకు పైగా కరెంటు సరఫరా ఆగిపోవడంతో ఆ ప్రభావం టీచర్ల కౌన్సెలింగ్‌పై పడింది. దాంతో బదిలీల కౌన్సెలింగ్ చాలావరకు ఆలస్యమైంది. ఎస్జీటీలకు కౌన్సెలింగ్ జరుగుతున్న షర్మన్ బాలికోన్నత పాఠశాలలో సాయంత్రం 6.15 గంటలప్పుడు ఓ టీచర్స్ యూనియన్ లీడర్ కాలు తగిలి కింద పడిపోవడంతో ల్యాప్‌టాప్ పగిలి సుమారు గంట పాటు కౌన్సెలింగ్ ఆగిపోయింది. అయితే సిబ్బంది డీఈవో కార్యాలయానికి వెళ్ళి మరో ల్యాప్‌టాప్ తీసుకొచ్చి కౌన్సెలింగ్‌ను కొనసాగించారు. దాంతో ఇక్కడ కౌన్సెలింగ్ అనుకున్న సమయానికంటే మరింత ఆలస్యమైంది. రాత్రి 8.30 గంటలకు కూడా 200 మందికి పైగా ఎస్జీటీలు వేచివుండడంతో అర్ధరాత్రి పైగా కూడా కౌన్సెలింగ్ కొనసాగే పరిస్థితి ఏర్పడింది. అయితే మంగళవారం ఒక్కరోజే 700 మందికి కౌన్సెలింగ్ జరిగింది.

మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు పూర్తి

సోమవారం ప్రారంభమైన మ్యాథ్స్, ఫిజికల్ సైన్సుకు చెందిన స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు మంగళవారం రాత్రికి పూర్తయ్యాయి. ఈ రెండు సబ్జెక్టులకు సంబంధించిన కౌన్సెలింగ్‌ను పీసీఆర్ హైస్కూల్‌లో రెండు కేంద్రాల్లో చేపట్టారు. అయితే సోమవారం అర్ధరాత్రి వరకు కొనసాగినప్పటికీ... చాలామంది మిగిలిపోవడంతో మంగళవారం కూడా చేపట్టి రాత్రికి పూర్తిచేశారు. అయితే మ్యాథ్స్ సెంటర్‌లో కౌన్సెలింగ్‌ను నిర్వహించిన అధికారులు టీచర్లు స్కూళ్ళను ఎంపిక చేసుకొనే విషయంలో ఒత్తిడి తేవడంతో వారు ఆందోళనకు గురై ఇబ్బంది పడాల్సివచ్చింది. మరి కొందరైతే బదిలీలే వద్దనుకొని వెనుతిరిగారు.

నేడు 700 మంది ఎస్జీటీలకు కౌన్సెలింగ్

బుధవారం జిల్లాలోని 1001 నుంచి 1700 వరకు క్రమసంఖ్య కల్గిన ఎస్జీటీలకు షర్మన్ హైస్కూల్లో కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ తెలిపారు. 1001 నుంచి 1350 వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహ్నం పైన 1351 నుంచి 1700 వరకు కౌన్సెలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. అదేవిధంగా 149 మంది ఉర్దూ ఎస్జీటీలకు పీసీఆర్ హైస్కూల్ (డీసీఈబీ)లో మధ్యాహ్నం 2 గంటలకు, 71 మంది ఎస్జీటీ తమిళం టీచర్లకు పీసీఆర్ హైస్కూల్ (ఆర్ఎంఎస్ఏ బ్లాక్)లో మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. అదేవిధంగా 23మంది స్కూల్ అసిస్టెంట్ సోషియల్, ఉర్దూ టీచర్లకు పీసీఆర్‌లోని డీసీఈబీలో 2 గంటల పైన నిర్వహిస్తామని వివరించారు. అదేవిధంగా ఏడుగురు స్కూల్ అసిస్టెంట్ తమిళం టీచర్లకు పీసీఆర్ గర్ల్స్ హైస్కూల్ (ఆర్ఎంఎస్ఏ బ్లాక్)లో మధాహ్నం 2 గంటలనుంచి, 14 మంది స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ టీచర్లకు పీసీఆర్ డీసీఈబీ బ్లాక్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. స్పెషలిస్ట్ టీచర్స్ (డ్రాయింగ్, మ్యూజిక్, ఆర్ట్స్) లకు పీసీఆర్ హైస్కూల్ ఆర్ఎంఎస్ఏ బ్లాక్‌లో మధ్యాహ్నం 2 గంటలపైన కౌన్సెలింగ్ నిర్వహిస్తామని, టీచర్లంతా వారికి కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాలని ఆయన కోరారు.

ఎన్టీఆర్ గృహకల్ప లబ్ధిదారులకు నిధుల గ్రహణం

లోపభూయిష్టంగా మార్గదర్శకాలు ● ఉపాధి బిల్లులకు ఎదురుతెన్నులు

వడమాలపేట: ప్రభుత్వం ఎన్టీఆర్ గృహకల్ప లబ్ధిదారులకు చెల్లించాల్సిన నిధులకు 'ఉపాధి' గ్రహణంగా మారింది. మూడునెలలుగా ఉపాధి పథకం కింద చెల్లింపుల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం, అధికారుల అవగాహన రాహిత్యం కారణంగా పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇళ్ళ మంజూరుకు ముందే ఎన్ఆర్ఈజీఎస్ శాఖకు కచ్చితమైన నిబంధనలతో కూడిన ఉత్తర్వులు ఇవ్వలేదు. దీంతో ఉపాధి సిబ్బంది ఎటూ తేల్చుకోలేక కొంతమేరకే బిల్లుల చెల్లింపులు చేసి చేతులు దులుపుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్టీఆర్ గ్రామీణ గృహకల్ప నిర్మాణాల కింద ఒక్కో గృహ నిర్మాణానికి 1.50 లక్షల రూపాయలు మంజూరు చేశారు. అందులో హౌసింగ్ ద్వారా 92 వేల రూపాయలు, ఉపాధి నిధుల ద్వారా 58 వేల రూపాయలు లబ్ధిదారులకు అందజేసేలా గతంలో ప్రభుత్వం నిబంధనలు విధించింది. హౌసింగ్ శాఖ ద్వారా నిబంధనల మేరకు ఇళ్ళ నిర్మాణం పూర్తయిన వారికి నాలుగువిడతలుగా బిల్లులు చెల్లిస్తున్నారు. అయితే ఉపాధి పథకం ద్వారా చెల్లించాల్సిన బిల్లులకు సంబంధించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాకపోవడంతో బిల్లుల చెల్లింపులపై ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా ప్రభుత్వం 20 రోజుల క్రితం ఎన్టీఆర్ గృహకల్ప లబ్ధిదారులకు ఉపాధి ద్వారా చెల్లింపులు నిలిపి వేయాలని, పూర్తి స్థాయిలో హౌసింగ్‌శాఖ ద్వారా బిల్లులు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే హౌసింగ్‌శాఖకు సరైన మార్గదర్శకాలు అందకపోవడంతో లబ్ధిదారులు బిల్లుల కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క వడమాలపేట మండలంలోనే 2017-18 సంవత్సరానికి 400 ఇళ్ళకు ప్రతిపాదనలు పంపగా 290 ఇళ్లు మంజూరయ్యాయి. ప్రస్తుతానికి 98 ఇళ్లు నిర్మాణాలు పూర్తయ్యాయి. 110 ఇళ్లు పునాదులు పూర్తయి గోడల దశలో ఉన్నాయి. ఈ క్రమంలో లబ్ధిదారులకు విడతల వారీగా హౌసింగ్‌శాఖ ఎప్పటికప్పుడు గతంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బిల్లులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేసేది. అయితే ఖచ్చితమైన నిబంధనలు లేకపోవడంతో మూడు నెలల నుంచి ఉపాధి ద్వారా లబ్ధిదారులకు ఏ విధంగా చెల్లించాలో తెలియక సిబ్బంది తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడింది.



వడమాలలో ఉపాధి బిల్లుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారు హేమావతి

మద్యం మత్తులో కార్పెంటర్‌పై యువకుల దాడి

ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి



మృతి చెందిన సత్తార్

మదనపల్లె అర్బన్: అతిగా మద్యం సేవించిన ముగ్గురు యువకులు ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన బాధితుని కుటుంబీకులు 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం రాత్రి పెద్దమండ్యం మండలంలో చోటు చేసుకుంది. వివరాలు...మండల కేంద్రానికి సమీపంలోనే పాతూరుకు చెందిన షేక్ సత్తార్ బేగ్(32) కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య షాహీన, ఇద్దరు కుమారులున్నారు. ఇతడి బావమరిది అదే గ్రామానికి చెందిన ఇమ్రానX పెద్ద మండ్యంలో వస్త్రదుకాణం నిర్వహిస్తున్నాడు. మంగళవారం రాత్రి 8గంటల సమయంలో ఇమ్రానX దుకాణం మూసివేసి ఇంటికి నడుచుకుని వస్తుండగా మార్గమధ్యంలో జెండామాను వద్ద గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు హర్షవర్ధనX , విష్ణు, మణిలు మద్యం మత్తులో ఇమ్రానX పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. దీంతో వీరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఏడ్చుకుంటూ ఇంటికెళ్లాడు. కాగా వీధిలో నిలబడి ఉన్న తన మామ సత్తార్‌కు ఈ విషయాన్ని చెప్పాడు. దీంతో ఆవేశానికి గురైన సత్తార్ జెండా మాను వద్దకు చేరుకుని యువకులను మందలించాడు. ఈ క్రమంలో మద్యం మత్తులో చెలరేగిన ఆ యువకులు సత్తార్‌పై కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచారు. గమనించిన కుటుంబీకులు గ్రామస్థుల సహాయంతో బాధితుని 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.

కాగా యువకులు అప్పటికే అక్కడినుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న పెద్దమండ్యం పోలీసులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి చేరుకుని బాధిత కుటుంబీకులను, గ్రామస్థులను విచారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దమండ్యం పోలీసులుతెలిపారు. దీంతో బాధిత కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

రైలు కిందపడి బీటెక్ విద్యార్థి మృతి





కళ్యాణ్‌బాబు మృతదేహం, తెగిపడిన తల

చంద్రగిరి: మండలంలోని నరసింగాపురం రైల్వేగేటు వద్ద రైలు కింద పడి బీటెక్ విద్యార్థి మృతి చెందాడు. రైల్వే పోలీసుల కథనం మేరకు.. మంగళవారం మధ్యాహ్నాం రైల్వేగేటు సమీపంలో ఓ యువకుడు రైలు కింద పడి చనిపోయారని రైల్వే పోలీసులకు సమాచారం అందింది. పాకాల రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రమణ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శరీరం నుంచి తల వేరుగా తెగి పడి ఉండటంతో ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. విచారణలో బీటెక్ చదువుతున్న కళ్యాణ్‌బాబు (27)గా గుర్తించారు. ఇతను అనంతపురం జిల్లా గోరంట్ల మండలం కరువులపల్లె తాండాకు చెందిన సత్యానాయక్ కుమారుడిగా తేలింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కత్తితో దాడి చేసి ఉపాధ్యాయురాలి

మెడలో గొలుసు దోపిడీ



చికిత్స పొందుతున్న రేవతి

పుత్తూరు రూరల్: పాఠశాలనుంచి ఇంటికి వెళ్తున్న ఓ ఉపాధ్యాయురాలి మెడలో బంగారు గొలుసును రెండు ద్విచక్ర వాహనాల్లో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు లాక్కెళ్లారు. పుత్తూరు మండలంలోని వేపగుంట సమీపంలో ఈ సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు... వేపగుంట దళితవాడకు చెందిన రేవతి తిరుమలకుప్పం ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. మంగళవారం సాయంత్రం విధులు ముగించుకుని ఆటోలో వేపగుంట క్రాస్ వద్ద దిగింది. అక్కడినుంచి ఇంటికి నడిచి వెళ్తుండగా రెండు ద్విచక్రవాహనల్లో ముగ్గురు యువకులు ఆమెను వెంబడించారు. ఉన్నట్లుండి ఆమెను చుట్టుముట్టి మెడలోని చైనX ను లాక్కోవడానికి ప్రయత్నించారు. ఆమె తన చెనX ను చేతితో గట్టిగా పట్టుకోగా ఓ వ్యక్తి తన కత్తితో చేతిపై దాడి చేశాడు. ఆమె బిగ్గరగా కేకలు వేసే క్రమంలో 40 గ్రాముల చైనX తో ఉడాయించారు. కేకలు విన్న చుట్టుపక్కల వాళ్లు అక్కడికి చేరుకుని గాయపడిన రేవతిని ఆటోలో పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేయించి పోలీసులకు సమాచారం అందించారు. క్రైం పోలీసులు బాధితురాలి నుంచి ఫిర్యాదు తీసుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానము

కాణిపాకం - ఐరాల మండలం - చిత్తూరు జిల్లా

ఆర్.సి. నెం. జె1/2055/2017 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్** తేది : 8-8-2017

శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవములు-2017 సందర్భంగా వివిధ ఐటములకు అనగా పూలు, పూలమాలలు, పూల అలంకరణ మరియు యాగ పూజా సామాగ్రి సరఫరా కొరకు సీల్డు మరియు **"ఇ-ప్రొక్యూర్‌మెంట్"** టెండర్లు ఆహ్వానించడమైనది.

1. సీల్డ్ టెండరు షెడ్యూలు జారీచేయు తేది : 10-8-2017 నుండి 15-8-2017 వరకు.
2. టెండరు షెడ్యూలు జారీచేయు తేది : 16-8-2017 సాయంత్రం 5.00 గం॥ల వరకు.
3. టెండరు షెడ్యూలు బాక్స్ నందు వేయవలసిన తేది : 17-8-2017 మరియు సమయం : సాయంత్రం 3.00 గం॥ల నుండి గం॥ 3.30 ని॥ల వరకు.
4. టెండరు బాక్స్ తెరుచు తేది : 17-8-2017, సాయంత్రం 4.00 గం॥లకు.
5. బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొను ప్రారంభము తేది : 10-8-2017 మ॥ 1.00 గం॥లకు.
6. బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 16-8-2017 మ॥ 1.00 గం॥ వరకు.
7. బిడ్ డాక్యుమెంటు సమర్పించుటకు చివరి తేది :16-8-2017 మ॥ 3.00 గం॥ వరకు.
8. టెక్నికల్ బిడ్ తెరుచు తేది : 16-8-2017 సా॥ 4.00 గం॥లకు.
9. ప్రైస్ బిడ్ తెరుచు తేది : 17-8-2017 సా॥ 4.00 గం॥లకు.

ముఖ్య షరత్తులు :

1. సీల్డ్ టెండరు నందు పాల్గొనదలచిన వారు దరఖాస్తుతో పాటు టెండరు షెడ్యూలు ధర రూ. 500/-లు కార్యనిర్వహణాధికారి, స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానము, కాణిపాకం పేరున ఏదేని జాతీయ బ్యాంకు నందు డి.డి. తీసి జతపరచవలెను.
2. తేది : 16-8-2017న, సాయంత్రం 4.00 గం॥లకు మొదటగా ఇ-టెండరు ప్రైస్ బిడ్ డౌన్‌లోడ్ చేసిన తదుపరి సీల్డ్ టెండరు తెరువబడును.
3. ఇ-టెండరు మరియు సీల్డ్ టెండరు నందు టెండరుదారుని లోయస్టు ధరల మేరకు లోయస్టు టెండరుదారునిగా నిర్ణయించబడును.
4. సీల్డ్ టెండరు షెడ్యూల్‌తో పాటు టెండరు ధరావత్తు మొత్తమునకు ఏదేని జాతీయ బ్యాంకు నుండి డి.డి. తీసి జతపరచవలయును మరియు సంబంధిత డాక్యుమెంట్స్‌ను అటస్ట్రేషన్ చేసి జతపరచవలయును. అట్లు డాక్యుమెంట్స్ జతపరచిన షెడ్యూల్సును టెండరు నుండి మినహాయించబడును.

ఇతర వివరములు బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ కొరకు **www.e-procurement.gov.in**లో **apendowmentsmarketing** నందు చూడగలరు. ఇతర వివరముల కొరకు ఫోన్ నెం: **08573 – 281747** ద్వారా తెలుసుకొనగలరు.

సం/- పి. పూర్ణచంద్రరావు, కార్యనిర్వహణాధికారి మరియు సంయుక్త కమీషనరు

DRAVIDIAN UNIVERSITY

Srinivasavanam, Kuppam

e-procurement Tender Notice

Tender Notice NIT No 4&6/DU/Engg/2017-18 Dated: 02-08-2017

Sealed tenders are invited from Registered Contractors/Firms for (1). Supply of Bio-safety Cabinet (BSL-2), (2). Providing internal Electrification and UG cables for Seminar hall. Further details can be seen at e-Procurement Market Place at https://tender.**apeprocurement.gov.in**

Sd/- Registrar

ANNAMACHARYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES : TIRUPATI

Tirupati - 517520. **Ph No : 0877-2285608/ 609**

Website : www.aits-tpt.edu.in, E-mail Id : aitstpt@gmail.com

(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Anantapuram. Accredited by NBA, New Delhi & NAAC, Bangalore)

EAMCET/ ECET/ ICET/ PGECET Counseling Code : AITT

SPOT ADMISSIONS FOR APECET-2017 CANDIDATES

Lateral entry vacancies arised after three phases of **ECET-17** Convener Counseling in EEE, ECE, CSE, Mechanical & Civil Engg. will be filled through Spot Admissions as per Convener, APSCHE guidelines. Date : 12-8-2017, Time : 10.00 A.M. **Eligibility** : Diploma/ B.Sc with or without ECET rank.

OC Category : 44.5% Min. aggregate in Diploma/ B.Sc.

SC/ST/BC : 39.5% Min. aggregate in Diploma/ B.Sc. Category.

Date : 8-8-2017,Contact : **99486 61276** **Sd/- PRINCIPAL**

A.P.S.C.R.I.C.Ltd., Chittoor Sub Division

2-1066/3, R&B Quarters (B-7), Laxminagar Colony, Behind S.P. Bunglow, Chittoor - 517126

SHORT TENDER NOTICE

Tender Notice No./01/R.I.C/CTR/2017-18 Dt : 7-8-2017

Sealed tenders are invited from the eligible bidders for executing the below work.

Sl. No.	Name of the work	No. of Units	Estimate Contract Value	Contractor type
1.	Construction of Potting cum training centre.	1 No.	8,80,300.00	L.S.
2.	Laying of Internal Road with WBM	1 No.	2,55,240.00	L.S.
3. 68,080.00	Construction of Water Storage Tank	L.S.	1 No.	

1. Last date for issue of Schedule 18-8-2017 @ 3.00 P.M.
2. Tender opening date 19-8-2017 @ 3.30 P.M.

For further details please contact in office hours Cell : **98499**

S.V.COLLEGE OF ENGINEERING (SVCE)
S.V. ENGINEERING COLLEGE FOR WOMEN (SVEW)

(Approved by AICTE, Affiliated to JNTUA, Anantapur)

Karakambadi Road, Tirupati-517507.

www.svcolleges.edu.in

ECET 2017 - SPOT ADMISSIONS

Institutional spot admissions will be done for the vacant seats available due to non-reporting and cancellations in the following branches.

ECE, EEE, CSE, IT, MECHANICAL, CIVIL

Eligible candidates are informed to attend SPOT ADMISSIONS with original certificates and fee on **12-08-2017** at **10.00AM.** Admissions will be made as per the guidelines issued by the Convener ECET.

Contact : 8886644969, 9502686599

కాణిపాక వినాయకుడి బ్రహ్మోత్సవాలపై నేడు ఆర్డీవో సమీక్ష

ఐరాల(కాణిపాకం): కాణిపాక వరసిద్ధి వినాయకుడి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై అతిథి గృహంలో అధికారులతో ఆర్డీవో కోదండరామిరెడ్డి బుధవారం సమీక్ష సమీక్షిస్తారని ఆలయ ఈవో పూర్ణచంద్రరావు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

సస్య రక్షణతో అధిక దిగుబడి

పూతలపట్టు: సస్య రక్షణతో మామిడిలో అధిక దిగుబడి సాధించవచ్చని అగ్రికల్చర్ ఏడీ భాస్కరయ్య సూచించారు. కమ్మగుట్టపల్లెలో మామిడి పంటలపై రైతులకు మంగళవా రం శిక్షణ ఇచ్చారు. మామిడి, కూరగాయల పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఉద్యాన శాఖ అధికారి పుష్పలత, సర్పంచ్ కార్తికేయ చౌదరి, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే ఆర్థికాభివృద్ధి


సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి

గంగాధరనెల్లూరు: చేతి వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకుని ఆర్థికాభివృద్ధి చెందాలని డీఆర్డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి సూచించారు. తెల్లజిల్లేడుతో వినాయక ప్రతిమలు చేసి జీవనం సాగిస్తున్న కడపగుంట దళితవాడలో నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. వినాయకుని ప్రతిమలు చేయడానికి ఆసక్తివున్న నిరుద్యోగులు, కళాకారులకు నాబార్డు సహకారంతో 30 మంది వంతున మూడు బ్యాచ్‌లకు శిక్షణ ఇస్తామన్నారు. వినాయకుని ప్రతిమలు విక్రయించుకోవడానికి కాణిపాకంలో గదిని ఇప్పించాలని డీఆర్డీఏ పీడీని కోరగా, ఆలయ ఈవోతో చర్చిస్తామన్నారు. అంతకుముందు ముక్కళత్తూరు కండిగ, నల్లరాళపల్లె వద్ద పండ్ల తోట పెంపకం కోసం రైతులు తవ్విన గుంతలను పీడీ పరిశీలించారు. ఎల్డీఎం రామ్మోహన్‌రావ్, నాబార్డు ఏజీఎం ప్రశాంత్ బాబు, డీపీఎం మునిరత్నం, ఏరియా కోఆర్డినేటర్ నూర్జహాన్, సర్పంచ్ షణ్ముగం, వెలుగు ఏపీఎం పరీద్‌మస్తాన్, టీడీపీ నాయకుడు అబ్బూ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

VEMU INSTITUTE OF TECHNOLOGY
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Anantapuram)
P. Kothakota (P), Tirupati-Chittoor Highway, Chittoor Dt - 517 112.
Email:vemuprincipal@gmail.com, website: www.vemu.org

SPOT ADMISSIONS INTO B.TECH, ECET LATERAL ENTRY 2017-18

A Few Seats are available in the following provided under Spot Admission in B.TECH Courses Through Lateral Entry.

Branch	Vacancy
Computer Science Engineering	22
Civil Engineering	04
Electronics & Communication Engineering	07
Mechanical Engineering	47

Candidates with ECET Rank or a pass In DIPLOMA can approach the college office on or before16-08-2017.
For Admission Contact : 8886661148/49/50 -Principal

రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి : ఎంపీ


స్థానికులతో చర్చిస్తున్న ఎంపీ శివప్రసాద్

దామలచెరువు: ఊటువంక వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పా టుకు కృషి చేస్తానని చిత్తూరు ఎంపీ డాక్టర్ శివప్రసాద్ హామీ ఇచ్చారు. ఊటువంక, జికల మిట్ట గ్రామాల దారి సమస్యపై గ్రామస్థులతో ఆయన మంగళవారం చర్చించారు. డీఎన్ రోడ్డు నుంచి రైల్వేట్రాక్ దాటుకొని గ్రామాలకు వాహనాలు వెళ్ళేందుకు వీలు లేదని గ్రామస్థులు తెలపగా ఎంపీ స్పందిస్తూ ఉన్న రహదారి మ రమ్మతులకు అధికారులను ఆదేశిస్తామన్నారు. పచ్చిపాలపల్లె వద్ద మూసివేసిన రైల్వే గేటును తెరిపించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. టీడీపీ నాయకులు వలపలదశరథ నాయుడు,కుమారస్వామినాయుడు, కోటి, చిన్నబ్బనాయుడు, లక్ష్మీపతి, బాబునాయుడు, పురుషోత్తంనాయుడు, వరలక్ష్మి, లింగయ్యనాయుడు, పొల్గున పాల్గొన్నారు.

గడువుకు ముందే పంచాయతీ భవనాలు పూర్తిచేయాలి


పిల్లర్ల కోసం గుంతలు తవ్వడాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో షైల, సర్పంచ్ గుణారెడ్డి

గంగాధరనెల్లూరు: నిర్దేశించిన సమయంలోపు మండలంలో ఏడు పంచాయతీల భవన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఎంపీడీవో షైల ఆదేశించారు. గంగాధరనెల్లూరులో పంచాయతీ భవన నిర్మాణంలో భాగంగా స్తంభాల కోసం తవ్వుతున్న గుంతలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్కొక్క పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.15 లక్షలు వంతున ఏడు భవనాలకు రూ.1.05 కోట్లు నిధులు విడుదలయ్యాయన్నారు. ముక్కళత్తూరు, పాచిగుంట, బంగారెడ్డిపల్లె, గంగాధరనెల్లూరు, చిన్నవేపంజేరి, మహదేవమంగళం, వేల్కూరు పంచాయతీలకు ఒక్కొక్కదానికి ఉపాధి హామీ నిధుల ద్వారా రూ.13.50 లక్షలు, పంచాయతీ గ్రాంట్ ద్వారా రూ.1.50 లక్షలు నిధులు వెచ్చించనున్నట్టు ఆమె తెలిపారు. ఆమె గంగాధరనెల్లూరు సర్పంచ్ గుణశేఖర్ రెడ్డి, ఈవోఆర్డీ షేక్ అబ్దుల్ గఫూర్, పంచాయతీ కార్యదర్శి బొజ్జయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు పలకల వితరణ


చిన్నారులకు పలకలు అందజేస్తున్న ఉపాధ్యాయుడు తులసీరామ్

పాకాల: మండలంలోని ఐరంగారిపల్లె పంచాయతీ తలారిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పికొత్తకోట జడ్పీహైస్కూల్ ఉపాధ్యాయుడు కెవిఎన్.తులసీరామ్ మంగళవారం పలకలు, బలపాలు, స్వీట్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మెరుగైన విద్యాబోధన అందాలనే ఉద్దేశంతో పిల్లలకు విద్యాసామగ్రి పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెడ్‌మాస్టర్ విజయమోహన్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

1084 మంది పిల్లలకు ఎంఆర్‌వ్యాక్సిన్

యాదమరి: మండలంలో 1084 మంది పిల్లలకు ఎం ఆర్ వ్యాక్సిన్ మంగళవారం వేశామని యాదమరి పీహెచ్‌సి డాక్టర్ తనూజ చెప్పారు. ఈ నెల 15 వరకూ ఈ వ్యాక్సిన్ వేస్తామని చెప్పారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురికి జైలు శిక్ష

పాకాల: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఐదుగురికి 5 రోజులు జైలు శిక్ష విధిస్తూ పాకాల జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేంద్రరెడ్డి మంగళవారం తీర్పుచెప్పారు. ఆదివారం రాత్రి నేండ్రగుంట ఎస్‌ఐ వంశీధర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా బెంగళూరు మారుతహళ్లికి చెందిన శ్రీధర్, నాగేంద్ర, లోకేశ్, పవన్‌కుమార్, కిరణ్‌లు మద్యం తాగి వాహనాలు నడుపుతుండగా అరెస్టు చేసి పాకాల కోర్టులో హాజరు పరిచారు. నిందితుల మీద నేరం రుజువు కావడంతో జడ్జి వీరికి 5 రోజుల జైలు శిక్ష విధించారు.

స్వామినాథన్ మృతి పార్టీకి తీరనిలోటు

వైసీపీ నేత జంగాలపల్లె శ్రీనివాసులు


స్వామినాథన్ కు నివాళులర్పిస్తున్న జేఎంసీ

గుడిపాల: స్వామినాథన్ మృతి పార్టీకి తీరని లోటని చిత్తూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి జంగాలపల్లె శ్రీనివాసులు అన్నారు. మండలంలోని 197 రామాపురం దళితవాడలో రేషన్ షాపు డీలర్‌గా చేస్తూ, పార్టీకి స్వామినాథన్ సేవలను కొనియాడారు. సర్పంచ్ శ్రీదేవి జనార్దన్, వైసీపీ కార్యకర్తలు శంకరయ్య, కుమారి, సెల్వం, బాబు, విల్సన్, దిలీప్, నరసింహులు పాల్గొన్నారు.

పాకాలలో అభివృద్ధి పనుల పరిశీలన


చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ కీర్తి

పాకాల: పాకాల పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులను ట్రైనీ కలెక్టర్ కీర్తి మంగళవారం పరిశీలించారు. చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట సర్పంచ్ కస్తూరి, కార్యదర్శి వీరభద్రుడు, సిబ్బంది ధనుంజయ, గుణశేఖర్ రెడ్డి వున్నారు.

డ్రిప్ తో నీటి ఆదా

పాలసముద్రం: చెరకు సాగు చేసే రైతులు డ్రిప్ పద్ధతిని వినియోగించడం ద్వారా నీటిని ఆదా చేయవచ్చని సాగర్ షుగర్స్ కేన్ సలహాదారులు రాజేంద్ర, మేనేజర్ చంద్రయ్య అన్నారు. డ్రిప్, తుంపర్ల సేద్యంపై మంగళవారం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. చెరకు సాగులో డ్రిప్ విధానం వల్ల కలుపు నివారణకు దోహదపడుతోందన్నారు. కార్యక్రమంలో ఏవోలు సురేంద్రనాయుడు, శివయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	దర్శకుడు
దేవి	మండర్ ఉమెన్ (ఇంగ్లీష్)
గురునాథ	పిడా
ఎంఎస్ఆర్	మాయామాల్
విజయలక్ష్మి	గౌతమ్‌నంద
చాణక్య	నక్షత్రం
వెంకటేశ్వర	మీసై మురుక్కు (త)
ఆనంద్	జబ్ హ్యారీ మెట్ సెజల్


శ్రీ రామినేని వారి పెండ్లిపిలుపు
శ్రీరామినేని వారి
కళ్యాణమహోత్సవమునకు
విచ్చేసి వధూవరులను ఆశీర్వదించ ప్రార్థన
తేది : 09-08-2017
వేదిక : ఆర్.ఎల్.ఎస్. కళ్యాణమండపం
పుత్తూరు రోడ్డు, చిత్తూరు
weds
చి॥సౌ॥ స్నేహచౌదరి
B.E, M.B.A
చి॥డా॥ కళ్యాణ్ చక్రవర్తి పోకూరి
M.B.B.S, M.D
శ్రీమతి ఎస్. గీర్వాణి చంద్రప్రకాష్
చైర్‌పర్సన్, జిల్లా పరిషత్, చిత్తూరు
ఎస్. చంద్రప్రకాష్
చిత్తూరు రూరల్ మండల టిడిపి నాయకులు మరియు ప్రజాప్రతినిధులు
సునీత జయచంద్ర నాయుడు
ఎం.పి.పి., చిత్తూరు మండలం
రాజేంద్రన్
వైస్ ఎం.పి.పి., చిత్తూరు
నీలకంఠం నాయుడు
సర్పంచ్, కుర్చివేడు
శశికర్ బాబు
టిడిపి మండల అధ్యక్షులు చిత్తూరు
నవనీత జగదీష్ నాయుడు
సర్పంచ్, దిగువమాసాపల్లి
తులసీపతి నాయుడు
సర్పంచ్, పెరుమాళ్ళ కండ్రిగ
జనార్ధన్
సర్పంచ్, పచ్చనపల్లి
మోహన్ రాజ్
సర్పంచ్, పాలూరు
మేషాక్
ఎం.పి.టి.సి., ముట్టుకూరు
కుమార్
టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, చిత్తూరు
రఘు
సర్పంచ్, తుమ్మింద
మంజు
మండల తెలుగుయువత అధ్యక్షులు
దామోదరం
సర్పంచ్, అనంతాపురం
పుష్ప దినకరన్
సర్పంచ్, అనగళ్ళు
సుశీల కృష్ణమూర్తి
సర్పంచ్, చెర్లోపల్లి
కాశీనాథ్
టిడిపి నాయకులు
శోభ సురేష్
ఎం.పి.టి.సి., దిగువమాసాపల్లి
చెల్లా చంద్రప్రకాష్
మాజీ తెలుగు యువత అధ్యక్షులు
చెన్నకేశవులు శెట్టి
గ్రామకమిటీ అధ్యక్షులు, ఎన్.ఆర్.పేట
నటరాజ రెడ్డి
గ్రామకమిటీ అధ్యక్షులు, తాళంబేడు
సురేష్ నాయుడు
గ్రామకమిటీ ఉపాధ్యక్షులు మంగాపురం
నాగరత్నం నాయుడు
ఎన్.ఆర్.పేట
వెంకటేష్
మాజీ సర్పంచ్, మర్రిగుంట
కందస్వామి
గ్రామకమిటీ అధ్యక్షులు, గువ్వకల్లు
కాటమరాయుడు
టిడిపి నాయకులు
పూర్ణచంద్ర
గ్రామకమిటీ అధ్యక్షులు, పచ్చనపల్లి

10 నుంచి 'ప్రజల ముంగిటకు రెవెన్యూ'

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో రెవెన్యూ సమస్యలపై ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకున్నదని జాయింట్ కలెక్టర్ పీఎస్ శ్రీగిరీషా తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 'ప్రజల ముంగిళ్ళకే రెవిన్యూ' పేరిట కొత్త కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. చుక్కల(డాట్) భూముల సమస్యలను పరిష్కరించేందుకూ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న పేదల ఇళ్లను క్రమబద్ధీకరణ చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లాలో అర్హులైన ఎస్సీ, ఎస్టీలందరూ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి భూములను కొనిస్తామన్నారు. ప్రజల ముంగిళ్లకే రెవెన్యూ కార్యక్రమంలో తొలి విడతగా మండలానికొక రెవెన్యూ గ్రామాన్ని ఎంపిక చేసి అక్కడి భూవివాదాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, భూగట్టు సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం కృషిచేస్తుందన్నారు. తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్వో, సర్వేయర్ తదితర రెవెన్యూ సిబ్బంది బృందంగా ఏర్పడి ప్రతి వారంలో గురు, శుక్రవారాలు గ్రామాల్లోనే పల్లెనిద్ర చేసి ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరిస్తారు. ఆరోజుల్లో సమస్యలు పరిష్కారం కానిచో మరుసటి గురు, శుక్రవారాల్లో వెళ్ళి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు.

చుక్కల భూయజమానులకు శుభవార్త

చుక్కల భూములకు రైత్వారి పట్టాలు

ఎన్నో ఏళ్ళుగా పట్టి పీడిస్తున్న చుక్కల(డాట్) భూముల సమస్యలపై ఎట్టకేలకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ డాటెడ్ ల్యాండ్(అప్‌డేషన్ ఇన్ రీసెటిల్‌మెంట్ రిజిస్టర్) యాక్ట్ 2017ను ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చింది. గత 12 సంవత్సరాలుగా చుక్కల భూములు ఎవరి సాగులేదా అనుభవంలో ఉన్నాయో వారి పేరిట రైత్వారీ పట్టాలు జారీచేయాలని చట్టంలో పేర్కొన్నారు. రైత్వారీ పట్టా కోసం దరఖాస్తు చేసుకునే రైతులు సంబంధిత భూమి తన ఆధీనంలో ఉన్నట్లు ధృవీకరణ పత్రాలు రెవెన్యూ అధికారులకు సమర్పించాల్సి ఉంది. కలెక్టర్ అధ్యక్షతన జేసీ, ఆర్డీవోలు సంబంధిత తహసీల్దార్లతో కూడిన కమిటీ ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులకు పట్టాలు జారీచేయనుంది. చుక్కల భూములపై టైటిల్ ఎవరిదనే విషయంలో వివాదం తలెత్తడంతో ఇన్నాళ్ళుగా ప్రభుత్వం ఆ భూముల రిజిస్ట్రేషన్లు నిలిపివేసింది. రిజిస్ట్రేషన్ యాక్ట్ సెక్షన్ 22-ఎ(1) ప్రకారం వీటిని నిషేధిత భూముల జాబితాలో చేర్చారు. ఇప్పుడు కొత్తచట్టం రావడంతో చుక్కల భూములకు పట్టాలు ఇచ్చాక సంబంధిత సర్వే నెంబర్లను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తారు. జిల్లాలో తిరుపతి డివిజన్ తప్ప మదనపల్లె డివిజన్‌లో ఎక్కువగా, చిత్తూరు డివిజన్‌లో తక్కువగా చుక్కల భూములు ఉన్నాయని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. కొత్త చట్టం నేపథ్యంలో దరఖాస్తులు ఆహ్వానించి పట్టాల జారీకి అవసరమైన కసరత్తు చేపడుతున్నారు.

వంద గజాల్లోపు ఆక్రమణలు క్రమబద్ధీకరణ

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇళ్ళు నిర్మించుకున్న పేదలకు వాటిని క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దారిద్ర్య రేఖకు దిగువున, ఎగువున ఉన్న కుటుంబాలకు ఈ క్రమబద్ధీకరణ వర్తించనుంది. పేదలకు వంద చదరపు గజాల లోపు స్థలాలను ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తారు. దారిద్ర్య రేఖకు ఎగువున ఉన్న కుటుంబాలకు వంద గజాల్లోపు స్థలాన్ని క్రమబద్ధీకరించడానికి బేసిక్ విలువలో 7.5శాతం వసూలుచేస్తారు. 101 నుంచి 250 గజాల వరకు బేసిక్ విలువలో 15 శాతం, 251 నుంచి 500 గజాల్లోపు బేసిక్ విలువలో 30 శాతం రుసుం వసూలు చేస్తారు. 500 గజాలకు మించి ఆక్రమణలు ఉంటే వాటిని తొలగిస్తారు. 2013 సంవత్సరంలో ఉన్న రిజిస్ట్రేషన్ విలువలను బేసిక్ విలువగా తీసుకోవాలని ఇటీవల మంత్రివర్గం నిర్ణయించింది. ఎలాంటి అభ్యంతరాలు లేని ఆక్రమణలనే క్రమబద్ధీకరిస్తారు.

ఎస్సీ, ఎస్టీలకు భూముల కొనుగోలు పథకం

జిల్లాలో భూమిలేని నిరుపేద ఎస్సీ, ఎస్టీ వ్యవసాయ కూలీలు భూముల కొనుగోలుకు దరఖాస్తులు చేసుకోవాలి. భూమిలేని అర్హులైన నిరుపేద ఎస్సీ, ఎస్టీ వ్యవసాయ కూలీలకు చెందిన ఒక కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకొని ఆ కుటుంబలోని మహిళకు ఈ పథకంకింద రూ. 9 లక్షల విలువచేసే మూడెకరాల పుంజ లేదా రూ.12 లక్షల విలువ కలిగిన ఒక పంట పండే రెండెకరాల నంజ లేదా రూ.15 లక్షల విలువ కలిగిన రెండు పంటలు పండే ఒక ఎకరా నంజ భూమిని కొనుగోలు చేసే అర్హులకు 75 శాతం సబ్సిడీతో 25 శాతం ఎన్ఎఫ్‌డీసీ ద్వారా రుణం పంపిణీ చేయనున్నారు. ఈ పథకం కింద దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న ఎస్సీ, ఎస్టీలు తెల్లరేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులున్న భూమిలేని వ్యవసాయ కూలీలుగా ఉన్న 18 సంవత్సరాల వివాహిత స్త్రీలు ఈ పథకం కింద భూమికోసం కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో, జిల్లా ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ఆఫీసులో, తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. భూమి కొనుగోలు పథకం కింద అమ్మదలచుకున్న రైతులు తమ మండల తహసీల్దార్ కార్యాలయంలో తమ సమ్మతి పత్రంతో పాటు భూమి పూర్తి వివరాలు ఇవ్వాలి.

రైతుల మద్దతు ధరల దినంగా ఆగస్టు 9ని ప్రకటించాలి

తిరుపతి (అన్నారావు సర్కిల్): రైతుల మద్దతు ధరల దినంగా ఆగస్టు 9వ తేదీని ప్రకటించాలని రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గోపాలరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను యూపీఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 2014లో బీజేపీ తన ఎన్నికల మేనిఫెస్టోలో స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఇదే అంశాన్ని తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిందన్నారు. ఇంతవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్ సిఫార్సులను అమలు చేయలేదన్నారు. ఇకనైనా అమలు చేసి, ఆగస్టు తొమ్మిదో తేదీని మద్దతు ధరల ప్రకటన దినంగా ప్రకటించాలన్నారు.

నేడు రాయలసీమ రాష్ట్ర సమితి ప్లీనరీ

తిరుపతి (అన్నారావుసర్కిల్): రాయలసీమ రాష్ట్ర సమితి (ఆర్ఆర్ఎస్) ప్లీనరీ బుధవారం తిరుపతికి సమీపంలోని టీఎన్ఆర్ కల్యాణ మండపంలో ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభంకానుంది. కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం జిల్లాలతోపాటు రాయచూర్, బళ్లారి, కోలార్, క్రిష్ణగిరి, వేలూరులతో కలిపి ప్రత్యేక రాయలసీమ రాష్ట్ర ఏర్పాటు సాధనకై ఆర్ఆర్ఎస్ ఏర్పడిందని అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లీనరీకి రాయలసీమ బిడ్డలందరూ హాజరుకావాలన్నారు. 22 డిమాండ్లపై చర్చ జరుగుతుందన్నారు.



పెట్రోల్ బంక్‌లో అగ్ని ప్రమాదం



మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

చిత్తూరు క్రైం: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా నగరంలోని ఓపెట్రోల్ బంక్ లో మంగళవారం అగ్ని ప్రమాదం సంభవించింది. సిబ్బంది మంటలార్పడంతో పెనుప్రమాదం తప్పింది. జిల్లా కోర్టు ఎదురుగావున్న హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఎర్పడి కొద్ది సేపటి తరువాత వచ్చింది. అయితే పెట్రోల్ పంప్ వద్దకు కరెంటు సప్లై రాకపోవడంతో ఎలక్ట్రీషియన్‌ను పిలిపించి మరమ్మతులు చేయిస్తుండగా ఒక్క సారిగా స్పార్క్ వచ్చి మంటలు చెలరేగాయి. దీంతో అందరూ భయాందోళనకు గురై పరుగులు తీశారు. పెట్రోల్ బంక్ సిబ్బంది అగ్నిమాపకశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపకవాహనం వచ్చేలోపు మంటలు ఆర్పివేశారు. పెట్రోల్ బంక్ సమీపంలోనే మరో పెట్రోల్ బంక్ వుండడం, విద్యా సంస్థలు, వస్త్రదుకాణాలు, నివాస గృహాలు వున్నాయి. సకాలంలో స్పందించి మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది.

రూ.25 చెల్లిస్తే 'మీ-సేవ' ద్వారా పావుగంటలో పట్టాదార్ పుస్తకం

వీడియోకాన్ఫరెన్స్‌లో తహసీల్దార్లకు జేసీ ఆదేశం

చిత్తూరు కలెక్టరేట్: మీ-సేవలో దరఖాస్తు చేసుకునే రైతుకు రూ.25 సేవా రుసుం పొంది ఈ-పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వాలని తహసీల్దార్లను జాయింట్ కలెక్టర్ పీఎస్ గిరిషా ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పాత విధానంలో పాస్ పుస్తకం తీసుకోవాలంటే నెల రోజులు పడుతుండగా ఇప్పుడు రూ.25 సేవా రుసుంతో పావుగంటలో పాస్ పుస్తకం ఇవ్వాలని ఆదేశించారు. పట్టాదారు నిర్ధారణ, భూరికార్డుల పరిశీలన, మీ-సేవ కేంద్రం నిర్వాహకుడి గుర్తింపు చూసుకున్న తర్వాతే ఈ-పాస్ పుస్తకానికి ప్రత్యేకమైన సంఖ్యను కేటాయించడంతో పాటు క్యూఆర్ కోడ్, ఐపీ చిరునామా, తహసీల్దార్ డిజిటల్ సంతకంతో జారీ అవుతుందన్నారు. ఈనెల 10 నుంచి మండలంలో ఎంపికచేసిన ఒక రెవిన్యూ గ్రామంలో 'ప్రజా ముంగిళ్ళకే రెవిన్యూ' కార్యక్రమం నిర్వహించి వంద శాతం రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని జేసీ సూచించారు. గురు, శుక్రవారాల్లో తహసీల్దార్ బృందం వెళ్ళి సమస్యలు పరిష్కరించడం ద్వారా 'మీ-కోసం' కార్యక్రమానికి సోమవారం చిత్తూరుకు వచ్చే పిటిషనర్ల సంఖ్య తగ్గుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్‌పోస్టుల్లో ఆన్‌లైన్ తనిఖీలు

రీజనల్ జాయింట్ డైరెక్టర్ సుధాకర్

చిత్తూరు లీగల్: వ్యవసాయ మార్కెట్ కమిటీల అభివృద్ధికి అధికారులు, సిబ్బంది తమవంతు కృషిచేయాలని మార్కెటింగ్‌శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సుధాకర్ కోరారు. మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీల అభివృద్ధిపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్‌శాఖ ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని మరింత పెంచేందుకు అధికారులు పట్టుదలతో తమ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలకు సంబంధించిన చెక్‌పోస్టుల ద్వారా ఆదాయం తగ్గిందని ఇలా ఎందుకు జరుగుతోందో... అధికారులు గుర్తించి సమస్యను సవరించుకొని లక్ష్యం దాటాలని అన్నారు. మదనపల్లె, పుంగనూరు, పలమనేరు, కలికిరి, వాయల్పాడు చెక్‌పోస్టుల ద్వారా వెళ్ళే ప్రతి సరుకు క్వాలిటీని ఆన్‌లైన్ ద్వారా తనిఖీ చేయడం జరుగుతుందని... ఈ విషయాన్ని గుర్తించి చెక్‌పోస్టు సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని అన్నారు. గత ఏడాది మార్కెటింగ్‌శాఖ ద్వారా ప్రభుత్వానికి రూ.23 కోట్లు ఆదాయం రాగా ఈ ఏడాది ప్రభుత్వం తమ ముందుంచిన టార్గెట్ కన్నా రూ.8 కోట్లు అధికంగా ఆదాయం రావడం సంతోషకరమని చెప్పారు. ఈ ఏడాది మామిడి రైతులు నష్టపోవడం బాధాకరమని అన్నారు. ఈ సమావేశంలో రీజనల్ డీడీ లావణ్య, అసిస్టెంట్ డీడీ ఇందుమతి, సీనియర్ అసిస్టెంట్ విశ్వేశ్వర్‌తో పాటు జిల్లా పరిధిలోని మార్కెట్ కమిటీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేడీ సుధాకర్



పూతలపట్టు మండలం ఎ.రంగంపేట వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న రహదారి

రోడ్డు ప్రమాదాల నివారణకు

సరికొత్త ప్రణాళిక

మొత్తం 255 బ్లాక్‌స్పాట్‌ల గుర్తింపు ● 95 ప్రదేశాల్లోనే ఎక్కువ ప్రమాదాలు

చిత్తూరు అర్బన్ : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రవాణా శాఖ పకడ్బందీ ప్రణాళికలను రచిస్తోంది. రవాణా, పోలీసు, ఆర్‌అండ్‌బీ, పీఆర్, రెవిన్యూ శాఖల పర్యవేక్షణలో తరచూ ప్రమాదాలు సంభవించే ప్రాంతాలను గుర్తించింది. ప్రమాదాలు సంభవించడానికి కారణాలను సమీక్షిస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి జూలై వరకు జరిగిన 637 రోడ్డు ప్రమాదాల్లో 349మంది మృతి చెందగా... 787మందికి గాయాలయ్యాయి. జిల్లావ్యాప్తంగా 255 బ్లాక్ స్పాట్‌లను గుర్తించారు.వీటిలో 92 బ్లాక్‌స్పాట్‌లలో ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని నిర్ధారించారు.చిత్తూరు నుంచి బెంగుళూరు, చెన్నై, అనంతపురం, తిరుపతి, కడప మార్గాల్లో, తిరుపతి నుంచి రైల్వేకోడూరు, శ్రీకాళహస్తి, పుత్తూరు మీదుగా చెన్నై వెళ్ళేమార్గాల్లో పలుచోట్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించి ఆయా ప్రదేశాల్లో ప్రమాదాలను నివారించడానికి ప్రణాళికలను సిద్ధంచేసి జిల్లా రోడ్డు భద్రతా కమిటీ చైర్మన్ అయిన కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్నకు నివేదిక పంపారు.ప్రమాదాలు సంభవించే ప్రాంతాల్లో సైన్‌బోర్డులు, డంబుల్ స్టిక్స్, జీబ్రా లైన్స్, యాక్సిడెంట్ ప్రోన్ జోను బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, ట్రీ ట్రిమ్మింగ్, సోలార్ బ్లింకింగ్ లైట్లు, రోడ్డు ఇంజనీరింగ్ లోపాలను సరిచేయడం లాంటి కార్యక్రమాలు చేపట్టి ప్రమాదాలను నివారించడానికి సమాయత్తమవుతున్నారు.

హైవే మలుపుల్లో హెచ్చరిక బోర్డులు

ఎస్పీ రాజశేఖరబాబు ఆదేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

చిత్తూరు టౌన్: జిల్లాలోని జాతీయ రహదారుల్లో మలుపులు, ప్రమా దా లు తరచూ జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఎస్పీ రాజశేఖరబాబు ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయం లో అధికారులతో ఆయన మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్డు భద్రత విషయంలో పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారు. హైవేలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే, రోడ్డు భద్రతపై ప్రతి వాహనచోదకుడికి అవగాహన ప్రమాదాలు తగ్గుతాయన్నారు. అవసరమైతే వీడియోల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. కాగా జిల్లాలో నాన్ బెయిలబుల్ (ఎన్‌బీడబ్ల్యూ) కేసులలో నిందితులను సకాంలో కోర్టులో హాజరుపరచి కేసులను పూర్తి చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్)లో ఇళ్ళ రిజిస్ట్రేషన్ల సంఖ్యను పెంచాలన్నారు. సర్కిళ్ళ వారీగా క్రైం రేట్‌ను సమీక్షించారు. సమావేశంలో ఏఎస్పీలు రాధిక, రాధాకృష్ణ (ఏఆర్), డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయ ఈవోపై చర్యలు తీసుకోండి

దేవాదాయశాఖ మంత్రికి అర్చకుల ఫిర్యాదు

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయ ఈవో భ్రమరాంబపై చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావుకు విజ్ఞప్తి చేసినట్లు అర్చకుల సంఘం నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. దేవతలకు హారతి ఇచ్చే సమయంలో భక్తులు వేసే కానుకలను తాము స్వీకరిస్తున్నామన్న అనుమానంతో... కిందిస్థాయి సిబ్బందితో తనిఖీలు చేయిస్తున్నారన్నారు. తాము ఎవరి వద్ద బలవంతపు వసూళ్లకు పాల్పడడం లేదని వివరించారు. తరాలుగా వస్తున్న హారతి విధానానికి కూడా స్వస్తి చెప్పడం బాధాకరమన్నారు. తన మాట విననివారిపై ఏదో ఒక సాకుతో ఈవో శాఖాపరమైన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. దేవాదాయశాఖ కమిషనర్ అనూరాధకు కూడా ఈవో తీరుపై ఫిర్యాదు చేసినట్లు అర్చక సంఘం జేఏసీ అధ్యక్షుడు రామరాజు, శివప్రసాద్‌శర్మ, నరసింహమూర్తి చెప్పారు.

సంతానం లేని వారికి ఐ.వి.ఎఫ్. ఒక వరం



చిత్తూరు: సంతానం కలుగకపోవటానికి ముఖ్య కారణాలు - మహిళల్లో రుతుక్రమంలో మార్పులు, తీవ్రమైన రక్తస్రావం, థైరాయిడ్ సమస్య, పని ఒత్తిడి, జీవనశైలి, పూర్తిగా ఎదగని గర్భకోశం, అండం ఉత్పత్తి కాకపోవటం, ట్యూబల్ బ్లాక్, ఫెబ్రాయిడ్, బొజ్జ, ధూమపానం, మద్యపానం, లైంగిక సమస్య, హార్మోన్లలో మార్పులు. అలానే పురుషుల్లో సంతానహీనతకు కారణాలను పరిశీలిస్తే తక్కువ లేదా వీర్య కణాలు లేకపోవటం, వీర్య కణాల మందగతి చలనం, వీర్య కణాల్లో సత్తువ లేకపోవటం, ధూమపానం మరియు మద్యపానం, టెస్టిక్యులర్ ఇన్ఫెక్షన్ లు. అలానే క్యాన్సర్, ఉద్రేక హీనత, శీఘ్ర స్కలనం ముఖ్యమైన కారణాలని చెప్పవచ్చు. సంతానం లేకపోయేందుకు మహిళ 25 % కారణమైతే పురుషుడు 33 % కారణమవుతాడు.

'కొన్నిసార్లు దంపతుల మధ్య సమస్య లేనప్పటికీ ఒత్తిడి, లైంగిక నిరాసక్తి, అవగాహన కొరతతో సంతానాన్ని పొందాలన్న ఆశ నెరవేరదు. దానికి లైంగిక వైద్య నిపుణుల కౌన్సిలింగ్ సరిపోతుందని' బెంగళూరు మరియు మైసూరులోని గుణశీల ఫర్టిలిటీ సెంటర్‌లో సంతాన సాఫల్య నిపుణురాలు డా.దేవికా గుణశీల పేర్కొన్నారు. 'కొన్నిసార్లు ఔషధాలను వినియోగించవలసిన అవసరం కూడా ఉంటుంది. నిరంతరం ఒక ఏడాది పాటు లైంగికంగా క్రియాశీలకంగా ఉన్నప్పటికీ గర్భధారణ సాధ్యం కాలేదంటే మీరు వైద్యులను సంప్రదించే సమయం వచ్చిందనే అర్థం. గర్భం ధరించినా రెండు మూడు సార్లు గర్భస్రావం అయితే నిర్లక్ష్యం చేయనే కూడదని ఆమె హెచ్చరించారు. సమస్యను గుర్తించేందుకు అల్ట్రా సౌండ్ స్కాన్ చేయవచ్చు. దీనితో గడ్డలు లేదా సిస్ట్ ఉంటే గుర్తించేందుకు అవకాశం కలుగుతుంది. గర్భాశయంలో గడ్డ పెరిగితే దాన్ని శస్త్రచికిత్స ద్వారా బయటకు తొలగించిన తరువాతే సంతాన సాఫల్యానికి చికిత్స ప్రారంభిస్తారు.

వివాహం ఆలస్యమై సహజంగా గర్భధారణ కానప్పుడు, ఐ.వి.ఎఫ్. విధానాన్ని ఎంపిక చేసుకోవచ్చు. ఇదే కాకుండా పురుషుని వీర్య కణాల సంఖ్య చాలా తక్కువగా ఉన్నప్పుడు, మహిళ గర్భ నాళం పని చేయటంలో విఫలమైనప్పుడు ఐ.వి.ఎఫ్. చికిత్సకు వెళ్లవచ్చు. చికిత్స నేడు అత్యంత వేగవంతంగా విజయ పథానికి చేరుకోగా, ఇది 52% విజయాన్ని సాధించిందని డా.దేవికా గుణశీల భరోసా ఇచ్చారు. మరింత అదనపు సమాచారం కోసం సంప్రదించండి: గుణశీల ఫర్టిలిటీ సెంటర్, బసవనగుడి, బెంగళూరు. దూరవాణి: 080-26673585 లేదా 080-41312600 మరియు మైసూరు, దూరవాణి: 0821-2343585.

12 మండలాల్లో వర్షం

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో గడచిన 24 గంటల్లో తేలికపాటి నుంచి బలమైన వర్షం కురిసింది. బైరెడ్డిపల్లె మండలంలో 26.6 మి.మీ, పెనుమూరు మండలంలో 1 మి.మీ వర్షం నమోదైంది. ఐరాలలో 2.2, యాదమరిలో 18.2, బంగారుపాళ్యంలో 12.2, పలమనేరులో 10.2, గంగవరంలో 3.8, రామకుప్పంలో 8.4, శాంతిపురంలో 2.8, గుడుపల్లెలో 16.4, కుప్పంలో 21.4, మదనపల్లెలో 4.2 మి.మీ వర్షపాతం నమోదైంది.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9160195583, 9703618708, 9703618705, 9703618710, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
కుప్పం - 9985403120, పలమనేరు - 9985403032
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596
మదనపల్లి - 9985411597, 9966446764
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045

పాఠకులకు సూచన :
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
-మేనేజర్

PLOT FOR SALE
ఎం.ఎన్.ఆర్ వారి తుడా అప్రూవల్ వెంచర్లు ఏర్పేడు IIT ఎదురుగా 25,000, చంద్రగిరి టౌన్ 45,000లో ప్లాట్లు ఆంధ్ర రాజధాని గుంటూరులో Sqr.yard 12,500/-. సంప్ర : MNR Housing, Tpt. Cell : 93464 20999.
AJT - 393206

PLOT FOR SALE
తిరుపతి IIT, IISER హైవేకు ఆనుకొని పూర్తిగా అభివృద్ధిపరిచిన, తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకే. సెల్ : 98480 24768
AJT - 2634

MM HOMES & DEVELOPERS
MM Homes & Developers వారి తిరుపతి ఆర్.సి.రోడ్డు, రామాపురం నందు తుడా అప్రూవల్ కల్గిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో ప్లాట్స్ సేల్స్‌కు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోను కలదు. 98851 88510, 90328 75777.
AJT - 5121

తుడా అప్రూవల్ ప్లాట్లు
తిరుపతి సమీపంలో పి.ఎల్.ఆర్. కన్వెన్షన్ హాల్ దగ్గర 80 అ॥ రోడ్డు ఆనుకొని ఇల్లు నిర్మించుకొనుటకు అనువైన స్థలము తక్కువ ధరలలో లభించును. సంప్ర : 95333 39937.
AJT - 393217

WANTED TELE CALLERS
Wanted Tamil Telecallers (FM), work reputed company in Tirupati. Attractive Salary & Incentives. Cell : 99897 75063, 80968 33831.
AJT - 5137

పనిమనిషి కావలెను
10వ తరగతి వరకు చదివిన మహిళ పనిమనుషులు బట్టలషాపులో పనిచేయుటకు కావలెను. ఆధార్ కార్డుతో రావలెను. సంప్ర : 99890 44786.
AJT - 389764

WANTED
Wanted Young & Dynamic experienced will capable to speak in English. Work as a Pro's immediately. Maruthi Academy, TPT, Cell : 98853 30360.
AJT - 393264

ఉద్యోగావకాశాలు
➻ **Good chance** for unemployees & Retd. Employees for unlimited earning with salary, commission + gifts. Contact : 9848110359, 9160604648
AJG-400461

రియల్ ఎస్టేట్
➻ **CRDA** పరిధిలో గుంటూరు జిల్లాలో సీడ్ క్యాపిటల్‌కు అతి చేరువలో L.P.No తో మీ పెట్టుబడి త్వరగా రెట్టింపు అయ్యే ఇళ్ళ స్థలాలు కొరకు సంప్ర॥ 9848110359, 9160604648
AJG-400460

వెంటనే కావలయును
రేణిగుంట ఆర్.టి.ఓ. చెక్‌పోస్టు సర్కిల్ హోటల్ శ్రీ వెంకటరమణ ఎ/సి ఫ్యామిలీ రెస్టారెంట్ నందు పనిచేయుటకు తందూరి మాస్టర్, చైనీస్, పరోట మాస్టర్స్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఉచిత భోజన, వసతి సౌకర్యం కలదు. అనుభవం గల వారికి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.సంప్ర: **94401 09401**
AJT - 5113

WANTED
Staff for Restaurant Function Hall, Lodging, Plot No. 1, Hotel Sarvana Bhavan, Tiruchanoor, Cell : 94935 30333.
AJT - CL- 109

WANTED
Required qualified and Experienced Teachers for Pre-Primary, Primary & High School for all subjects including Computers in a reputed school at Renigunta. Cont : 91828 64096.
AJT - 2626

WANTED
RN LIC లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు గృహిణులు, మార్కెటింగ్ ఏజెంట్లు, VRS/ రిటైర్డు ఏజెంట్లు, ఫైనాన్షియర్లు, మొ॥ కావలెను. వయస్సు 25 సం॥ నుంచి 65 సం॥ వరకు సెల్ : 99894 52948.
AJT - 393353

లీజుకు ఇవ్వబడును
తిరుపతి హోటల్ బ్లిస్ వెనుక 23 రూములు అటాచ్డ్ బాత్‌రూములతో మరియు 2 బెడ్‌రూం ఇల్లు కలిగిన 2 ఇల్లు. నూతన బిల్డింగ్, పిజి హాస్టల్స్‌కు లీజుకు ఇవ్వబడును. 24 గం॥ నీటి సౌకర్యం కలదు. సంప్ర : 99895 68666, 83286 92845.
AJT - 393208

బాడుగకు
తిరుపతి వైకుంఠపురం ఆర్చి నుండి మహిళా యూనివర్శిటి దారిలో మెయిన్ రోడ్డు ప్రక్కన 5 అంతస్థుల (15,500 చ॥అ॥) గల అపార్టుమెంట్ కాలేజీలకు బాడుగకు ఇవ్వబడును. సంప్ర : 98496 46396.
AJT - 2636

BUSINESS OFFER
★ మీ ఇంట్లోనే ఉంటూ రోజుకు రూ. 1000/- నుండి 1500/- ఎల్.ఈ.డి, పేపర్ ప్లేట్స్, క్యాండిల్స్, సాక్స్ మిషన్స్ మొ॥వివరాల కొరకు మీ పేరు అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్‌ప్రైజెస్ ఫోన్: 8510998157/315 AJH-11692

LOANS
★ DHILLON HERE PURCHASE PVT.LTD.నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు.బ్యాంక్ రిజక్ట్ చేసిన / సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. **Ph: 8054189600** AJH-278

బంగారు కొనబడును
బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును మరియు విడిపించి ఇతర సంస్థలో కుదువ పెట్టబడును. గ్రా॥ ధర రూ. 2,900/- (క్యారెట్లను బట్టి 53). సంప్ర. 95059 06444.
AJT - 393205

శ్రీవారి క్యాండిల్స్
శ్రీవారి క్యాండిల్స్ మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. శిక్షణ 100/- రూ. సంప్ర : 83743 75503, 97005 78299, తిరుపతి.
AJT - 5119

HOME LOANS
LIC HFL లో ఇల్లు కట్టుకొనుటకు, కొనుటకు రిపేర్లకు ప్లాన్ అప్రూల్ కలిగి 15 వేలకు పైగా జీతము గల ఉద్యోగులకు లోన్స్ మరియు LIC పాలసీలకై సంప్ర : 94411 34525, 94939 51459.
AJT - 5114

SPORT ADMISSIONS
University Campus regular courses. B.Tech (Mining & Cement Technology), D-Pharmacy, LLB, Bed, Med, Bped, Mped, M.A. Edu., M.Phil, Phd, Agricultural in Diploma, BSC, MSC. Contact Maruthi Academy, Cell : TPT- 90320 30146/147, NLR- 90320 30145/147.
AJT - 393259

MARRIAGE SERVICES
అందం, చదువు, ఉద్యోగం ఉన్న వధువు/వరుడు కోసం ఎదురుచూస్తున్నారా ? అయితే అన్ని కులాలకు సంప్ర : గంగాధర్, యస్.వి. మ్యారేజ్ బ్యూరో, చిత్తూరు, సెల్ : 97005 76555, 70133 54588.
AJT - 3153

పుట్టగొడుగుల పెంపకం
☞ పుట్టగొడుగుల పెంపకం ద్వారా నెలకు రూ. **5000-50,000** వరకు మీ ఇంటి వద్దనే సంపాదించండి. 1 రోజు శిక్షణ మెటీరియల్ ఇచ్చి మీరు పెంచన పుట్టగొడుగులు మీ ఇంటి వద్దకొచ్చి మేమే కొంటాము. ప్రభు మష్రూమ్స్ ప్రొడక్ట్స్. సెల్ : **93923 71493**
AJB-392234

LOANS
● అపరిమిత రుణాలు!!! ఆస్తిపై విద్యార్థులకు, రైతులకు, కొత్తవ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంక్ తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. UNLIMITED FINANCIAL LTD. ఫోన్: 8054949494, 8054959595. AJH-277



గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు.

పదాలు కనుక్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!





బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.



అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె డి డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.




సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహ' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హ' అంటే ఐదు అని అర్థం. హాహాహ అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

ఆంధ్రజ్యోతి యువ
చిత్తూరు ● బుధవారం
9 ఆగస్టు 2017

అంతరిక్షంలో ఇళ్లు కట్టాలి. అందుకు కావాల్సిన వనరులు సమకూర్చాలి. ఆక్సిజన్ అందుబాటులోకి తేవాలి. ఇదంతా తలపండిన శాస్త్రవేత్తల మేధోమథనం. కానీ, పదోతరగతి చదివే ఓ కుర్రాడు మేధావుల ఆలోచనలకు అంకితమయ్యాడు. అదేతరహాలో ముందుకు నడిచాడు. దీనికి తల్లిదండ్రులు ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు సందేహాలు తీర్చారు. అలవోకగా నాసాలో పేరు నమోదుచేసుకున్నాడు. సహచర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. అతడే తిరుపతికి చెందిన పసుపులేటి రెడ్డి రాఘవ సుమిరన్ ఆదిత్య.



నాసా ఆలోచనలకు ఆదిత్య తోడ్పాటు

అబ్బురపరుస్తున్న టెన్త్ విద్యార్థి వేగం

అంతరిక్షంలో ఇళ్లు కట్టేద్దాం

2040నాటికి అంతరిక్ష పరిశోధనలో భాగస్వామ్యం కావడమే లక్ష్యంగా ఆదిత్య ప్రణాళికలు రూపొందిస్తున్నాడు. నాసా ఏటా అంతరిక్ష సదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రతిభ గల విద్యార్థులను ఆహ్వానిస్తోంది. దీనికిగాను ఇటీవల నాసా నిర్వహించిన యంగ్ సైంటిస్ట్ కాంటెస్ట్‌లో తిరుపతికి చెందిన పసుపులేటి శివ ప్రసాద్, కిరణ్మయిల కుమారుడు.. శ్రీ చైతన్య పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఆదిత్య పాల్గొన్నాడు. అంతరిక్షంలో భవన నిర్మాణం, స్థితిగతులు అంశంపై ప్రజంటేషన్ ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆదిత్య 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. 2040లో అమెరికా అంతరిక్ష పరిశోధనలో భాగస్వామ్యం కావడమే తన ప్రధాన లక్ష్యమన్నాడు. 36వ నేషనల్ స్పేస్ డెవలప్‌మెంట్ కాన్ఫరెన్స్‌కు తాను ఎంపికై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చానన్నాడు. అంతరిక్షంపై నివాస గృహాల ఏర్పాటే లక్ష్యంగా నాసా పనిచేయనుందని, ఇందుకోసం 6వ తరగతి నుంచి ఇంటర్మీడిట్ విద్యార్థుల వరకు నాసా కాన్ఫరెన్సుకు పరిశోధన పత్రాలను ఆహ్వానించినట్లు చెప్పాడు. ఇందులో ఏపీ నుంచి ఎంపికైన ఇద్దరిలో తాను ఉన్నట్లు చెప్పాడు.



తల్లిదండ్రులతో ఆదిత్య



అమెరికా నాసా అంతరిక్ష కేంద్రంలో ఎంపిక పత్రాన్ని అందుకుంటున్న ఆదిత్య, నాసా ప్రొఫెసర్లతో ఆదిత్య

అంతరిక్షంలో 70 వేల మంది నివసించేలా..

'ప్లెథోరా' పేరుతో అంతరిక్షంపై 70 వేల మంది నివసించే నిర్మాణ నమూనా, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆక్సిజన్ వంటి వాటిని ఎలా సమకూర్చాలో దానిపై సంపూర్ణ వివరాలతో కూడిన పత్రాలను నాసాలో సమర్పించినట్లు ఆదిత్య తెలిపాడు. వాటిని పరిశీలించిన నాసా ప్రొఫెసర్ ఆల్ గ్లోబల్స్ తన పరిశోధన పత్రానికి ఆమోదం తెలిపి సదస్సుకు ఎంపిక చేశారన్నారు. ఐదు రోజుల పాటు జరిగిన సదస్సులో అంతరిక్షానికి సంబంధించిన అనేక అంశాలపై లోతుగా విశ్లేషించినట్లు చెప్పాడు. ఆ అంశాలను పూర్తి స్థాయిలో అవగతం చేసుకున్నట్లు ఆదిత్య చెప్పాడు. తన లక్ష్యానికి నాసా సదస్సు వేదికగా భావిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు.

తెలుగు ఖ్యాతిని ఇనుమడింపచేస్తా

తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో ఇనుమడింపచేస్తానని ఆదిత్య అంటున్నాడు. స్పేస్ రంగాన్ని ఎంచుకోవడానికి తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి ఎంతగానో ప్రోత్సహించారన్నారు. ఆ ప్రోత్సాహమే తనను అంతరిక్ష పరిశోధనా రంగంవైపు అడుగు పెట్టడానికి దోహదపడిందన్నాడు. భవిష్యత్‌లో తన ఆలోచనలను మరికొంతమందికి అందిస్తానన్నాడు.

- తిరుపతి (జీవకోన)



వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాస్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: థర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాకియ వెల్లి
సి) ఇండియన్ షేక్స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రొటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: -------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రొటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.

Panditi Meenakshi Pavan
Senior Faculty



Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ---------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I) అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : -----------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : ----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ---------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ---------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : -----------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ---------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 300**
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చరీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్ , పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబేషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డ్‌కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

చట్టాలపై అవగాహన అవసరం : జడ్జి శైలజ

చిత్తూరు కల్చరల్: చట్టాలపై అందరూ అవగాహన కలిగివుండాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శైలజ సూచించారు. రూరల్ మండలంలోని దిగువమాసాపల్లె గ్రామంలో న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న గొడవలే పెద్దది చేసుకుంటున్నారన్నారు. ఎంత పెద్దదైన పెద్దల సమక్షంలో కూర్చొని పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. అనంతరం క్రిమినల్, సివిల్, భూతగాదాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు.

27న టౌన్ బ్యాంకు 110 ఏళ్ళ పండుగ


మీడియాతో మాట్లాడుతున్న బ్యాంకు చైర్మన్ షణ్ముగం

మెగా వైద్య శిబిరం, ఖాతాదారులకు సన్మానం ● బ్యాంకు చైర్మన్ షణ్ముగం

చిత్తూరు కలెక్టరేట్: రాష్ట్రంలోనే అతిప్రాచీనమైన చిత్తూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు 110 ఏళ్ళ వేడుకలు ఈనెల 27న నిర్వహిస్తామని బ్యాంక్ చైర్మన్ పి.షణ్ముగం తెలిపారు. ఈ సందర్భంగా మెగా వైద్య శిబిరం, సీనియర్ ఖాతాదారుల సన్మానాలు నిర్వహిస్తామన్నారు. బ్రాంచ్ ఆవరణలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిత్తూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు 1907 ఆగస్టు 31కి 110 సంవత్సరాలు నిండుతుందన్నారు. పన్నెండేళ్ళ క్రితం పాలకవర్గం తప్పిదాల కారణంగా బ్యాంకు ఆర్బీఐ ఆంక్షలకు గురై మూతబడిందని ఆరోపించారు. తమ పాలకవర్గాల బాధ్యతలు చేపట్టి నష్టాల బాటలోని బ్యాంకును లాభాల బాటలో తెచ్చామన్నారు. 2016-17లో రూ.2.11కోట్లు లాభాల దిశకు తీసుకువచ్చామన్నారు. ఆర్బీఐ కూడా అభినందించిందన్నారు. బ్యాంకు డిపాజిట్లు రూ. 27.80 కోట్లు పెంచగా, బంగారం కుదవ వ్యాపారం ద్వారా రూ.21 కోట్లు, ఇళ్ళ తనఖా ద్వారా రూ.5.57 కోట్లు వ్యాపారం చేశామన్నారు. గత పాలకవర్గం హైదరాబాద్ వాసవి కోఆపరేటివ్ బ్యాంకులో వుంచిన నిల్వ ద్వారా రూ.3.27 కోట్లు ప్రొడెన్షియల్ బ్యాంకు ద్వారా రూ.4.55 కోట్లు తెప్పించామన్నారు. వేడుకల్లో భాగంగా ఈనెల 27న చిత్తూరు పీసీఆర్ ఉన్నత పాఠశాలలో వైదేహి (బెంగళూరు), పీఈఎస్ (కుప్పం), వైద్య ఆస్పత్రుల ద్వారా భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఆ రోజు మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో డిపాజిటర్లు, ఖాతాదారులను సన్మానిస్తున్నామన్నారు.

డిపాజిట్లపై ఒక శాతం అధిక వడ్డీ

వేడుకల సందర్భంగా ఈనెల 15 నుంచి 31వ తేదీల మధ్య డిపాజిట్ చేస్తే అట్టి డిపాజిట్‌దారులకు 8.5 శాతం బదులు ఒక శాతం పెంచి 9.5 శాతం వడ్డీ చెల్లిస్తామని తెలిపారు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విలేకరుల సమావేశంలో బ్యాంకు సీఈవో సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రఘునందన, డైరెక్టర్లు పాల్గొన్నారు.

'జనరిక్'లో ఉద్యోగానికి 10లోగా దరఖాస్తులివ్వండి

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలో జనరిక్ మెడికల్ షాపులో పనిచేయడానికి బి-ఫార్మసి చేసిన యువత ఈనెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని మెప్మా సిటీ మిషన్ మేనేజర్ ఎస్. కృష్ణవేణి ఓ ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు వేణి సెల్ ఫోన్ నెం.9701385232 ను సంప్రదించాలని ఆమె సూచించారు.

ఘనంగా రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవం

చిత్తూరు కల్చరల్: నగర గిరింపేట బ్రాహ్మణ వీధిలో ఉన్న సుగుణేంద్ర తీర్థముల బృందావన సన్నిధానంలో రాఘవేంద్రస్వామి 346వ ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. అష్టోత్తర పారాయణం, ఫల, పంచామృతాభిషేకం, పాదపూజ, కనకమహాపూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన


పాంచాలిపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం

చిత్తూరు రూరల్: అంగన్‌వాడీ కేంద్రాలను నగర కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. నగర పరిధిలోని పాంచాలిపురం, ఓబనపల్లె అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు పెడుతున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్నం గర్భవతులు, బాలింతలకు పెడుతున్న ఆహారాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు విధిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలనే ఉద్దేశంతో కేంద్రాల్లో వడ్డిస్తున్నామన్నారు. అందరూ కేంద్రాల్లోనే తినే విధంగా వర్కర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సూపర్‌వైజర్ వసంతకుమారి పాల్గొన్నారు.

ఆనందలహరి అభ్యసన బ్రోచర్ ఆవిష్కరణ


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో శామ్యూల్

చిత్తూరు కల్చరల్: ఆనంద లహరి అభ్యసన కార్యక్రమ బ్రోచర్‌ను మంగళవారం డీఈవో శామ్యూల్, ఎంఈఓ శెల్వరాజ్ తదితరులు ఆవిష్కరించారు. స్థానిక ఓబనపల్లెలోని ఎంపీపీ పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. డీఈవో మాట్లాడుతూవిద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఆనందలహరి కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ


కార్మికులకు దుస్తుల పంపిణీ చేస్తున్న మేయర్

చిత్తూరు రూరల్: నగర పాలక సంస్థ పరిధిలోని 50 మంది పారిశుధ్య కార్మికులకు దుస్తులను మేయర్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం పంపిణీ చేశారు. టీడీపీ నేత కటారి ప్రవీణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పనుల నాణ్యతలో రాజీ పడొద్దు : మేయర్


పనులను పరిశీలిస్తున్న మేయర్ హేమలత, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం

చిత్తూరు రూరల్: నాణ్యతలో రాజీలేకుండా పనిచేయాలని నగరపాలక సంస్థ మేయర్ కటారి హేమలత సూచించారు. నగరంలోని బాలాజీనగర్ కాలనీలో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యంతో కలిసి ఆమె మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిమెంటు రోడ్డు పనులు నాణ్యతతో వేయాలన్నారు. ఇది వరకు నగరంలో జరిగిన పనులు నాణ్యత లోపించడంతో కంకర తేలిపోయిందన్నారు. సిమెంటు రోడ్డు పనుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటించాలన్నారు.

పోటీతత్వంతో చదవాలి


బహుమతులను అందిస్తున్న సీకే లావణ్యబాబు

చిత్తూరు లీగల్: పోటీతత్వంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీ షిరిడీ విశ్వ సాయిబాబా చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు సీకే లావణ్యబాబు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని నగరంలోని కట్టమంచి పురపాలిక ఉన్నత పాఠశాల, జైహింద్ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం మునిశేఖర్, జి.ప్రకాష్, బాలసుబ్రహ్మణ్యం, రవిచంద్రన్, జ్యోతీశ్వరన్, షర్మిలా సునీత, వేణుగోపాల్, భువనేశ్వరి, హరీష్, తులసీప్రకాష్ పాల్గొన్నారు.

టీడీపీతోనే అన్నివర్గాల ప్రజల అభివృద్ధి

● జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని



అభివృద్ధి కరపత్రాలను విడుదల చేస్తున్న జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని, మేయర్ హేమలత తదితరులు

చిత్తూరు అర్బన్: వైసీపీ అధినేత జగన్‌కు వత్తాసు పలుకుతూ... ఆ పార్టీ నేతలు ప్రజాస్వామ్య విలువలపై మాట్లాడడం సిగ్గుచేటని జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని ఎద్దేవా చేశారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్పీకర్ కోడెల శివప్రసాద్‌ను వైసీపీ ఎమ్మెల్యేలు శాసనసభలో దుర్భాషలాడడం ప్రజాస్వామ్యాన్ని కించపరిచినట్లు కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం సీఎం చంద్రబాబ అమలచేశారన్నారు. సర్వే జరిపించి అర్హులైన వారికి నిరుద్యోగ భృత్తికి అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. రక్షాబంధన్ పర్వదినాన మహిళలను ఉద్దేశించి రోజా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మేయర్ కటారి హేమలత, జిల్లా సమన్వయ కార్యదర్శి సురేంద్ర కుమార్, మాజీ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్ మాట్లాడుతూ అభివృద్ధిలో జిల్లా అగ్రస్థానంలో ఉందన్నారు. కుటుంబ వ్యవహారాలను కాపాడుకోవడానికే టీడీపీ ఎమ్మెల్సీ శిల్పాచక్రపాణిరెడ్డి వైసీపీలో చేరారని, దీనివల్ల టీడీపీకి నష్టమేమీ లేదని స్పష్టం చేశారు. ఓటమి భయంతోనే జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నట్లు ఆరోపించారు. కమ్యూనిస్టులు రాజకీయ విలువలు కాపాడుకోవాలని సూచించారు. వైసీపీలో చాలా గ్రూపులున్నాయని, టీడీపీలో పార్టీ గ్రూపు ఒక్కటేనని స్పష్టం చేశారు. అనంతరం టీడీపీ మూడేళ్ళలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లాలో ప్రతి ఇంటికి కరపత్రాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, టీడీపీ నేతలు డిష్ సురేష్, కటారి ప్రవీణ్ పాల్గొన్నారు.



భారీసెట్టింగ్‌తోఆర్ఎల్ కల్యాణ మండపం

పెళ్లి కళ

● జడ్పీ చైర్‌పర్సన్ కుమార్తె వివాహానికి చురుగ్గా ఏర్పాట్లు
● హాజరుకానున్న అతిరథమహారథులు


ఏర్పాట్లును పరిశీలిస్తున్న చంద్రప్రకాష్

చిత్తూరు అర్బన్: జడ్పీ చైర్‌పర్సన్ శ్రీరామినేని గీర్వాణి, చంద్రప్రకాష్‌ల కుమార్తె స్నేహచౌదరి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిల వివాహానికి నగరంలోని ఆర్ఎల్ నాయుడు కల్యాణ మండపం సరికొత్త అందాలు సంతరించుకుంటోంది. దేశ, విదేశాల రకరకాల పుష్పాలతో, బెంగళూరు, హైదరాబాద్, చెన్నైకు చెందిన నిపుణులు అత్యంత సుందరంగా అలంకరించారు. మూడు రాష్ట్రాలనుంచి మంత్రులు, రాజకీయ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారు. కర్ణాటక నుంచి నిష్ణాతులైన చెఫ్‌లతో వంటకాలను తయారు చేయనున్నారు. దీంతో నగరానికి సరికొత్త కళొచ్చింది.


మహారథులకు స్వాగతం పలికే పుష్పద్వారం

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
పలమనేరు
బుధవారం 9 ఆగస్టు 2017
12
పలమనేరు • గంగవరం • బైరెడ్డిపల్లె • పెద్దపంజాణి • బంగారుపాళ్యం

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు



పలమనేరు రూరల్ : గంగవరం మండలం కీలపల్లె గ్రామంలో చిన్న గుర్రప్ప (70) తన ఇంటి వద్ద బెల్టుషాపు నిర్వహిస్తుండగా మంగళవారం ఎక్సైజ్ సీఐ జవహర్‌బాబు అరెస్టు చేశారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని చిన్న గుర్రప్పను కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రొహిబిషX ఎస్‌ఐ రామ్మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

అంగX వాడీ కేంద్రాలకు విద్యుత్X సౌకర్యంపై సమావేశం



బైరెడ్డిపల్లె : మండలంలోని అంగX వాడీ కేంద్రాలకు విద్యుత్X సౌకర్యం కల్పించే విషయమై మంగళవారం స్థానిక మండల పరిషత్X కార్యాలయంలో అంగX వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజగోపాల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి అంగX వాడీ కేంద్రానికి విద్యుత్X సౌకర్యం ఉండాలన్నారు. ఇంకా తాగునీరు, గ్యాస్ కనెక్షX కూడా తప్పనిసరిగా ఉండాలన్నారు. గ్రామ పంచాయతీ సాధారణ నిధుల నుంచి గాని లేక 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి సర్పంచులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ట్రాX్స్‌కో ఏఈ జీవX కుమార్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతమ్మ పాల్గొన్నారు.

ఆధునీకరణ పద్ధతులపై అవగాహన



పెద్దపంజాణి : వ్యవసాయ ఆధునీకరణ పద్ధతులపై వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని కోగిలేరు, బసవరాజుకండ్రిగ, పొట్టగానిపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా అవగాహనా సదస్సు నిర్వహించారు. జింక్, బోరాX , సల్ఫర్, రాగులు, కందులు, జొన్నలు పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ ఆధునీకరణ పద్దతులు, ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ, ఏవో పరమేశ్వరి, ఎంపీఈవో అనిల్‌కుమార్, రైతులు చెంగారెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో పలు పంటలు ధ్వంసం



గంగవరం : మండలంలోని కొత్తపల్లె, కీలపట్ల పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో గజ దాడులు చేస్తుడడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సోమవారం రాత్రి మండలంలోని గాంధీనగర్‌లో ఏనుగుల మంద టమోటా, బీX్స, మునగ, అరటి, వరి పంటలపై దాడి చేసి తీవ్ర నష్టం కలిగించినట్లు బాధిత రైతులు తెలిపారు. గతంలో ఏనుగుల దాడుల్లో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించక పోవడంతో గాంధీనగర్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం పేదలకు వరం



బంగారుపాళ్యం : ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం పేదలకు వరమని జిల్లా సర్పంచుల సంఘ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ పేర్కొన్నారు. మండలంలోని తుంబ పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఎంపికైన ఐదుగురి లబ్ధిదారులకు ఇంటి పట్టాలు, గృహ నిర్మాణ మంజూరు పత్రాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ వ్యయం అధికంగా ఉండడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.1.50 లక్షలతో గృహ నిర్మాణాలకు అనుమతులిచ్చారని అన్నారు.

కళ తప్పిన ఖాకీ పార్కు

లక్ష్యం ఘనం ఆచరణలో శిథిలం ● ప్రాభవం కోల్పోయిన మైత్రి పోలీస్ పార్కు



పార్కులో శిథిలమైపోయిన వాకింగ్ ట్రాక్, ఊయలు లేని స్టాండు

పలమనేరు : పట్టణంలోని పోలీస్ పార్కు శిథిలావస్థకు చేరుకుంది. కోట్ల విలువ చేసే పోలీసు స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా 17 ఏళ్ల క్రితం అప్పటి సీఐ ఖలీల్ సౌదాగర్ పడిన శ్రమ నేడు ఎందుకు కొరగాకుండా ఉంది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని పాతపేటలో పోలీసు శాఖకు చెందిన స్థలంలో గతంలో పోలీస్ క్వార్టర్స్ నిర్మించారు. మిగిలిన స్థలం ఖాళీగా ఉండేది. అప్పటి సీఐ స్థానికుల సహకారంతో పోలీస్ క్వార్టర్స్ స్థలానికి కొత్త రూపాన్ని తీసుకొచ్చారు. దాదాపు ఎకరా స్థలంలో మైత్రి పోలీస్ చిల్డ్రX పార్కు ఏర్పాటు చేశారు. ఈ స్థలంలో మొక్కలు నాటించి పిల్లలు ఆడుకునేందుకు ఆట పరికరాలు ఏర్పాటు చేశారు. విద్యుత్X స్తంభాన్ని ఏర్పాటు చేసి లైట్లు వేయించారు. వాకింగ్ ట్రాక్‌ను, పార్కు చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. అక్కడకక్కడ నీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. ఈ పార్కును 2002 మే 5న అప్పటి ఎస్పీ రాంనారాయణ్ ప్రారంభించారు. అప్పట్లో ఈ ఉద్యానవనాన్ని పర్యవేక్షించేందుకు ఓ కానిస్టేబుల్‌ను కూడా నియమించారు. అయితే సీఐ ఖలీల్ సౌదాగర్ బదిలీ తరువాత వచ్చిన ఒక్కరిద్దరు పోలీసు అధికారులు ఈ ఉద్యానవనంలోని చెట్లను సంరక్షించేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే ఏడేళ్లుగా ఈ ఉద్యానవనం గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఓ వైపు పోలీస్ క్వార్టర్స్, మరో వైపు డీఎస్పీ కార్యాలయం ఉన్నా ఈ ఉద్యానవనం బాగోగులు పట్టించుకో లేదు. ఆట పరికరాలు కనుమరుగైపోయాయి. నాడు పిల్లలతో ఆహ్లాదకరంగా కనిపించిన పార్కు నేడు పోలీసుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. నాడు నాటి మొక్కలు నేడు భారీ వృక్షాలుగా పెరిగినా నీరు లేకపోవడంతో ఎండిపోయే పరిస్థితులు దాపురించాయి. జిల్లా అధికారులైనా స్పందించి మైత్రి పోలీస్ చిల్డ్రX పార్కుకు గత వైభవం తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

చట్టాలపై అవగాహనతోనే సత్వర న్యాయం

సీనియర్ సివిల్ జడ్జి నాగ శైలజ



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి నాగ శైలజ

బంగారుపాళ్యం : ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం న్యాయవ్యవస్థ ద్వారా చట్టాలను అమలు చేస్తున్నదని, చట్టాలపై పౌరులు అవగాహన పెంపొందించుకున్నప్పుడే సత్వర న్యాయం పొందే అవకాశం ఉంటుందని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి నాగశైలజ పేర్కొన్నారు. మండలంలోని సంక్రాంతిపల్లె, గుండ్లకట్టమంచి గ్రామాల్లో మంగళవారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదల కోసం ఉచిత న్యాయ సహాయం పొందే అవకాశాన్ని న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్నదని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సివిల్, క్రిమినల్ చట్టాలను గురించి వివరించారు. ఏఎస్‌ఐ మనోహర్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషX లో ఫిర్యాదులు చేసే విధానం, క్రిమినల్ కేసులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై లైంగిక వేధింపులు, నేరాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ శివకుమార్, సర్పంచు జ్యోతి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

కల్లుపల్లెలో ఎమ్మార్ వ్యాక్సిX



గంగవరం : మండలంలోని కల్లుపల్లెలో మంగళవారం గంగవరం వైద్యాధికారిణి డాక్టర్ సంధ్య చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిX వేశారు. తట్టు, రూబెల్లా నివారణకు వేస్తున్న ఎమ్మార్ వ్యాక్సిX ను పదిహేను సంత్సరాలలోపు పిల్లలు తప్పక వేయించుకోవాలని, జ్వరం, జలుబుతో బాధపడే వారు జ్వరం తగ్గిన వెంటనే వేసుకోవాలన్నారు.

బైరెడ్డిపల్లె మండలంలో...



బైరెడ్డిపల్లె : మండలంలోని పల్లిగుట్ట, వెంగంవారిపల్లె, కడతట్లపల్లె, గౌనితిమ్మేపల్లె గ్రామాల్లో మంగళవారం పిల్లలకు వైద్య సిబ్బంది ఎమ్మార్ టీకాలు వేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎమ్మార్ టీకాలు వేయించడానికి వైద్య సిబ్బందికి సహకరించాలని పీహెచX సీ వైద్యాధికారి డాక్టర్ శివప్రతాప్ కోరారు. కార్యక్రమంలో ఎంఈవో సాయిలీల, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, సీహెచX వో పద్మావతమ్మ, సూపర్‌వైజర్లు రసూల్, పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారుల వద్దకే హెల్మెట్లు



హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్‌ఐ, పోలీసుసిబ్బంది తదితరులు

పెద్దపంజాణి : రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్‌ఐ రాజశేఖర్ వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ప్రాణమా వేగమా కార్యక్రమంలో భాగంగా వాహనదారుల వద్దకే హెల్మెట్లు తెప్పించారు. మంచి నాణ్యత గల హెల్మెట్లు అతి తక్కువ ధరకు వినియోగదారులకు అందించే విధంగా చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరూ కొనే విధంగా అవగాహన కల్పించారు. మండల కేంద్రానికి సమీపంలోని చిన్నేపల్లె వద్ద రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నేపల్లె నుండి పోలీస్‌స్టేషX వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీసులు చంద్రరాజు, గంగిరెడ్డి, హరి, కార్తీక్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

పద్మశ్రీ : ఫిదా
మంజునాథ : గౌతమ్‌నంద
రంగమహల్ : నక్షత్రం

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
కుప్పం
బుధవారం 9 ఆగస్టు 2017
13
కుప్పం • గుడుపల్లె • రామకుప్పం • శాంతిపురం • వి.కోట

పక్కాగృహాల లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

వి.కోట : మండల పరిధిలో పక్కాగృహాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీపీ సులోచన, ఎంపీడీవో బాలాజీ తెలిపారు. నాలుగు వేల అర్జీలు అందాయని, లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామసభల షెడ్యూల్ విడుదల చేశామన్నారు. 10న వి.కోట, కొంగాటం, ఎస్. బండపల్లి, ఒగు, బైరుపల్లి, బోయచిన్నాగనపల్లి, చింతమాకులపల్లి, ముదరందొడ్డి, నెర్నిపల్లి, బోడిగుట్టపల్లి, జవ్వునిపల్లి పంచాయతీల్లో, 11న కుంభార్లపల్లి, యాలకల్లు, పెద్దబరినేపల్లి, పాముగానిపల్లి, తోటకనుమ, కృష్ణాపురం, గోనుమాకులపల్లిలో గ్రామసభలు ఉంటాయన్నారు.

విద్యుత్ అదాలత్ కు 34 ఫిర్యాదులు

కుప్పం : రెస్కో కార్యాలయంలో మంగళవారం విద్యుత్ అదాలత్ నిర్వహించారు. ఈ అదాలత్ లో వినియోగదారుల నుంచి విద్యుత్ సంబంధించిన సమస్యలపై 34 ఫిర్యాదులు అందాయి. ఇందులో 30 సమస్యల్ని అక్కడికక్కడే పరిష్కరించినట్లు రెస్కో ఎండీ షణ్ముగం, డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మిగిలిన 4 సమస్యలను రెండు రోజుల్లోగా పరిష్కరిస్తామని చెప్పారు. కాగా భారీగా విద్యుత్ బకాయిలు పేరుకుపోయిన వినియోగదారులే అధికంగా అదాలత్ కు హాజరయ్యారు. తమ బకాయిలకు రాయితీ ఇవ్వాలని అధికారులను కోరారు. అయితే వన్ టైం సెటిల్ మెంట్ పేరుతో ఒక నెల రోజుల పాటు బకాయిల వసూళ్ళకు సమయం ఇచ్చామని అధికారులకు వారికి గుర్తు చేశారు. ఎటువంటి జరిమానా లేకుండా చెల్లించాల్సిన బకాయిలలో 30 నుంచి 40 శాతం తగ్గించి కట్టించుకోవడానికి రెస్కో అప్పట్లో ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. అయితే ఏవరూ ముందుకు రాలేదని గుర్తు చేశారు. మళ్ళీ ఇప్పుడు వన్ టైం సెటిల్మెంట్ చేయడం కోరడమే కాక రెండు మూడు రోజులు ఆగి బకాయిలు చెల్లిస్తామంటే కుదరదని వినియోగదారులకు వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎండీ షణ్ముగం మాట్లాడుతూ విద్యుత్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులను కోరారు. ప్రతి నెల తప్పనిసరిగా విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గుడుపల్లెలో ఈ నెల 9, శాంతిపురంలో 11న, వి.కోటలో 12న, రామకుప్పం 16వ తేదీల్లో విద్యుత్ అదాలత్ నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీనివాసులు, మోహన్ కుమార్, తిరుపతి, ఏడీఈ సుబ్రమణ్యం, ఏఈ దివ్య, రెవెన్యూ అధికారులు, మధుకుమార్, మురుగేష్, రెస్కోసిబ్బంది పాల్గొన్నారు.



అదాలత్ లో పాల్గొన్న రెస్కో ఎండీ షణ్ముగం, డైరెక్టర్లు

విద్యుత్ అంతరాయ నివారణకు పటిష్ఠ చర్యలు

కుప్పం : కుప్పం పట్టణంలో తరచూ తలెత్తుతున్న విద్యుత్ అంతరాయ నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (రెస్కో) ఛైర్మన్ పీఎస్ మునిరత్నం తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుంచి తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుండడంతో పట్టణంలో గంటల తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నందుకు చింతిస్తున్నామన్నారు. అయితే సాంకేతిక సమస్యలను చక్కదిద్దేందుకు రెస్కో తరపున తీవ్ర కృషి చేస్తున్నామన్నారు. తంబిగానిపల్లె వద్ద గల 33/11 కేవీ సబ్ స్టేషన్ నుంచి 3 ఫీడర్ల ద్వారా కుప్పం

రెస్కో ఛైర్మన్ పీఎస్ మునిరత్నం

పట్టణానికి విద్యుత్ సరఫరా జరుగుతోందన్నారు. ఇందులో రెండు ఫీడర్ల ద్వారా వచ్చే కేబుల్ లైన్ రైల్వే పట్టాల కింద నుంచి వస్తోందన్నారు. పట్టణం నడి బోడ్డున రైల్వే లైను ఉండడం వల్ల కొత్తపేట వైపు నుంచి ఆర్ఎస్ పేట వైపునకు వచ్చే కేబుల్ లైన్ల వల్ల ఈ సమస్య ఉందన్నారు. అయితే రైల్వే పట్టాల కింద ఉన్న రెండు ఫీడర్లకు చెందిన కేబుళ్ళు దెబ్బ తినడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని చెప్పారు. మధ్యలో రైల్వే లైన్ ఉండడం వల్ల సమస్యను సత్వర పరిష్కారం కనుగొనడంలో కాస్త ఆలస్యమైందన్నారు. అయితే సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కరించేందుకు ప్రయత్నాలు ప్రారంభించామన్నారు. బెంగళూరు నుంచి ప్రత్యేకమైన కేబుళ్ళు తెప్పించి పాడైన కేబుళ్ళ స్థానంలో అమర్చే పనులు ప్రస్తుతం జరుగుతున్నాయన్నారు. కుప్పం ఆర్ఎస్ పేట ప్రాంతంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు పంపామన్నారు. మరమ్మతు పనులు జరుగుతుండడం వలన ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రెస్కో ఉపాధ్యక్షుడు చలపతి, డైరెక్టర్లు శ్రీనివాసులు, తిరుపతి, మోహన్ కుమార్, షణ్ముగం, రెస్కో ఎండీ, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు రామకుప్పం మండల సమావేశం

రామకుప్పం : రామకుప్పం మండల సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శివప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఉపాధి హామీ భవనంలో జరిగే ఈ సమావేశంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలపై చర్చ జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలన్నారు.

తల్లిపాలే బిడ్డకు అమృతం

కుప్పం : బిడ్డకు తల్లి పాలే అమృతమని పీఈఎస్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వేణుగోపాల్‌రావు అన్నారు. స్థానిక పీఈఎస్ ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ చిన్నారులకు తప్పనిసరిగా తల్లి పాలు పట్టాలని చెప్పారు. పిల్లలకు డబ్బా పాలు, ప్యాకెట్ పాలు పడుతుంటారని, దీర్ఘకాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. తల్లి పాలలో బిడ్డలకు అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయన్నారు. మరీ ముఖ్యంగా ముర్రు పాలు పట్టడం వల్ల చిన్నారులకు రోగ నిరోధక శక్తి చేకూరుతుందన్నారు. అనంతరం చిన్న పిల్లల విభాగాధిపతి డాక్టర్ రాజేంద్రనాయుడు తల్లులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌తో బాటు వైద్య సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

తీర్థంలో రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం

బైరెడ్డిపల్లె : మండలంలోని తీర్థం గ్రామంలో రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో రాఘవేంద్రస్వామి బృందావనానికి విశేషాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురురాజా సేవా సమితి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై ఉద్యమం

వి.కోట : విద్యారంగాన్ని పరిరక్షించేందుకు విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్ అన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మౌళిక వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండు చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ కళాశాలలో నూతన కమిటీని ఎంపిక చేశారు. మండల అధ్యక్షుడిగా విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా హరీంద్ర, ఉపాధ్యక్షులుగా మహేష్, పవన్‌కళ్యాణ్, సహాయ కార్యదర్శిగా శివప్ప, సభ్యులుగా సంతోష్, మోహన్, ధనుంజయ, సతీష్ ఎంపికయ్యారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

వి.కోట : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కుప్పం సీఐ రాజశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంతగట్టు మలుపులో జరిగిన రోడ్డు ప్రమాదానికి వాహనదారులు నిబంధనలను అతిక్రమించడమే కారణమన్నారు. క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి చేర్చడం ఓ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలన్నారు. అలాగే ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్సులు పొందాలని సూచించారు. రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పట్టణంలో ఎక్కడ విగ్రహం పెట్టాలన్నా తప్పకుండా పోలీస్ స్టేషన్‌లో అనుమతులు తీసుకోవాలన్నారు.

16న విద్యుత్ అదాలత్

రామకుప్పం : స్థానిక రెస్కో విభాగ కార్యాలయంలో ఈ నెల 16వ తేదీన విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు విభాగాధికారి మునిరత్నం, డైరెక్టర్లు చలపతి, రామమూర్తి, చలపతి తెలిపారు. విద్యుత్ కనెక్షన్ల క్రమబద్ధీకరణ, విద్యుత్ బకాయిలు తదితర సమస్యలను తక్షణం పరిష్కరిస్తామని వారు తెలిపారు.

ప్రజా ఆయుధం సమాచార హక్కు చట్టం

గుడుపల్లె : సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఆయుధమని సమాచార హక్కు సంరక్షణ సమితి అధ్యక్షుడు కేవీ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం సమాచార హక్కు చట్టంపై రాళ్ళగంగమాంబ దేవాలయ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచారం కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లో సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులపై అపీలు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. దరఖాస్తు దారుడిపై దాడులు జరిగితే చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. గ్రామ స్థాయిలో సమితి సభ్యులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు విజయకుమార్, మండల అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి రమేష్‌బాబు, కమిటీ సభ్యులు విజయ్, రమేష్, అమరేష్, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.



సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న సంరక్షణ సమితి సభ్యులు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

బైరెడ్డిపల్లె : ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి మంగళవారం మండలంలోని కడపనత్తంలో తిరుపతి వ్యవసాయ కళాశాల విద్యార్థులతో కలసి రైతు సాధికార సంస్థ అధికారి సురేంద్రరెడ్డి క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. నేలలో సారం పెరిగి ప్రకృతి వ్యవసాయానికి దోహదపడే పద్ధతుల గురించి విద్యార్థులకు వివరించారు. రైతులు సాగు చేస్తున్న పొలాలను పరిశీలించి ఆధునిక వ్యవసాయం, తెగుళ్ల నివారణ తదితర అంశాల గురించి ఆయన విద్యార్థులకు వివరించారు.



కడపనత్తంలో పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

యామిగానిపల్లెలో మురుగు కాలువలు ఏర్పాటు చేయండి

గుడుపల్లె : మండల పరిధిలోని యామిగానిపల్లెలో మురుగు కాల్వలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామంలో 500 ఇళ్ళు దాకా ఉన్నాయి. వీధుల్లో సిమెంటు రోడ్లు ఏర్పాటు చేశారు. అయితే మురుగుకాల్వలు ఏర్పాటు చేయలేదని ప్రజలు వాపోతున్నారు. వర్షం పడితే ఇళ్ళల్లోకి వర్షపు నీరు వస్తుందని ప్రజలు అంటున్నారు. అధికారులు స్పందించి గ్రామంలో మురుగుకాల్వల ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సీఐ కార్యాలయం ప్రారంభమెప్పుడో ?

పలమనేరు : పట్టణంలో సీఐ కార్యాలయ భవనం నిర్మాణం పూర్తయి నెలలు కావస్తున్నా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. మూడేళ్ల క్రితం డీఎస్పీ కార్యాలయం సమీపంలో ప్రభుత్వం సీఐ కార్యాలయానికి, నివాసానికి అనువుగా భవనం నిర్మించేందుకు నిధులు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ భవన నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. అయితే ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ప్రస్తుతం సీఐ కార్యాలయం పలమనేరు పోలీస్ స్టేషన్ లోనే ఉండగా సీఐ అద్దె భవనంలో నివాసముంటున్నారు.

దిగువ బైపాస్ రోడ్డును బాగు చేయండి

రామకుప్పం : మండల కేంద్రం శివార్లలోని బందార్లపల్లె క్రాస్ నుంచి రామకుప్పం - 89 పెద్దూరు రహదారి వరకు గల దిగువ బైపాస్ రోడ్డు అధ్వానంగా మారింది. కంకర రోడ్డుగా ఉన్న ఈ రహదారిని దశాబ్దాల క్రితం ప్రభుత్వం తారు రోడ్డుగా మార్చారు. అప్పటి నుంచి రహదారి విస్తరణను పట్టించుకోకపోవడంతో గుంతలమయంగా మారింది. ప్రస్తుతం రోడ్డు గుంతలమయంగా మారిపోవడంతో పలు గ్రామాల ప్రజలు రాకపోకల్లో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి ఈ రహదారిని బాగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మూగబోయిన 'ఫోన్‌ఇన్'
నిరుత్సాహానికి గురైన రైతులు

చిత్తూరు సిటీ : జిల్లాలోని రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి మంగళవారం జిల్లా వ్యవసాయశాఖ జేడీ కార్యాలయంలో నిర్వహించే 'ఫోన్‌ఇన్' కార్యక్రమం మూగబోయింది. ఫోన్ చెడిపోవడంతో కార్యక్రమం రద్దయింది. నిన్నటి నుంచే జేడీ కార్యాలయంలో పనిచేసే బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌ఫోన్ పనిచేయడంలేదు. ఆ విషయాన్ని జేడీ కార్యాలయ అధికారులు టెలికం అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే కొద్దిసేపటిలో మరమ్మతులు చేపట్టి అంతరాయాన్ని తొలగిస్తామని చెప్పిన టెలికం అధికారులు రెండురోజులు పూర్తయినా ఇంతవరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో మంగళవారం నిర్వహించాల్సిన ఫోన్‌ఇన్ లైవ్ కార్యక్రమానికి అంతరాయం కలిగింది. దాంతో జిల్లా వ్యవసాయశాఖ అధికారులు ఏకంగా కార్యక్రమాన్నే రద్దుచేశారు. సిద్ధార్థజైన్ కలెక్టర్‌గా నియమితులైన కొత్తలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సలహాలు, సూచనలను ఇప్పించడం కోసం ఫోన్‌ఇన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన బదిలీ అయినప్పటి నుంచి జిల్లా అధికారులెవ్వరూ కార్యక్రమానికి రావడం లేదు. చివరికి టెలిఫోన్ పనిచేయకపోయినా పట్టించుకోలేదు. అధికారులు ఇకనైనా చొరవ తీసుకుని రైతులు ప్రస్తావించే సమస్యల పరిష్కారానికి దృష్టిసారించాలి

నేడు ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన

చిత్తూరు రూరల్: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ జిల్లాలో బుధవారం పర్యటిస్తారని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జేడీ టి.విజయ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు తిరుపతిలో నిర్వహించే ప్ర పంచ ఆదివాసి దినోత్సవంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎస్సీ, ఎస్టీ సంఘాలు, అభ్యర్థుల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.29,440
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,717
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.40.00

మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	275.10
గరిష్ఠం	405.70
సగటు	367.60


టమోటా ధరలు

మొదటి రకం

కనిష్ఠం	28.00
గరిష్ఠం	36.00

రెండో రకం

కనిష్ఠం	14.00
గరిష్ఠం	26.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	365.00
చెన్నై	: 372.00

పేపర్‌లెస్ పోలీసు స్టేషన్లు

ఇక అంతా ఆన్‌లైన్‌లోనే.. దర్యాప్తు వివరాలు ఇంట్లోనే చూడొచ్చు

అందుబాటులోకి సీసీటీఎన్ఎస్ - ఇప్పటివరకు 30470 కేసుల అప్‌లోడ్



చిత్తూరు టౌన్: ఇక పోలీసుస్టేషన్లలో పేపర్ లెస్ పాలన రానున్నది. అన్ని రికార్డులు ఆన్‌లైన్‌లో చేపట్టడానికి బృహత్తర ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఎఫ్ఐఆర్ నమోదు, గతంలో ఉన్న కేసులు, సీడీ ఫైళ్లు తదితర వివరాలను కంప్యూటర్లలో అప్‌లోడ్ చేస్తున్నారు. దీంతో కేసుల పురోగతి వంటి వివరాలు ఆన్‌లైన్ లోనే చూసుకోవచ్చు. కోర్టులో కేసు వాయిదా ఎప్పుడు ఉన్నది, కేసు ఎప్పటికి వాయిదా పడిందనే వివరాలు సైతం ఒకే క్లిక్‌లో తెలుసుకోవచ్చు. అన్ని వివరాలను జిల్లాలోని పోలీసు స్టేషన్ల వారీగా 'క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ సిస్టమ్' (సీసీటీఎన్ఎస్)లో పొందుపరుస్తున్నారు. సీసీటీఎన్ఎస్‌లో వెళ్ళి క్రైం నెంబర్ ఇచ్చి మొత్తం వివరాలు చూసుకోవచ్చు.

మరింత సాంకేతికతతో ముందడుగు

క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ సిస్టమ్ (సీసీటీఎన్ఎస్)లో 2013 జూన్ 1నుంచి జిల్లాలోని పోలీసు స్టేషన్లలో ఉన్న కేసుల వివరాలను కంప్యూటర్ల లలో అప్‌లోడ్ చేశారు. ఇప్పటి వరకు 30470 కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో పొందుపరిచారు. ఇకపై కేసులకు సంబంధించి పురోగతి లేదా వాయిదా వివరాలను తెలుసుకోవాలంటే క్రైం నెంబర్ లేదా పేరు టైపు చేసినా అన్ని వివరాలు తెలుస్తాయి. జిల్లాలోని పోలీసు స్టేషన్లలో ఇకపై పేపర్‌లెస్ వర్క్‌కు శ్రీకారం చుడుతున్నారు. పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చే సమయం నుంచి ఎఫ్ఐఆర్ కట్టే వరకు అన్ని వివరాలను ఇక కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్ లోనే పొందుపరచనున్నారు. ఫిర్యాదు స్వీకరించిన పిదప సంబంధిత ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన వివరాలు, తదుపరి బెయిల్ తీసుకోవడం, కేసు పురోగతి తదితరాలను ఎప్పటికప్పుడు సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. .

బోయకొండ ట్రస్టు బోర్డు మెంబరుగా
రాజేశ్వరమ్మ ఎంపిక నిలుపుదల

చౌడేపల్లె: బోయకొండ గంగమ్మ ఆలయ ట్రస్టు బోర్డు మెంబరుగా గువ్వల రాజేశ్వరమ్మను నియమిస్తూ జారీ అయిన జీవోను తాత్కాలికంగా నిలిపివేస్తూ మంగళవారం హైకోర్టు జడ్జి ఏ.వీ.శేషసాయి ఆదేశించారు. చౌడేపల్లెకు చెందిన గంపల గంగరాజు రాజేశ్వరమ్మ ఎంపిక పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, దీనికి సంబంధించిన కేసు కోర్టులో పెండింగ్‌లో ఉందని ఆమె నియామకాన్ని రద్దు చేయాలని కోర్టును ఆశ్రయించారు.ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, రెవెన్యూ(ఎండోమెంట్), దేవాదాయశాఖ కమిషనర్, చిత్తూరు దేవాదాయశాఖ ఏసీ, ఈవో బోయకొండ, జి.రాజేశ్వరమ్మలను ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చారు. దీంతో ఈనెల నాలుగోతేదీ ప్రభుత్వం జారీ చేసిన జీవోఆర్టీ 809 ఉత్తర్వులను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని మంగళవారం హైకోర్టు రిజిస్ట్రార్ కె.శైలేశ్ ఆదేశాలిచ్చారు.

సెక్టోరల్ అధికారుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు సిటీ: సర్వశిక్షాభియాన్‌లో సెక్టోరల్, అసిస్టెంట్ సెక్టోరల్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సర్వ శిక్షాభియాన్ ఇన్‌చార్జి ప్రాజెక్టు ఆఫీ సర్ శామ్యూల్ ఓ ప్రకటనలో తెలిపారు. సెక్టోరల్ పోస్టులకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అర్హులని, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టుకు పోస్టుగ్రాడ్యుయేషన్‌లో మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, ఎంసీఏ/ ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, డీసీఏ/ పీజీడీసీఏ అర్హత కల్గిన స్కూల్ అసిస్టెంట్ అర్హులన్నారు. వివరాలకు ఎంఈవోల కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు. వివిధ పోస్టులకు ఒకే దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తులను ఈనెల 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోగా తమ కార్యాలయంలో అందజేయాలన్నారు.

7వేల మందికి రూ.30లక్షల విద్యాసామగ్రి
పారిశ్రామికవేత్త పవన్‌కుమార్‌రెడ్డి దాతృత్వం

రామసముద్రం: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఆదర్శ, కస్తూర్బా పాఠశాలల్లో చదివే 7వేల మంది విద్యార్థులకు రూ.30 లక్షల విలువచేసే విద్యా సామగ్రిని బుధవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు పారిశ్రామికవేత్త మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన కుమార్తె వైనవీశ్రియ, అన్న శివానందరెడ్డి జ్ఞాపకార్థంగా మల్లెల ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి ప్రతి ఏటా చెంబకూరు ఉన్నత పాఠశాలలో విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్నామన్నారు. బుధవారం చెంబకూరు పాఠశాల నుంచి విద్యా సామగ్రి పంపిణీ ఉంటుందని తెలిపారు.



మాట్లాడుతున్న పవన్‌కుమార్‌రెడ్డి

శ్రీవారి హుండీ ఆదాయం రూ.1.96 కోట్లు

తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి హుండీ ద్వారా రూ.1.96 కోట్ల ఆదాయం లభించింది. సోమవారం వచ్చిన కానుకలను మంగళవారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని టీటీడీ అధికారులు ప్రకటించారు.

కాగా, టీటీడీ ఆధ్వర్యంలో జరుగుతున్న పథకాలకు మంగళవారం పలువురు దాతలు రూ.11.86 లక్షలు వితరణ చేశారు. నిత్యాన్నప్రసా దానికి రూ.4.86 లక్షలు, విద్యాదానానికి రూ.4లక్షలు, గోసంరక్షణకు రూ.లక్ష, ఆరోగ్యవరప్రసాదనికి రూ.లక్ష, సర్వశ్రేయకు రూ.లక్ష చొప్పున అందజేశారు.

ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్‌లో ఉచిత శిక్షణ

తిరుపతి(టీటీడీ): నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (నాక్), మెప్మా సంయుక్తంగా జిల్లాలోని నిరుద్యోగులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్‌లో 90 రోజుల ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు నాక్ సహాయ సంచాలకుడు కె.విజయప్రతాప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18-35 ఏళ్లలోపు యువతీ యువకులు అర్హులన్నారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులకు వసతి, భోజనంతోపాటు స్టేషనరీ, యూనిఫాం, హెల్మెట్ ఉచితంగా అందజేస్తారన్నారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎన్ఎస్‌డీసీ) ద్వారా ధ్రువపత్రాలు ఇస్తారన్నారు. దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ లోపు తిరుపతి శ్రీవేంకటేశ్వర మెడికల్ కాలేజీ, వివేకానంద సర్కిల్ ఎదురుగా ఉన్న నేషనల అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 96764 74274, 99123 22445 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆ ఉద్యోగులను తొలగించాల్సిందే

ఎస్వీ వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆందోళన ఉధృతం

ఏడీ బిల్డింగ్ ద్వారానికి తాళాలు వేసి సిబ్బంది అడ్డగింత - నేటి నుంచి ప్రధానగేటు వద్ద రిలే దీక్షలు

తిరుపతి రూరల్: భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్) గుర్తింపులేని డిగ్రీలతో ఉద్యోగాలు చేస్తున్న వారిని తొలగించాల్సిందేనని తిరుపతి ఎస్వీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉధృతమవుతోంది. నాలుగు రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేసిన విద్యార్థులు ఐదో రోజు మంగళవారం ఉధృతం చేశారు. వ్యవసాయ కళాశాల పరిపాలనా భవనానికి తాళాలు వేసి, బైఠాయించారు. సిబ్బందిని లోపలకు అనుమతించలేదు. అలాగే అన్ని అన్నీ విభాగాలకు తాళాలు వేసి ఆచార్యులను తరగతులకు వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. యూజీ, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులంతా తరగతులను బహిష్కరించి స్వచ్ఛందంగా ధర్నాలో భాగస్వాములయ్యారు. కళాశాల డీన్, ఆచార్యులు, సిబ్బంది చెట్లకిందే వేచి ఉండాల్సి వచ్చింది. బుధవారం నుంచి కళాశాల ప్రధానగేటు వద్ద రిలే నిరాహార దీక్షలకు విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. అంతకుముందు విద్యార్థి సంఘ నాయకులు అబ్దుల్ రషీద్, రామకృష్ణ, దినేష్ మాట్లాడుతూ.. ఐకార్ గుర్తింపులేని విద్యాలయాల్లో డబ్బులతో సర్టిఫికెట్లు పొందిన వారికి వ్యవసాయశాఖలో విధులు కట్టబెట్టడం దారుణమన్నారు. అలాంటివారికి పదోన్నతి కల్పించడం కోసం ప్రభుత్వం జీవోనెంబర్ 64ను విడుదల చేసి, అర్హులైన వారికి అన్యాయం చేస్తున్నారని వాపోయారు. సీఎం చంద్రబాబు గతంలో జీవో నెంబరు 16తో ఐకార్ గుర్తింపుకు తగిన ప్రాధాన్యమిచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడూ అదేతరహాలో చర్యలు తీసుకోవాలని కోరారు. జీవోనెంబర్ 64ను రద్దు చేసేవరకు ధర్నాను విరమించేది లేదని స్పష్టం చేశారు. 'నకిలీ ఏవోల కంటే నాసిరకం విత్తనాలు మిన్న, చదువుకున్న వారు కావాలా.. చదువుకొన్న వారు కావాలా?, చేయిచేయి కలిపి వ్యవసాయశాఖలో స్వార్థ శక్తులను విచ్చినం చేద్దాం' అనే ప్లకార్డులు, నినాదాలను హోరెత్తించారు. ధర్నాలో చక్రవర్తి, వాణి, కవిత, పూర్ణబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.




ధర్నా చేస్తున్న విద్యార్థులు - కాలేజీ లోనికి అనుమతించకపోవడంతో వెనుదిరుగుతున్న సిబ్బంది

ఎంసెట్ బైపీసీ కౌన్సెలింగ్ ప్రారంభం



విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న అధికారులు

తిరుపతి (విద్య): ఎంసెట్ రాసిన బైపీసీ విభాగం విద్యార్థులకు బయోటెక్నాలజీ, ఫార్మా-డి, బీఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి మంగళవారం కౌన్సెలింగ్ ప్రారంభమైంది. తిరుపతి కేటీ రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం మొదటి ర్యాంకు నుంచి 7,500 వరకు, మధ్యాహ్నం 15,001 నుంచి 22,500 ర్యాంకుల వరకు వచ్చిన 132 మంది విద్యార్థులు హాజరై, సర్టిఫికెట్లు పరిశీలించుకున్నట్లు ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి, పీఆర్‌వో ఆనందరావు తెలిపారు. ఎస్వీ యూలోని పాత ఎంబీఏ భవనంలో ఉదయం 7,501 నుంచి 15వేల వరకు, మధ్యాహ్నం 22,501 నుంచి 30వేల ర్యాంకుల వరకు 219 మంది వచ్చారని కన్వీనర్ ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్ చెప్పారు. అడ్మిషన్ ఫీజు ఆన్‌లైన్ ద్వారా చెల్లించి రసీదు తేవాలని కౌన్సెలింగ్ అధికారులు చెప్పడంతో విద్యార్థులు కాస్త ఇబ్బంది పడ్డారు. కళాశాలలు, కోర్సుల ఎంపిక కోసం పదో తేదీవరకు ఆన్‌లైన్ ఆప్షన్లు పెట్టుకోవచ్చని అధికారులు తెలిపారు.

అధ్యాపక నియామకాలపై కేంద్రం మథనం

- ఐదుగురు సభ్యులతో నిపుణుల కమిటీ ఏర్పాటు
- వివాదాలను అరికట్టడమే లక్ష్యం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల నియామకాలపై తరచూ వివాదాలు తలెత్తుతున్నాయి. కోర్టు మెట్లెక్కిన సందర్భాలూ లేకపోలేదు. వీటిని అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆ దిశగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)ని కూడా సమాయత్తం చేస్తోంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్డీ) ఐదుగురు నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు దేశంలోని వర్సిటీల్లో చేపట్టే అధ్యాపక నియామక విధానంపై ఈ కమిటీ క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయనుంది. హిమాచల్ ప్రదేశ్ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ సునీల్‌కుమార్ గుప్తా నేతృత్వంలో ఏర్పాటైన కమిటీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ రెండు నెలల్లో సమర్పించే నివేదికను పరిశీలించాక అధ్యాపక నియామకాలపై కేంద్ర ప్రభుత్వం నూతన విధానాన్ని అనుసరించే అవకాశం కన్పిస్తోంది. అనంతరం యూజీసీ నుంచి ఆయా వర్సిటీలకు తదుపరి ఉత్తర్వులు వెలువడతాయి. దీనిద్వారా వర్సిటీల్లో చెలరేగే వివాదాలకు చెక్ పడనుంది.

నేడు ఎస్వీయూ, పద్మావతి వర్సిటీల

పాలకమండళ్ల సమావేశం

అమరావతికి అధికారుల పయనం

అధ్యాపక నియమాకాలపై స్టే, అభివృద్ధి అంశాలపైనే ప్రధాన చర్చ

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): ఎస్వీయూ, పద్మావతి వర్సిటీల పాలకమండళ్ల సమావేశం బుధవారం అమరావతిలో జరగనుంది. ఉదయం 11గంటలకు వెలగపూడిలో జరగనున్న సమావేశంలో రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్ పాల్గొంటారు. ఇందుకోసం ఎస్వీయూ, పద్మావతి వర్సిటీల ఉన్నతాధికారులు, పాలకమండలి సభ్యులు అమరావతికి మంగళవారం సాయంత్రమే పయనమయ్యారు. అలాగే రాష్ట్రంలోని అన్ని వర్సిటీల పాలకమండళ్ల సమావేశం అమరావతిలో జరగనున్నట్లు తెలుస్తోంది. వర్సిటీల్లో అధ్యాపక నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ క్రమంలో అధ్యాపక నియామకాలతోపాటు అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.

మోక్షస్వరూపమే

సకల శాస్త్రాలకు మూలం



సదస్సులో ప్రసంగిస్తున్న దేవనాథన్

తిరుపతి రూరల్: మోక్ష స్వరూపమే సకల శాస్త్రాలకు మూలమని ఎస్వీ వేద విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య కే.ఈ.దేవనాథన్ తెలిపారు. రాష్ట్రీయ విద్యాపీఠంలో జరుగుతున్న సంస్కృత వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన మంగళవారం మోక్షమే పరమపురుషార్థంపై జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాస్త్రాలు మోక్షస్వరూప స్వభావాలను తెలియజేస్తున్నాయన్నారు. రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడు, ఒడిశా నుంచి అధ్యాపకులు, పరిశోధకులు పత్ర సమర్పణ చేశారు. మొదటి సెషన్‌కు ఆచార్య ఎంఎల్ నరసింహమూర్తి అధ్యక్షత వహించగా, సంచాలకుడిగా డాక్టర్ ఆర్.చంద్రశేఖర్ వ్యవహరించారు. న్యాయ, వేదాంత, సాహిత్య, వ్యాకరణ శాస్త్రాల్లో ఏడుగురు పరిశోధకులు పత్రాలు సమర్పించారు. రెండో సెషన్‌కు సాహిత్య సంస్కృతి డీన్ ఆచార్య సత్యనారాయణ అధ్యక్షుడిగా, డాక్టర్ సోమనాథ్ దాస్ సంచాలకుడిగా వ్యవహరించారు. ఎనిమిది మంది పరిశోధకులు పత్రసమర్పణ చేశారు. మూడో సెషన్‌కు న్యాయవిభాగ ఆచార్యులు రామలాలశర్మ అధ్యక్షుడిగా, ఆచార్య చంద్రశేఖర్ సంచాలకుడిగా ఉన్నారు. ఆరుగురు పరిశోధనా పత్రాలు సమర్పించారు. నాల్గవ సెషన్‌కు ఆచార్య కేఈ దేవనాథన్ అధ్యక్షుడిగా, డాక్టర్ బలి చక్రవర్తి సంచాలకుడిగా వ్యవహరించగా ఎనిమిది మంది పరిశోధనాపత్రాలు సమర్పించారు. కోఆర్డినేటర్‌గా ఆచార్య నాగమునిరెడ్డి వ్యవహరించగా, డాక్టర్ చక్రవర్తి రంగనాథన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అక్రమాలపై

ముగ్గురు ఫీల్డ్‌అసిస్టెంట్ల సస్పెన్షన్

● రూ.2,31,585 రికవరీ.. రూ.5,500 అపరాధం



చంద్రగిరి: ఉపాధి హామీ పనుల్లో జరిగిన అక్రమాల నేపథ్యంలో ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేశారు. చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సామాజిక తనిఖీ బహిరంగసభ జరిగింది. అన్ని పంచాయతీల్లో జరిగిన పనులపై సర్వే నివేదికను బృందం చదివి వినిపించింది. అక్రమాలు జరిగాయని తేలడంతో భీమవరం, చిన్నరామాపురం, అనంతగురప్పగారిపల్లెకు సంబంధించి ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేశారు. మిగిలిన పంచాయతీల్లోని మస్టర్లలో తప్పులు ఉండటంతో కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.5,500 అపరాధ రుసుం విధించారు. పింఛన్ల పంపిణీకి సంబంధించి రూ.8 వేల రికవరీకి ఆదేశాలు జారీ చేయడంతోపాటు అనర్హులకు సంబంధించిన పింఛన్ల సొమ్ము రూ.17,500 ఆపేశారు. అభయ హస్తం, ఆమ్ ఆద్మీ పథకాల్లో ఉపకార వేతనాల్లో రూ.40,800 రికవరీకి ఆదేశాలు జారీచేయగా మరో రూ.6వేలు కూడా మరో దఫా విచారణ చేయనున్నారు. కార్యక్రమంలో అదనపు పీడీ శ్రీనివాసప్రసాద్, ఎంపీపీ కుసుమకుమారి, ఎంపీడీవో వెంకటనారాయణ, ఏపీడీ సంధ్యారాణి, ఏపీవోలు జాహ్నవి, ఆశారాణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి పట్టిన కాలకేయుడు జగన్

మంత్రి కొల్లు రవీంద్ర




ఆలయంలో మంత్రి కొల్లు రవీంద్ర

రేణిగుంట: ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి పట్టిన కాలకేయుడిగా న్యాయశాఖ మంత్రి కొల్లు రవీంద్ర అభివర్ణించారు. రేణిగుంట గంగమ్మ జాతర వేడుకల్లో భాగంగా మంగళవారం అమ్మవారిని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంతో కలిసి దర్శించుకున్నారు. గంగమ్మ ఆలయ నిర్వాహకుడు సోలా మల్లికార్జున్‌రెడ్డి మంత్రిని సన్మానించి, ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్‌లోని రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టపడి ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారన్నారు. సహకరించాల్సిన ప్రతిపక్ష నాయకుడు జగన్ తప్పుడు ప్రకటనలు చేస్తూ రాష్ట్రాభివృద్ధికి అడ్డు పడుతున్నాడని ఆరోపించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో వైఎస్ జగన్ మాట్లాడిన తీరుపై ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశామన్నారు. ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జగన్ లాంటి వ్యక్తి రాష్ట్రంలో ఉండటం దౌర్భాగ్యమన్నారు. ఈ సమావేశంలో ఆలయ నిర్వాహకులు జ్యోతినారాయణ, రావణన్, సదాశివరెడ్డి, చిన్నారెడ్డి, వెంకటేశ్వర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సుప్రభాతంతో భక్తులకు అమ్మవారి దర్శనం

ఉదయం 4 గంటలకు తెరుచుకున్న తిరుచానూరు ఆలయం



తిరుచానూరు: పద్మావతి అమ్మవారు మంగళవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవతో భక్తులకు దర్శనమిచ్చారు. చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్ని సోమవారం సాయంత్రం 4.30 గంటలకు మూతవేసిన విషయం తెలిసిందే. గ్రహణం ముగిశాక మంగళవారం వేకువజామున నాలుగు గంటలకు ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ తలుపులు తెరచి మహాశుద్ధి, పుణ్యాహవచనం నిర్వహించారు. సుప్రభాత సేవతో అమ్మవారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు పూర్తిచేశారు. అలాగే సూర్యనారాయణస్వామి, సుందరరాజస్వామి, శ్రీకృష్ణస్వామి ఆలయాల్లో శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో మునిరత్నంరెడ్డి, పేష్కార్ రాధాకృష్ణ, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ రవి, ఆర్జితం, ప్రసాదాల ఇన్‌స్పెక్టర్లు గురవయ్య, నాగేంద్ర పాల్గొన్నారు.

2017 జెండా పండుగ



తిరుపతిలో స్వాతంత్ర్య దినోత్సవాలు

జిల్లాకే గర్వకారణం



● రాష్ట్రస్థాయి వేడుకల్లో జిల్లా అంశాలకు అధిక ప్రాధాన్యం ● 6వేలమంది వీక్షించేలా చర్యలు
● రేపటిలోగా ఏర్పాట్లు పూర్తి చేస్తాం ● కలెక్టర్ ప్రద్యుమ్న వెల్లడి

తిరుపతి (నేరవిభాగం): తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దిన వేడుకలను నిర్వహించడం జిల్లాకే గర్వకారణమని కలెక్టర్ ప్రద్యుమ్న పేర్కొన్నారు. తారకరామా స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మైదానంలో ఏర్పాటు చేసిన ఆరు గ్యాలరీలను వేరువేరు రంగుల వస్త్రాలతో అలంకరించి ఉండటంతో కాంట్రాక్టరును పిలిచి అన్నీ ఒకేలా ఉండాలన్నారు. ఆరంజ్, ఆకుపచ్చ, తెలుపు వర్ణాలతో కూడిన షామియానాలతో గ్యాలరీలను అలంకరించాలన్నారు. పుష్పాలంకరణలు కూడా ఈ రంగుల్లోనే ఉండేలా చూసుకోవాలన్నారు. ఏర్పాటు చేయనున్న వైద్య శిబిరాలు, వీఐపీ, సామాన్యుల ప్రవేశ మార్గాలను పరిశీ



లించారు. అనంతరం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరికిరణ్, సబ్ కలెక్టర్ నిషాంత్‌కుమార్, జేసీ-2 చంద్రమౌళితో చర్చించారు. అలాగే పీడబ్ల్యూడీ, అటవీశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు గురువారానికంతా పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే 80 శాతం ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ఆరు వేలమంది వేడుకలను వీక్షించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎండ, వాన, ప్రతికూల వాతావరణంలోనూ ఆహూతులు వేడుకలను చూడటానికి అనువుగా షామియానాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులు, జిల్లాకు చెందిన ప్రముఖులేకాకుండా వివిధ జిల్లాలకు చెందిన వారెందరో వస్తారన్నారు. వీరందరినీ దృష్టిలో ఉంచుకుని ఐదు ప్రవేశ మార్గాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని ప్రత్యేక ఆహ్వానితులు గేట్-3 నుంచి, రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే మంత్రులు, ఎవెమ్మెల్యేలు, ఎంపీలు ఇతర రాజకీయ ప్రముఖులకు ప్రధాన వీఐపీ గేట్‌నుంచి ప్రవేశం ఉంటుందన్నారు. సామాన్యులకు ఎస్వీయూ వైపునుంచి రెండు గేట్లు, వెస్ట్ రైల్వేస్టేషన్ వైపునుంచి మరో గేటును కేటాయించామన్నారు. రాష్ట్రస్థాయి జెండా పండగ కావడంతో జిల్లాలోని అంశాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. చంద్రగిరి కోట గోడను తలపించేలా కార్డ్‌బోర్డ్‌తో రూపొందించి, మైదానంలో ఏర్పాటు చేశామన్నారు. సీఎం మాట్లాడనున్న వేదిక వెనుక భాగంలో అలిపిరి వ్యూ సెట్ వేయనున్నామన్నారు. జనగణమన గీతానికి రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ తొలిసారిగా మదనపల్లె బీటీ కాలేజీలో ట్యూన్ కట్టడంతోపాటు అక్కడి విద్యార్థులతో తొలిసారిగా పాడించిన నేపథ్యం ఉండటంతో జాతీయ గీతాలాపనలోనూ ప్రత్యేకంగా ఉండేలా ఆలోచిస్తున్నామన్నారు. వేడుకల్లో విద్యార్థులను అధిక సంఖ్యలో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. వీరందరికీ జాతీయ జెండాలోని రంగులతో కూడిన టీ షర్టులను పంపిణీ చేస్తామన్నారు. అలాగే తిరునగరిని మరింత సుందరంగా అలంకరిస్తామన్నారు. మైదానం వెలుపల ఉన్న ప్రజలు కూడా ఉత్సవాలను తిలకించడానికి అనువుగా ఎల్‌ఈడీ తెరలను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ వేడుకల్లో 12నుంచి 14 శకటాలు పాల్గొంటాయన్నారు. ఇప్పటికి 12 శకటాలుగా నిర్ణయించగా.. మరో రెండింటికి స్థానం కల్పించడానికి ఆలోచిస్తున్నామన్నారు.



ముస్తాబవుతున్న జాతీయ పతాకం ఎగురవేసే వేదిక...



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

పకడ్బందీగా రక్షణ చర్యలు

పకడ్బందీగా రక్షణ చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటికే ఐజీ, డీఐజీ వచ్చి అన్నింటినీ పరిశీలించారన్నారు. సీఎం పర్యటన వివరాలు ఆగస్టు 15వ తేదీకి 48 గంటల ముందుగా మాత్రమే తెలుస్తాయని వివరించారు.

ఆకట్టుకున్న బైకు విన్యాసాలు

స్వాతంత్ర్య దిన వేడుకల నేపథ్యంలో తారకరామ స్టేడియంలో నిర్వహించిన మోటార్ సైకిల్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వారం రోజులుగా కవాతు చేసిన పోలీసులు..మంగళవారం బైకు విన్యాసాలను సాధన చేశారు. ఒకే మోటారు సైకిల్‌పై అరడజను మంది మైదానంలో కలియదిరగడమే కాకుండా రకరకాల భంగిమలతో ఔరా అనిపించారు. ఈ విన్యాసాలను ఏపీఎస్పీ బెటాలియన్ డీఐజీ విజయ కుమార్ పర్యవేక్షించారు.







అశ్వవాహనంపై ఊరేగిన ద్రౌపదీదేవి

నారాయణవనం: ద్రౌపదీదేవి సమేత ధర్మరాజులు స్వామి ఆలయ వార్షిక ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం ద్రౌపది దేవి అశ్వవాహనంపై ఊరేగారు. ఉదయం ఆలయంలో విశేష పూజలు జరిగాయి. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. సాయంత్రం అమ్మవారిని విశేషంగా అలకరించి అశ్వవాహనంపై అధిష్టింపజేసి గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మేస్త్రీల సంఘం ఉభదారుగా వ్యవహరించింది. అనంతరం ద్రౌపది కల్యాణోత్సవం జరిగింది.

ఆ పది సూత్రాలను ఖచ్చితంగా అమలు చేయాలి: కలెక్టర్

పుత్తూరు: ఎంపీడీవోలు, తహసీల్దార్లు అన్నిశాఖల అధికారులతో సమన్వయపరచుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పది సూత్రాలను అమలు చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నగరి, సత్యవేడు నియోజకవర్గాల మండల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నీరు-ప్రగతి, పంట సంజీవిని, మరుగుదొడ్ల నిర్మాణం, పండ్ల తోటల పెంపకం, సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద పంచాయతీల్లో చెత్త సేకరణ, వర్మీ కంపోస్టు, బిందు సేద్యం, వ్యక్తిగత ఆదాయం పెంపునకు కార్పొరేషన్ రుణాల పంపిణీ వంటి కార్యక్రమాలను లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికే ఎన్టీఆర్ గృహ నిర్మాణం మంజూరు చేయాలన్నారు. ముఖ్యంగా ప్రతి రైతు పంట సంజీవిని గుంత తవ్వుకునేలా ఉపాధి, ఉద్యానవన శాఖ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అలాగే వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలు, బిందు సేద్యంపై రైతులను ప్రోత్సహించాలని చెప్పారు. పంచాయతీల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మిస్తున్నామని, చెత్త రహిత గ్రామాలుగా అభివృద్ధి చేయాలన్నారు. అదే విధంగా వర్మీ కంపోస్టు తయారు చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని కోరారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసుకునేలా వ్యవసాయాధికారులు కృషి చేయాలన్నారు. అన్ని మండలాల్లో ఖరీఫ్ సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వడమాలపేట, నిండ్ర మండలాల్లో పంట సంజీవిని పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా కార్పొరేషన్ రుణాల పంపిణీలో నగరి, పుత్తూరు మండలాలు లక్ష్యాన్ని చేరుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలన్నారు. సమావేశంలో పుత్తూరు, నగరి, నిండ్ర, విజయపురం, నారాయణవనం, వడమాలపేట మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పంచాయతీరాజ్, హౌసింగ్, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

నేడు సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో
తలనీలాల సేకరణకు వేలం

కార్వేటినగరం: కార్వేటినగరం స్కందపుష్కరిణి సమీపంలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో తలనీలాల సేకరణకు ఈనెల 9న బుధవారం సాయంత్రం 3 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ రవియాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలంలో పాల్గొనే వారు రూ.30 వేలు ధరావతు కింద ఆలయ కార్య నిర్వహణాధికారి వద్ద చెల్లించి రసీదు పొందాలన్నారు. ఆడిక్రుతిక సందర్భంగా భక్తులు సమర్పించే తలనీలాలు సేకరించుకోవడానికి బహిరంగ వేలం జరుగుతుందన్నారు.

ర్యాగింగ్ చేస్తే జైలు శిక్ష



మాట్లాడుతున్న కానిస్టేబుల్ గిరిజ

కార్వేటినగరం: ర్యాగింగ్‌కు పాల్పడితే జైలు శిక్షతో పాటూ జరిమానా తప్పదని పుత్తూరు షీ టీం తెలిపింది. మంగళవారం కార్వేటినగరంలోని శ్రీ లక్ష్మీనరసింహ డైట్ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యురాలు గిరిజ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే ఆరు నెలలు జైలు శిక్షతో పాటూ రూ.పదివేలు జరిమానా విధిస్తారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ దిలీప్ మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక కూటమిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. సీనియర్లు, జూనియర్లు స్నేహభావంతో మెలిగితే ర్యాగింగ్‌కు చోటు ఉండదన్నారు. ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కరస్పాండెంట్ ధనంజయరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై దృష్టి సారించండి
కార్యదర్శులకు ఎంపీడీవో ఆదేశం

కార్వేటినగరం: గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో రాజారావు చెప్పారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే గ్రామీణులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్య నిధులతో గ్రామాల్లో పనులు చేపట్టాలన్నారు. అలాగే నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఈవో పీఆర్డీ వెంకటరత్నమ్మ, ఈవో నాగరత్నమ్మ, కార్యదర్శులు పాల్గొన్నారు.

సినిమా గైడ్
పుత్తూరు

శాంతి	నక్షత్రం
విష్ణుమహల్	ఫిదా
శ్రీనివాస	గౌతమ్‌నంద

గ్రహణానంతరం తెరుచుకున్న ఆలయాలు





గ్రహణానంతరం తెరుచుకున్న వేణుగోపాల స్వామి, కల్యాణ వేంకటేశ్వర స్వామి, పరాశరేశ్వర స్వామి ఆలయాలు

కార్వేటినగరం: చంద్రగ్రహణం కారణంగా ఈనెల 7న సాయంత్రం 4.30 గంటలకు వేణుగోపాలస్వామి ఆలయాన్ని మూతవేశారు. మంగళవారం ఉదయం ఆలయాన్ని తెరిచి మహాశుద్ధి చేశారు. రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అర్చకుడు సుందర వరదాచార్యులు ఆధ్వర్యంలో సర్కార్ హారతి ఇచ్చారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వేకువజామున భక్తుల సందడి కనిపించింది. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయాధికారి నాగేశ్వరవర్మ, షరాబు రమేష్‌బాబు పాల్గొన్నారు.

నారాయణవనం: చంద్రగ్రహణం ముగిసిన తరువాత మంగళవారం వేకువజామున 4 గంటలకు మండలంలోని ఆలయాలన్నీ తెరుచుకున్నాయి. ప్రధానంగా టీటీడీ ఆలయాలైన శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి, పరాశరేశ్వరస్వామి, అగస్త్యేశ్వర స్వామి ఆలయాలను సోమవారం సాయంత్రం 4.30 గంటలకు మూసివేశారు. మంగళవారం వేకువ జామున 4 గంటలకు శుద్ధి, సంప్రోక్షణ నిర్వహించి నిత్య కైంకర్యాలు చేపట్టారు. అనంతరం స్వామివార్లకు విశేష పూజలు చేసి ఆలయ తలుపులు తెరిచి సర్వదర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఆలయాధికారి నాగరాజు, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ వీరయ్య, వేదపండితులు శ్రీధర్ భట్టాచార్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్న జగన్ : టీడీపీ

శ్రీరంగరాజపురం: రాష్ట్ర అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్న అరాచక శక్తి వైసీపీ అధినేత జగన్ అని గంగాధరనెల్లూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి హరికృష్ణ అన్నారు. మంగళవారం ఎస్ఆర్‌పురం మండలం కటికపల్లెలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగువారు గర్వించదగ్గ నేత తెలుగువారి కీర్తిని దేశ విదేశాలకు చాటి చెప్పిన నాయకుడు సీఎం చంద్రబాబు అని అలాంటి నేతను నడిరోడ్డుపై కాల్చి చంపమనడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రం రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నా నవ్యాంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమన్నారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు రుద్రప్పనాయుడు, గంగమ్మ గుడి ఉత్సవ కమిటీ ఛైర్మన్ సిద్ధయ్యశెట్టి, ఎంపీటీసీ సభ్యుడు రవి, తెలుగుయువత నాయకులు శేఖర్, జయరాంనాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు



టీకా శిబిరాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీపీ తదితరులు

ఎంఆర్ వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోండి

పుత్తూరు: ఎంఆర్ వ్యాక్సిన్‌తో తట్టు, రుబెల్లా వ్యాధులను నియంత్రించవచ్చుని పుత్తూరు ఎంపీపీ మాధవయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని గోపాలకృష్ణాపురం ఉన్నత పాఠశాలలో ఆయన ఎంఆర్ వ్యాక్సిన్ టీకా శిబిరాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు భవిష్యత్‌లో రాబోయే జబ్బులకు ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపడుతోందని తెలిపారు. ఎవరైన తప్పిపోయిన పిల్లలు ఉంటే గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వచ్చి టీకాలు వేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు దానవేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా ఆరేటమ్మ ఊరేగింపు



పుత్తూరు: పుత్తూరు పట్టణ గ్రామ దేవత అయిన ఆరేటమ్మ తిరునాళ మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారికి అంబలితో అభిషేకం చేశారు. మహిళలు పొంగళ్లు పెట్టారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. రాత్రి అమ్మవారిని విశేషంగా అలంకరించి పట్టణంలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పాండురంగయాదవ్, వైస్ ఛైర్మన్ ఓంకార ఆచారి, సభ్యులు రవివర్మ, వెంకటముని తదితరులు పాల్గొన్నారు.

పంట సంజీవిని గుంతలు వేగవంతం చేయండి: ఏపీడీ



మెదవాడ కూలీలతో మాట్లాడుతున్న ఏపీడీ ఫకీరప్ప

శ్రీరంగరాజపురం: పంట సంజీవిని పనులను వేగవంతం చేయాలని ఏపీడీ ఫకీరప్ప చెప్పారు. మంగళవారం మెదవాడ, మర్రిపల్లి, ఎస్ఆర్‌పురంలో పంట సంజీవిని పనులను పరిశీలించారు. మస్టర్‌లో కూలీల సంఖ్యను పరిశీలించారు. మండలంలో ఎంత మంది ఉపాధిహామీ కూలీలు పని చేస్తున్నారని, ఎన్ని పనులు పూర్తయ్యాయని అడిగి తెలుసుకున్నారు. అలాగే కూలీల సంఖ్య పెంచాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో లలిత, ఉపాధిహామీ సిబ్బంది సుధాకర్, కిరణ్, నౌషాద్, ఈసీ అనుషా పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై స్పందించండి
గ్రామ కమిటీలకు టీడీపీ పిలుపు

వడమాలపేట: గ్రామ కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని వడమాలపేట మండల టీడీపీ అధ్యక్షుడు అబ్బరాజు కోరారు. మండలంలో లక్ష్మమ్మకండ్రిగలో మంగళవారం గ్రామ కమిటీల సమీక్షలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మండల కమిటీ దృష్టికి తీసుకురావడమేకాకుండా అధికారులకు విన్నవించాలని చెప్పారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా నిధులు మంజూరు చేస్తోందని, దీనిపై గ్రామీణులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దామయాదవ్, మాజీ అధ్యక్షుడు ధనంజయులునాయుడు, మునికృష్ణ, సుబ్రహ్మణ్యంనాయుడు, రామస్వామి పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనిముట్లు పంపిణీ



కూలీలకు గడ్డపారలు అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల

వాల్మీకిపురం: మండలంలోని ఉపాధి కూలీలకు మంగళవారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి స్థానిక మండల పరిషX కార్యాలయంలో గడ్డపారలు, టార్పాలిX పట్టలు, ప్రథమ చికిత్స కిట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలానికి 592 గడ్డపారలు, 171టార్పాలిX పట్టలు, 213 ప్రథమ చికిత్స కిట్లు మంజూరయ్యాయన్నారు. వీటిని అర్హులైన కూలీలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితులు హరీష్‌రెడ్డి, వైసీపీ నాయకులు నీళ్ల భాస్కర్, రవి, కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎద్దు పొడిచి మహిళకు తీవ్రగాయాలు



గాయపడిన పార్వతమ్మ

మదనపల్లె అర్బన్: ఎద్దు పొడిచిన ఘటనలో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. నిమ్మనపల్లె మండలం ముష్టూరు పంచాయతీ దిగువపల్లెకు చెందిన రెడ్డెప్ప భార్య పార్వతమ్మ(45)ఇంటి వద్ద వ్యవసాయ పనులు చేస్తుండేది. ఈక్రమంలో మంగళవారం ఈమె పాడి ఆవును తోలుకుని పొలం వద్దకెళ్తుండగా, మార్గమధ్యలో ఓ ఎద్దు ఆవు వెంట బడింది. కాగా పార్వతమ్మ తన చేతిలోని కర్రతో ఎద్దును తోలేందుకు ప్రయత్నించగా అది కోపంతో దూసుకొచ్చి ఆమెను పొడిచి గాయపరిచింది. ఇందులోభాగంగా బాధితురాలు బిగ్గరగా కేకలు వేయడంతో స్థానికులు కనుగొని ఎద్దును అక్కడి నుంచి తరిమేశారు. అనంతరం గాయపడిన ఆమెను చికిత్స నిమిత్తం 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ములకలచెరువు: మండలంలోని వేపూరికోటలో ఉన్న ఎస్‌వీయూపీ ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అడవుల్లో, ఇళ్లలో సంభవించే అగ్నిప్రమాదాలు, ఆర్పే విధానంపై ప్రయోగాత్మకంగా అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం అధికారి రాజయ్య, పాఠశాల కరెస్పాండెంట్ గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దుదాం



మాట్లాడుతున్న సర్పంచX రాజేంద్రాచారి

వాల్మీకిపురం: వాల్మీకిపురం గ్రామపంచాయతీని స్వచ్ఛ పంచాయతీగా తీర్చి దిద్దేందుకు వార్డు సభ్యులు సిబ్బంది సహకరించాలని సర్పంచX రాజేంద్రాచారి కోరారు. మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. త్వరలోనే తడిచెత్త, పొడిచెత్త వేర్వేరుగా సేకరించేందుకు ప్రతి ఇంటికి రెండు ప్లాస్టిక్ బుట్టలు పంపిణీ చేస్తామన్నారు. సేకరించిన చెత్తను సంపద తయారీ యూనిట్‌కు తరలించి వర్మి కంపోస్టు ఎరువును తయారు చేస్తామన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈకార్యక్రమం విజయవంతం చేసేందుకు వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కుమార్‌రెడ్డి, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

తొమ్మిది వాహనాల సీజ్

ములకలచెరువు: మండల కేంద్రంలో మంగళవారం మదనపల్లె ఎంవీఐ రాజగోపాల్ విస్తృత దాడులు నిర్వహించారు. రికార్డులు సక్రమంగా లేని 8ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను సీజ్ చేశారు. సీజ్ చేసిన వాహనాలను స్థానిక పోలీస్‌స్టేషX లో అప్పగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భూములను పరిశీలించిన సబ్‌కలెక్టర్



వాల్మీకిపురంలో అధికారులతో చర్చిస్తున్న సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి

వాల్మీకిపురం: మండలంలోని జర్రావారిపల్లె, మంచూరు గ్రామ పంచాయతీల్లో కొంతమంది దళితులు భూమి కొనుగోలు పథకం కింద భూమి కొనివ్వాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాX నిధులతో భూములను కొనిచ్చేందుకు మంగళవారం సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి జర్రావారిపల్లె, మంచూరు గ్రామాల్లో పర్యటించి భూములను పరిశీలించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, ఆర్ఐ ఫిరోజ్‌ఖాX , సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎంఆర్ టీకాల కార్యక్రమం



కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారి సరేంద్రX

మదనపల్లె రూరల్: ఆంధ్రప్రదేశX లో పగడ్బందీగా మీజిల్స్, రూబెల్లా(ఎంఆర్) టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషX (డబ్ల్యూహెచX వో) సర్వలెX్స వైద్యాధికారి సరేంద్రX పేర్కొన్నారు. మదనపల్లె పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ఎంఆర్ టీకాల నిర్వహణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషX ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి, గోవా, లక్షదీప్ ప్రాంతాల్లో ఎంఆర్ టీకాలు కార్యక్రమం పూర్తి చేశామని, 3కోట్ల మంది పిల్లలకు ఈ టీకాలు వేయించామన్నారు. రెండో విడతలో దేశంలోని ఏడు రాష్ట్రాల్లో (ఆంధ్రప్రదేశX , తెలంగాణ) ఎంఆర్ టీకాలు వేయిస్తున్నామన్నారు. 8 నెలల నుంచి 15 లోపు పిల్లలకు ఈ టీకాలు వేయడం వలన మీజిల్స్, రూబెల్లా వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చన్నారు. 2018 నాటికి దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. అనుభవం వున్న నర్సులతోనే విద్యార్థులకు టీకాలు వేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీహెచX వో రవిచంద్రX , చైతన్యహైస్కూల్ ప్రిన్సిపాల్ ఖాదర్‌వలి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆగిన లారీని ఢీకొన్న ద్విచక్రవాహనం
ఇద్దరికి తీవ్రగాయాలు

మదనపల్లె అర్బన్: ఓ ద్విచక్రవాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన ఆగివున్న లారీని ఢీకొంది. ఈ ఘటనలో టూవీలర్‌లో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మదనపల్లె పట్టణానికి చెందిన వంశీకృష్ణ(20), అతని స్నేహితుడు వాల్మీకిపురానికి చెందిన రెడ్డిశేఖర్(21)లు సోమవారం రాత్రి ద్విచక్రవాహనంలో స్థానిక బైపాస్‌రోడ్డు నుంచి పట్టణంలోకి వస్తున్నారు. మార్గమధ్యలో నిమ్మనపల్లె రోడ్డులో వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన ఆగివున్న లారీని ఢీకొంది. ఈప్రమాదంలో వీరిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈమేరకు టూటౌX పోలీసులు కేసునమోదు చేశారు.

రైతులు మెలకువలు పాటించాలి

నిమ్మనపల్లె: వర్షాభావం కారణంగా ఎండుముఖం పడితే వ్యవసాయ అధికారుల సలహాలు వేరుశనగ రైతులు తీసుకోవాలని ఏవో నాగప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ముస్టూరు, అగ్రహారం పంచాయతీల్లో అధికారులు పంటలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ వేరుశనగ పంట ఎకరాకు 200కేజీల జిప్సంను ఖచ్చితంగా వాడాలన్నారు. అదే విధంగా రాయితీతో అందిస్తున్న సూక్ష్మపోషకాలను తీసుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా వ్యవసాయాధికారులను సంప్రదించి పంటలను కాపాడుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో వెంకటేశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహ లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు



ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న రామయ్య

తంబళ్లపల్లె: ప్రభుత్వం ఎన్టీఆర్ గృహకల్పన యోజన కింద మంజూరు చేస్తున్న పక్కా గృహాలకు అర్హులైన వారిని ఎంపిక చేయడంలో అవకతవకలు ఉన్నాయని ఏర్పాటు చేసిన గ్రామసభల్లో వినతి పత్రాలు అందాయి. మండలంలోని గంగిరెడ్డిపల్లె, దిగువపాళ్యం, గోపిదిన్నె పలు ప్రాంతాల్లో నిర్వహించిన గ్రామసభలలో అర్హులైన వారికి పక్కా గృహాలు అందలేదని వాపోయారు. గుండ్లపల్లెలో జరిగిన గ్రామసభలో పాపిరెడ్డిగారిపల్లె హరిజనకాలనీకి చెందిన మార్వారి భావన్న కుమారుడు రామయ్య ఇప్పటి వరకు 102 అర్జీలు ఇచ్చానని ఇల్లు మంజూరు చేయలేదని గ్రామసభలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. నేడు గోపిదిన్నె, రెడ్డికోట, కుక్కరాజుపల్లె, కన్నెమడుగు, మర్రిమాకులపల్లెలలో గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపీడీవో రామకృష్ణ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సమస్యలను తమ దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వీఆర్వోలు, కార్యదర్శులు పాండురంగయ్య, సిబ్బంది శైలజ, సర్పంచX లక్ష్మీనారాయణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ములకలచెరువు: మండలంలోని ఆరు గ్రామ పంచాయతీ కేంద్రాలలో మంగళవారం ఎన్టీఆర్ గృహకల్ప లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు జరిగాయి. ప్రభుత్వం ఇటీవల ఎన్టీఆర్ గృహకల్ప కింద 2670పక్కా గృహాలను మంజూరు చేసింది. ఇందులో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం కాలువపల్లె, చౌడసముద్రం, పెద్దపాళ్య, దేవళచెరువు, నాయునిచెరువుపల్లె, కదిరినాథునికోట గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో రాజగోపాల్, తహసీల్దార్ అమరేంద్రబాబు, ఈవోఆర్డీ షికూర్ అధ్యతన గ్రామసభలు జరిగాయి. ఈగ్రామసభల్లో వైస్‌ఎంపీపీ నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘ జిల్లా కార్యదర్శిగా త్యాగరాజు



ములకలచెరువు: బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా గుత్తికొండ త్యాగరాజును నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్ప, మనదపల్లె డివిజX అధ్యక్షుడు భాస్కర్‌నాయుడులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను బీసీ సంక్షేమసంఘం జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు




మార్కెట్‌యార్డు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

గుర్రంకొండ: నేరస్తులు పోలీసుల కళ్లుకప్పి తప్పించుకుపోకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో బస్టాండ్, మార్కెట్‌యార్డు, కండ్రిగ, పోలీస్‌స్టేషX , గాలివీడురోడ్డు, కలకడ, రాయచోటి మార్గాల్లో రెండురోజులుగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటి నియంత్రణ పోలీస్‌స్టేషX లో పొందుపరిచారు. బుధవారం నుంచి సీసీ కెమెరాలు వినియోగంలోకి రానున్నాయి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పట్టణంలో చోరీలు, నేరస్తుల ఆచూకీ పసిగట్టవచ్చు. కెమెరాల ఏర్పాటుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అధికారులను నియమించాలి

బి.కొత్తకోట: మండలంలోని పలు శాఖల ప్రభుత్వ కార్యాలయాల్లో బదిలీ అయిన అధికారుల స్థానంలో రెగ్యులర్ అధికారులను నియమించాలని ఎంపీపీ ఖలీల్‌అహ్మద్ కోరారు. పట్టణానికి పలు శాఖలకు సంబంధించిన రెగ్యులర్ అధికారులు లేక ఇX ఛార్జి అధికారులతో పాలన నడుస్తుందన్నారు. పంచాయతీకి గత సంవత్సర కాలంగా ఇX ఛార్జి పంచాయతీ కార్యదర్శిచే పాలన సాగిందన్నారు. అలాగే తహసీల్దార్, పశువైద్యాధికారి, నీటిపారుదలశాఖ, ఈవోపీఆర్డీ వంటి శాఖలకు ఇX ఛార్జి అధికారులతో పాలన నడుస్తుందన్నారు.ఉన్నతాధికారులు స్పందించి రెగ్యులర్ అధికారులను నియమించాలని కోరారు.

సెన్సార్‌బోర్డు సభ్యుడిగా విష్ణువర్ధX రెడ్డి



ములకలచెరువు: మండలంలోని సోంపల్లె పంచాయతీ బిల్లూరివారిపల్లెకు చెందిన వివేకానంద రెడ్డి కుమారుడు విష్ణువర్ధX రెడ్డిని సెన్సార్‌బోర్డు సభ్యుడిగా నియమిస్తూ సెన్సార్‌బోర్డు చైర్మX రాజశేఖరం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయనకు ఉత్తర్వులు అందాయి. రెండేళ్ల పాటు ఈయన సెన్సార్‌బోర్డు సభ్యులుగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యతో పేదరికం దూరం

ఏర్పేడు: విద్యతో పేదరికాన్ని దూరం చేయవచ్చని విలాగ్ నిర్మాణ్ ఫౌండేషనX వ్యవస్థాపకుడు పోలిశెట్టి నరేష్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని పల్లం ఉన్నత పాఠశాలకు మంగళవారం ఆయన రెండు బీరువాలు, వాటర్‌బాటిల్స్, మధ్యాహ్న భోజనానికి వంటపాత్రలు, విద్యార్థులకు నోటు పుస్తకాలు, టైలు, ఐడీ కార్డులు వంటివి వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచX ఎం ధనమ్మ, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, టీడీపీ నేత భక్తవత్సల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



వంటపాత్రలు అందజేస్తున్న దాత నరేష్

దుర్వాసనను భరించలేకున్నాం!

తొట్టంబేడు: మండలంలోని కనపర్తి అంగనX వాడీ కేంద్రం ముందు ఉన్న పేడదిబ్బ నుంచి వస్తున్న దుర్వాసనను భరించలేకున్నామని చిన్నారులు వాపోతున్నారు. ఈ అంగనX వాడీ కేంద్రంలో దాదాపు 29 మంది విద్యార్థులున్నారు. కేంద్రం పక్కనే ఉన్న పేడదిబ్బ నుంచి ఎప్పుడూ దుర్వాసన వస్తూనే ఉంటుంది. ఇక చిన్నపాటి వర్షం కురిసినా భరించరాని దుర్వాసన వస్తోంది. దీనికి తోడు దోమల బెడద కూడా ఎక్కువగా ఉంటోంది. అంగనX వాడీ కేంద్రం ప్రారంభం నుంచే పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకునే వారే లేరని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి పేడ దిబ్బలను తొలగించాలని వారు కోరుతున్నారు.



అంగనX వాడీ కేంద్రం ముందు ఉన్న పేడదిబ్బ

పట్టు జారితే ప్రమాదమే...!



ఆటోకు ఇరువైపులా వేలాడుతున్న ప్రయాణికులు

ఏర్పేడు:మండలంలోని కోబాక మార్గంలో ఆటోవాలాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తుండడంతో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ప్రమాదమని తెలిసినా ఆటోడ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.ఏర్పేడు నుంచి పోలీస్‌స్టేషనX మీదుగా కోబాక రోడ్డులో వెళ్లే ఆటోల్లోనే ఈ విధంగా ప్రయాణికులను నిలబడడానికి కూడా అవకాశం లేకుండా ఎక్కిస్తున్నారు. ప్రయాణీకులు ఆటోలకు రెండు వైపులా వేలాడుతూ పోలీస్‌స్టేషనX మీదుగానే వెళుతున్నా పట్టించుకున్నవారే లేరని ప్రజలు విమర్శిస్తున్నారు. ఏర్పేడు నుంచి కోబాక రోడ్డులో పాపానాయుడుపేట మీదుగా 10 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణీకులు ఇలా ప్రమాదపుటంచున ప్రయాణిస్తున్నారు.అధికారులు పరిమితికి మించి ప్రయాణీకులతో వెళుతున్న ఆటోలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రార్థనామందిర స్థలానికి క్రైస్తవుల వినతి

ఏర్పేడు: స్థానిక క్రైస్తవులకు ప్రార్థనా మందిర ఏర్పాటుకు కావాల్సిన స్థలం మంజూరు చేయాలని ఇండియనX క్రిస్టియనX వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు సుందరరాజు అధికారులను కోరారు. ఆ మేరకు మంగళవారం ఆయన మండలంలోని క్రైస్తవ పాస్టర్లతో కలిసి తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుందరరాజు మాట్లాడుతూ ఏర్పేడు మండలంలో సుమారు 5 వేల మంది క్రైస్తవులు ఉన్నారన్నారు. వీరి సౌకర్యార్థం ప్రార్థనా మందిరానికి ఏర్పేడులో స్థలాన్ని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ప్రకాశం, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న క్రైస్తవులు

డంపింగ్ యార్డ్‌లతో పారిశుధ్యం మెరుగు

వరదయ్యపాళెం: డంపింగ్ యార్డ్‌లతో పారిశుధ్యం మెరుగుపడుతుందని ఎంపీడీవో సుబ్రమణ్యంరాజు తెలిపారు. ప్రతి పంచాయతీలో డంపింగ్ యార్డును నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో మంగళవారం చిన్నపాండూరు, యానాదివెట్టు, రాచర్ల గ్రామాల్లో డంపింగ్ యార్డుల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో పాండూరు సర్పంచ్ నీలవేణి ఆదిశేసు, తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎంపీడీవో

వ్యవసాయ పనుల్లో రైతుకూలీకి గాయాలు

వరదయ్యపాళెం: మండలంలోని అంబూరు పరిసరప్రాంతాల్లో చెనక్కాయల యంత్రాల వద్ద పనులు చేస్తున్న శ్రీనివాసులు అనే కూలీ తీవ్రంగా గాయపడ్డాడు. సత్యవేడు మండలం రేపల్లివాడ పంచాయతీ నారాయణపురానికి చెందిన శ్రీనివాసులు సోమవారం వరదయ్యపాళెం మండలం అంబూరు వద్ద చెనక్కాయల యంత్రంవద్ద పనులు చేస్తుండగా అతడి కాలు యంత్రంలో చిక్కుకుని నుజ్జయ్యింది. తోటి కార్మికులు అతడిని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.



గాయపడిన శ్రీనివాసులు

కొత్తమాధవరంలో తీరిన నీటి సమస్య

కేవీబీపురం: మండంలోని కోటమంగాపురం పంచాయతీ కొత్తమాధవపురం గ్రామంలో తాగునీటి సమస్య తీరిందని గ్రామస్థులు తెలిపారు. ఏన్నో ఏళ్లగా తాగునీటి సమస్యతో తాము ఇబ్బందులు పడుతుండేవారమన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి బోరు ఏర్పాటు చేశారన్నారు. దీంతో తమకు తాగునీటి కష్టాలు తీరాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



కొత్తగా ఏర్పాటు చేసిన బోరు

ద్విచక్ర వాహనచోదకులకు హెల్మెట్ తప్పనిసరి

కేవీబీపురం: ద్విచక్రవాహనాలు నడిపేవారు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ పరశురాముడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ స్టేషనX లో ఇచ్చే ప్రమాణ పత్రాలను తీసుకుని అందులో సంతకాలు చేసి, తమ ఫోనX నెంబర్లు ఇవ్వాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి అందరూ సహకరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ వాహనాలను నడపరాదని ఆయన సూచించారు.

చురుగ్గా కలుజు పనులు

కేవీబీపురం: మండలంలో ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన నీరు-ప్రగతి పనుల్లో భాగంగా చేపడుతున్న చెరువుల మరమ్మతు పనులు చురుగ్గా సాగుతున్నాయని ఏఈ బాబు తెలిపారు. మంగళవారం ఆయన దిగువపుత్తూరు, ఎగువపుత్తూరు గ్రామాల్లో జరుగుతున్న చెరువు కలుజు పనులను పరిశీలించారు.

కార్పొరేషన్ రుణ దరఖాస్తుల పరిశీలన

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కార్పొరేషనX రుణాల కోసం వచ్చిన దరఖాస్తులను ఎంపీడీవో నరసింహమూర్తి, ఈవోపీర్డీ విజయకుమారి పరిశీలించారు. మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్లకు దాదాపు వెయ్యికి పైగా దరఖాస్తులు ఆన్‌లైన్‌లో వచ్చాయన్నారు. వీటిని జిల్లా అధికారులకు పంపి, వారి ఆదేశాల మేరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని అధికారులు చెప్పారు.

పోలి నాంచారమ్మకు ప్రత్యేక పూజలు

ఏర్పేడు: మండలంలోని కోబాక గ్రామంలో కొలువైన పోలి నాంచారమ్మకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి, విశేషంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చు కున్నారు. ఆలయ నిర్వాహకులు మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.



అర్హులందరికీ పక్కా గృహాలు

బుచ్చినాయుడుకండ్రిగ: అర్హులందరికి పక్కా గృహాలు మంజూరు చేస్తామని హౌసింగ్ డీఈ ధనంజయ్య తెలిపారు. మండలంలోని పల్లమాల, తిమ్మాభూపాలపురం గ్రామాలలో పల్స్ సర్వేపై మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 1,926 పక్కా గృహాలు మంజూరు అయినట్లు చెప్పారు. వీటిపై గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల వివరాలను సేకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి, ఈవోపీఆర్డీ విజయకుమారి, డీఈలు బాలాజి, గౌస్‌భాషా తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న ధనంజయ్య

మూడు రోజులుగా అందని పింఛన్లు

బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడుకండ్రిగ పంచాయతీలో మూడు రోజులు నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రతి నెల 1 నుంచి 10వ తేదీ లోపు పింఛన్లు పంపిణీ చేయాలని ఆదేశించింది. అయితే స్థానిక పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు సెలవుపై వెళ్ళడంతో ప్రతి రోజు కార్యాలయానికి వచ్చి కార్యదర్శి లేకపోవడంతో తిరిగి వెళుతున్నట్టు లబ్ధిదారులు వాపోతున్నారు. సకాలంలో పింఛన్లు ఇచ్చేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



కార్యదర్శి లేకపోవడంతో మూతబడ్డ కార్యాలయం

స్వయం ఉపాధితో ఆర్థిక ప్రగతి

శ్రీకాళహస్తి: స్వయం ఉపాధితో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించవచ్చని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్య నాయుడు అన్నారు. పట్టణంలోని సిటిజనXౖ వెల్ఫేర్ ఫోరం ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, బ్యూటీషియనX , ఫ్యాషనX డిజైనింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మంగళవారం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమానికి గురవయ్య నాయుడు ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ... మహిళల ఆర్థిక అభివృద్ధికి ఇలాంటి శిక్షణలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఉచిత శిక్షణ ఇస్తున్న వెల్ఫేర్ ఫోరం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు టీడీపీ మండలాధ్యక్షుడు మురళీ నాయుడు, సిటిజనXౖ వెల్ఫేర్ ఫోరం సభ్యుడు వంశీకృష్ణ యాదవ్, కృష్ణారెడ్డి, గణేష్, విశ్వనాధం, తదితరులు పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న గురవయ్యనాయుడు



చంద్రగ్రహణం అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మదనపల్లెటౌన్: చంద్రగ్రహణం సందర్భంగా పట్టణంలోని అన్ని ఆలయాల్లో మంగళవారం ఉదయం ఆలయశుద్ధి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక యోగభోగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం గణపతిపూజ, స్వస్తివాచనం, సంప్రోక్షణ, రుద్రాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేక పూలతో శోభయానంగా ఆలంకరించారు. పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

ఒత్తిడిలేని విద్యతో

సృజనాత్మకత పెరుగుదల

ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి

మదనపల్లె రూరల్: విద్యార్థులు ఒత్తిడి లేకుండా విద్యాభ్యాసం చేస్తే వారిలోని సృజనాత్మకత పెరుగుతుందని ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వలసపల్లె పంచాయతీ కృష్ణాపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆనంద లహరి అభ్యసనం(ఏఎల్‌ఏ) కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీప్రపంచంలో పిల్లలు ఎక్కువ ఒత్తిడికి లోనవుతున్నారని, అలాకాకుండా రిషి వ్యాలీ విద్యావిధానంలాగా ఏఎల్‌ఏ విద్యావిధానం బాగుంటుందన్నారు. విద్యార్థులు ఆడుతూ, పాడుతూ స్వీయఅభ్యసనం ద్వారా విద్యను నేర్చుకోవచ్చన్నారు. ఎంపీపీ సుజన మాట్లాడుతూ మదనపల్లె మండలంలో తొలిసారిగా ఈ విద్యావిధానం అమలు కావడం, దీన్ని మారుమూల గ్రామంలో ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ భాస్కర్, సర్పంచ్‌ తిరుమలయ్య, ఎంపీడీవో లక్ష్మీపతి, ఎంఈవో ప్రభాకర్‌రెడ్డి, హెచ్‌ఎం వెంకటరమణారెడ్డి, మాజీ సైనికుడు కంచర్ల శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.

రేపు నవోదయలో మాక్ పార్లమెంట్ పోటీలు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కాశయ్య

మదనపల్లె రూరల్: మదనపల్లె సమీపంలోని జవహర్ నవోదయ విద్యాలయలో గురువారం నవోదయ రాయలసీమ స్థాయిలో మాక్ పార్లమెంట్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కాశయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ హైదరాబాద్ రీజియన్‌ లోని నాలుగు నవోదయ పాఠశాలల్లో మాక్ పార్లమెంట్ పోటీలు నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగా రాయలసీమ స్థాయిలో నవోదయ విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. చట్టసభలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి కేంద్రప్రభుత్వం మానవవనరులశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎంపీ, ఎమ్మెల్యే, నవోదయ రీజియన్‌ కమిషనర్‌లు వ్యవహరిస్తారన్నారు. ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ఎంపిక చేసి పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ఎంపీలు సరసన కూర్చునే అవకాశం కల్పిస్తారన్నారు.

పాముకాటుతో మహిళకు తీవ్ర అస్వస్థత

మదనపల్లె అర్బన్: బి.కొత్తకోట మండలంలోని ముదిముడుగు గ్రామానికి చెందిన విజయ్‌కుమార్, అతని భార్య పద్మావతి(30) మంగళవారం పొలం వద్ద పనులు చేస్తుండగా ఓ పాము కాటు వేసింది. దీంతో బాధితురాలు తీవ్ర అస్వస్థతకు గురై పొలంలోనే పడిపోయింది. గమనించిన చుట్టుపక్కల రైతులు చికిత్స నిమిత్తం హుటాహుటీన 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. ఇక్కడి వైద్యులు బాధితురాలికి మెరుగైన చికిత్స అందించి వార్డుకు తరలించారు.

సినిమా గైడ్

మదనపల్లె

ఏఎస్ఆర్	:	గౌతమ్‌నంద
ఎంఎస్ఆర్	:	జబ్ హ్యారీ మెట్ సెజల్ (హిందీ)
సిద్ధార్థ	:	నక్షత్రం
మినీసిద్ధార్థ	:	వశం
శ్రీకృష్ణ	:	నిన్ను కోరి
సాయిచిత్ర	:	దర్శకుడు
రవి	:	డీజే దువ్వాడ జగన్నాథమ్
సునిల్	:	ఫిదా

కష్టకాలంలో అండగా ఉన్న వారే

నిజమైన నాయకులు

కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ చింతా మోహన్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ చింతా మోహన్

మదనపల్లెటౌన్: పార్టీ కష్టకాలంలోనూ అండగా నిలిచిన కార్యకర్తలు, నాయకులే నిజనమైన నాయకులని మాజీ ఎంపీ చింతా మోహన్ పేర్కొన్నారు. స్థానిక బెంగళూరు బస్టాండు సమీపంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మంగళవారం బూత్‌స్థాయి కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 130 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్‌పార్టీ అన్నారు. ప్లేగు, అకలి చావుల నుంచి ప్రజలను నాడు కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని నేడు బడుగు, బలహీన వర్గాలకు రక్షణ కల్పించి వారి అత్మాభిమానాన్ని నిలబెట్టేపార్టీ కూడా కాంగ్రెస్‌పార్టీనేనన్నారు. 130 సంవతర్సాల అనుభవం కలిగిన కాంగ్రెస్‌పార్టీలో పదవులు అనుభవించిన వారు పార్టీ అధికారంలో లేకపోవడంతో ఆదరించిన పార్టీని వదిలి వెళ్లిపోయారన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలబడిన మీరే భవిష్యత్ నాయకులుగా పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. అందురూ ఇక కాంగ్రెస్‌పార్టీ పని అయిపోయిందని అనుకుంటున్నారని అది వారి భ్రమ మాత్రమేనన్నారు. మతతత్వ పార్టీ బీజేపీ వాటి మిత్రపక్షాలు అవలంభిస్తున్న మైనార్టీ, దళిత వ్యతిరేక విధానాలతో వారికి సముచిత స్థానం ఒక్క కాంగ్రెస్‌పార్టీలోనే అని గుర్తిస్తున్నారని, వారంతా పార్టీకి అండగా నిలబడుతున్నారన్నారు. ఏ కార్యకర్త అధైర్య పడాల్సిన అసవరం లేదని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు ధైర్యంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పరీక్షా కాలం నడుస్తోందని, ఈ సమయంలో ఎంతో ధైర్యంగా నిలబడితే భవిష్యత్‌లో అంతా మనదేనని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో పాలక, ప్రతిపక్షాలు రెండు అబద్దాలు, మోసాలతో ప్రజలను మోసగిస్తున్నాయని ఆరోపించారు. 2014 ఎన్నికల ముందు రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు ప్రత్యేకహోదా, 2 కోట్ల మందికి ఉద్యోగాలు ఇలా ఎన్నో హామీలు గుప్పించిన బీజేపీ, టీడీపీలు ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయిందని విమర్శించారు. మరో పక్క ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్‌మోహన్ రెడ్డి వ్యవహార్‌శైలి చూస్తుంటే జాలి కలుగుతోందన్నారు. సీఎం స్థాయి వ్యక్తిని నడిరోడ్డులో కాల్చిచంపాలని మాట్లాడటం చూస్తుంటే తన నిజస్వరూపం బయటపడుతోందన్నారు. ఇటువంటి వారి వల్ల రాష్ట్ర ప్రజలకు కీడు తప్ప మంచి జరగదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, కార్తీకన్, ఆశోక్‌శ్యామరాజ్, సురేష్ బాబు, ఇనాయితుల్లా, బి.నారాయణ, వెంకట నరసింహులు, మోహన్, ఇంతియాజ్, కిరణ్, ఇనాయత్‌గౌస్, సురేంద్ర, రంగప్ప, షంషీర్, బాలమణిశేఖర్, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యార్థులకు న్యాయం చేయాలి

మదనపల్లె రూరల్: మదనపల్లె సమీపంలోని ఫార్మసీ, నర్సింగ్ కళాశాల విద్యార్థులకు న్యాయం చేయాలని ఆర్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉత్తన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రైవేటు ఫార్మసీ కళాశాలలో కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఇంత వరకూ ఉత్తీర్ణ సర్టిఫికెట్ మంజూరు చేయలేదన్నారు.

బోయకొండ ఆలయ ఛైర్మన్‌ పదవి

వాల్మీకులకు కేటాయించాలి

వీఆర్‌పీఎస్ నాయకుల డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న వీఆర్‌పీఎస్ నాయకులు

మదనపల్లె అర్బన్: చౌడేపల్లె మండలం బోయకొండ ఆలయ ఛైర్మన్‌ పదవిని వాల్మీకులకే ఇవ్వాలని వాల్మీకి రిజర్వేషన్‌ పోరాట సమితి(వీఆర్‌పీఎస్)నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆది నుంచీ ఆలయ భద్రత, పవిత్రతను కాపాడుతున్నది కేవలం వాల్మీకులేనన్నారు. ఈనేపథ్యంలో మండలంలోని కాగితి గ్రామానికి చెందిన గంపల గంగరాజు 15ఏళ్లుగా అమ్మవారికి సేవ చేస్తూ ఎలాంటి పదవి ఆశించకుండా ఉండిపోయారన్నారు. కాగా ప్రభుత్వం ఇతన్ని పక్కనబెట్టి రెండేళ్ల కిందట అదే ప్రాంతానికి చెందిన గువ్వల రామకృష్ణారెడ్డిని ఛైర్మన్‌ గా నియమించిందన్నారు.

అయితే ఆలయ భూముల ఆక్రమణ కేసులో రామకృష్ణారెడ్డికి ప్రమేయం ఉందని, ఛైర్మన్‌ పదవిని రద్దు చేస్తూ ఏప్రిల్ 13వతేదీన హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రస్తుతం రామకృష్ణారెడ్డి భార్య గువ్వల రాజేశ్వరమ్మ ఆలయ ఛైర్మన్‌ గా కొనసాగుతున్నట్లు వారు చెప్పారు. కాగా రామకృష్ణారెడ్డి, అతని అనుచరులు మరి కొందరు కలసి గంగరాజుపై అక్రమ కేసులు బనాయించి.. అతడు ఛైర్మన్‌ పదవికి అనర్హుడుగా ముద్ర వేశారని వాపోయారు. కుట్ర రాజకీయాలను తిప్పికొట్టి గంగ రాజుపై నమోదైన కేసులను ఎత్తివేసి అతనికే ఛైర్మన్‌ పదవి ఇచ్చేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు బొగ్గిటి కృష్ణమూర్తి, పొదల నరసింహులు, మునిరాజ, గోవిందు, విజయ్‌మోహన్‌, బాబు, మల్లికార్జున, ఎమ్.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె వాసవీక్లబ్‌కు

స్టార్‌క్లబ్ హోదా



వాసవీక్లబ్ ఇంటర్‌నేషనల్ అధ్యక్షుడి నుంచి అవార్డు అందుకుంటున్న మదనపల్లె క్లబ్ అధ్యక్షుడు వెంకటేష్‌బాబు

మదనపల్లెటౌన్: మదనపల్లె వాసవీక్లబ్‌కు స్టార్ క్లబ్ హోదా దక్కినట్లు వాసవీక్లబ్ అధ్యక్షుడు వెంకటేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె వాసవీక్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలకు గాను వాసవీ ఇంటర్‌నేషనల్ క్లబ్ అధ్యక్షుడు ఆదికేశవన్ చేతుల మీదుగా సోమవారం బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేసినట్లు చెప్పారు. చిత్తూరు జిల్లాలో మొదటగా స్టార్‌క్లబ్ అవార్డు మదనపల్లెకు దక్కడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తమ వంతుగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు జీఆర్ బాలాజీ, వెంకటేష్‌కుమార్, ఆర్.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం

శ్రీకాళహస్తి రూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలను దూరం చేయవచ్చని జిల్లా వైద్య అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ అరుణ సులోచన పేర్కొన్నారు. మండలంలోని బీవీపురం, కుంటిపూడి, గొల్లపల్లె, మేలచ్చూరు గ్రామాలలో మంగళవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా బీవీపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎంఓ శ్రీనివాసరావు, ఎంపీహెచ్ఈవో నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న అరుణ సులోచన

రేపు విద్యా సంస్థల బంద్

శ్రీకాళహస్తి: విద్యారంగంలో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 10వ తేదీ గురువారం చేపట్టనున్న బంద్‌ను జయప్రదం చేయాలని పలు విద్యార్థి సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఆవరణంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వసతిగృహ విద్యార్థులకు మెస్ చార్జీలు, ఉపకార వేతనాలు పెంచాలన్నారు.కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజు వసూళ్ల అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తేవాలన్న తదితర సమస్యల పరిష్కారానికి విద్యాసంస్థల బంద్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి వినోద్‌కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రవి, పీడీఎస్‌యూ కార్యదర్శి జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కార్డుల కోసం గిరిజనుల వినతి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని గాజులపెళ్ళూరు పంచాయతీ ఆదిలక్ష్మిగిరిజనకాలనీ వాసులు మంగళవారం రెవెన్యూ అధికారులకు ఆధార్ కార్డులు ఇప్పించాలని వేడుకున్నారు. తమ కాలనీలో కొంతమంది ఆధార్ కార్డులు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం నుంచి ఏ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నా ఆధార్ కార్డులు అడుగుతున్నారన్నారు.ఈ నేపథ్యంలో ఆధార్ కార్డులు లేక ఉపాధి హామీ పనులు పొందలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తమకు ఆధార్ కార్డు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు.

శ్రీకాళహస్తిలో సినిమాలు...

సాయిరాం	పిదా
బలరాం	గౌతమ్‌నందా
శ్రీనివాస	దర్శకుడు
విజయలక్ష్మి	నక్షత్రం
ఆర్.ఆర్	మాయామాల్
రామచంద్ర	దువ్వాడ జగన్నాథం

మహారాజశ్రీ శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.437/16 & 438/16
ఓ.యస్.నెం.68/2016
ఆర్.కవిత అనే కె.జి.కవిత
... మనుపుదారు/ వాది
వర్సెస్
1)సి.చిత్రా ప్రకాష్ భర్త లేట్ జ్ఞానప్రకాశం
2)కె.జి.కార్తీక్ తండ్రి లేట్ జ్ఞానప్రకాశం
ఇరువురి నివాసం: డి.నెం.18-8-3/4, మధురానగర్, తిరుపతి
... రెస్పాండెంట్/ ప్రతివాదులు
ప్రతివాదులకు హెచ్చరిక నోటీసులు
వారిపై దావాను ప్రతివాదులపై భాగపరిష్కారము కొరకు దాఖలు చేసుకొని వుంటున్నది. సదరు దావాలో పై కనిన ప్రతివాదులు కుటుంబ సొత్తులను దావా పరిష్కారం కాబడే వరకు ఏలాంటి మార్పులు కాని, సదరు కుటుంబ సొత్తులను ఎవ్వరికిని ఏలాంటి పరాధీనములు చేయరాదని కోర్టు వారు మనుపుదారులు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసియున్నారు. సదరు ఆస్తులపై ఏలాంటి లావాదేవీలు జరుపరాదని అట్లు జరిపిన యెడల నా క్లయింట్ తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని హెచ్చరించడమైనది.
వై.భాస్కర్, డి.జయసారథి,
మనుపుదారుల న్యాయవాదులు, తిరుపతి

బీసీల అభివృద్ధే టీడీపీ ధ్యేయం: ఎమ్మెల్యే బొజ్జల

శ్రీకాళహస్తి: వెనుకబడిన కులాల అభివృద్ధే టీడీపీ ధ్యేయమని ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతీ ఆడిటోరియంలో మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ రుణాలపై వివిధ కులాల వారికి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా బొజ్జల మాట్లాడుతూ...ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో బీసీ సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేశారన్నారు. ఆ కార్పొరేషన్ల ద్వారా ఆయా కులాల వారికి సబ్సిడీ రుణాలు అందిస్తోందన్నారు. ఈ రుణాలపై అవగాహన కల్పించేందుకు బీసీ కులాల వారు సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అర్హులందరూ ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బొజ్జల సుధీర్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు రుణాలు మంజూరు చేయించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు.శాప్ మాజీ చైర్మన్ పీఆర్ మోహన్ మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకర్లు కూడా ఇందుకు సహకరించాలని కోరారు. విశ్వబ్రాహ్మణ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథాచారి మాట్లాడుతూ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు గడువు విధించిందని చెప్పారు. ప్రతి కుటుంబం నెలకు కనీసం రూ.10 వేలు సంపాదించుకునే విధంగా చేయడమే సీఎం ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్‌కుమార్, కాపు, బీసీ కార్పొరేషన్ అధికారి బాబుల్‌రెడ్డి, శ్రీకాళహస్తి ఎంపీడీవో రమణప్రసాద్, బీసీ సహాయ సంక్షేమాధికారి చంద్రశేఖర్, బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రతినిధి హనుమంతరావు, టీడీపీ నేతలు ఎం.పార్థసారథి, ఆర్.మునిరాజా నాయుడు, చెంచయ్యనాయుడు,నాయీబ్రాహ్మణ సంఘం, బెస్తజన సంఘం, వడ్డెర సహకార సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జల

పురపాలక సంఘ చైర్మన్ రాధారెడ్డికి మధు పరామర్శ


రాధారెడ్డిని పరామర్శిస్తున్న మధు

శ్రీకాళహస్తి: పురపాలక సంఘ చైర్మన్ రాధారెడ్డిని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. రాధారెడ్డి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మధు మంగళవారం రాధారెడ్డి ఇంటికి వెళ్ళి ఆయనను పరామర్శించి, క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని శ్రీకాళహస్తీశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు హరి,బాలకృష్ణయ్య, శ్రీనివాసులు, జయశ్యాం పాల్గొన్నారు.

మద్యం దుకాణం ఏర్పాటుపై హైకోర్టు స్టే ఉత్తర్వులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని బలరాం థియేటర్ సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా హైకోర్టు స్టే ఉత్తర్వులను ఇచ్చినట్లు వైసీపీ నేత గోరా తెలిపారు. హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను మంగళవారం ఆయన స్థానిక మహిళలతో కలసి శ్రీకాళహస్తి ఎక్సైజ్‌శాఖ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలరాం థియేటర్ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ శాఖ అధికారులు అనుమతించారన్నారు. అక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, అక్కడి కూరగాయల మార్కెట్‌కు వచ్చే జనానికి కూడా సమస్యలు ఎదురౌతాయని హైకోర్టులో తాము పిటీషన్ దాఖలు చేశామన్నారు. తమ విన్నపాన్ని పరిశీలించిన హైకోర్టు మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా స్టే ఉత్తర్వులు ఇచ్చిందని చెప్పారు. ఈ ఉత్తర్వుల మేరకు బలరాం థియేటర్ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్‌శాఖ అధికారులకు విన్నవించారు.


హైకోర్టు ఉత్తర్వులను అందిస్తున్న బలరాం థియేటర్ ప్రాంతవాసులు

ఆలయం పక్కన సెప్టిక్‌ట్యాంకు నిర్మాణంపై కమ్మకొత్తూరులో ఉద్రిక్తత


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని కమ్మకొత్తూరు గ్రామం వద్ద ఆంజనేయస్వామి ఆలయం పక్కనే సెప్టిక్ ట్యాంకు నిర్మాణం మంగళవారం ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో తీవ్రంగా ఆగ్రహించిన గ్రామస్థులంతా నిరసనకు దిగారు.గ్రామం మొదట్లో చర్చి నిర్మాణానికి కొంతకాలం క్రితం కొందరు స్థలం కొనుగోలు చేశారు. దీనిపై గ్రామస్థులు అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తం చేశారు. గ్రామంలోకి వెళ్లే దారిలో గ్రామస్థులందరూ కలిసి ఆంజనేయస్వామి ఆలయం నిర్మించారు. వారం రోజుల క్రితం కుంభాభిషేకం కూడా నిర్వహించారు. అయితే గతంలో చర్చి కోసం స్థలం కొనుగోలు చేసిన వారు రెండు రోజుల క్రితం ఆంజనేయస్వామి ఆలయం పక్కనే లెట్రిన్ , సెప్టిక్ ట్యాంకు నిర్మించారు.చుట్టూ కంచె కూడా ఏర్పాటు చేశారు.దీంతో గ్రామస్థులు ఆగ్రహించి కంచెను తొలగించారు.సమాచారం అందుకున్న డీఎస్పీ వెంకటకిషోర్, సీఐ సుదర్శనప్రసాద్, తహసీల్దారు సుబ్రహ్మణ్యం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈలోగా ఎలాంటి వివాదాలకు పాల్పడకూడదని వారు స్థానికులకు సూచించారు.

నేడు బీఎస్ఎన్ఎల్ అవగాహన సదస్సు

శ్రీకాళహస్తి: పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సబ్‌డివిజనల్ ఇంజనీర్ రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వినియోగదారుల సమస్యలు,బీఎస్ఎన్ఎల్ సేవలపై అవగాహన కల్పిస్తామన్నారు.వినియోగదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వెంకయ్య తెలుగుజాతికే గర్వకారణం


ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నేతలు

శ్రీకాళహస్తి: భారత ఉపరాష్ట్రపతిగా ఎంపికైన వెంకయ్య నాయుడు తెలుగుజాతికే గర్వకారణమని బీజేపీ నాయకుడు కోలా ఆనంద్ అన్నారు. ఉపరాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు ఎన్నికైన నేపథ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలో అభినందన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ వెంకయ్య నాయుడు సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి ఉపరాష్ట్రపతి వరకు ఎదిగారన్నారు.అత్యున్నత స్థాయి పదవి తెలుగు వ్యక్తికి లభించడం మనందరం గర్వించదగ్గ విషయమన్నారు. శాప్ మాజీ చైర్మన్ పీఆర్ మోహన్ మాట్లాడుతూ వెంకయ్య నాయుడు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునిశేఖర్, రమేష్‌బాబు, పగడాల రాజు, సుబ్రహ్మణ్యం రెడ్డి, మనోహర్‌రెడ్డి, రాజా, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'ద్వారా పొదల తొలగింపు

వరదయ్యపాళెం: ఉపాధి హామీ పనుల్లో భాగంగా మండలంలోని కారిపాకం జడ్పీ హైస్కూల్ ఆటస్థలంలోని ముళ్ల పొదలను మంగళవారం తొలగించారు. ఇందుకు ఉపాధి నిధులు రూ.40 వేలు వెచ్చించినట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం రాజు తెలిపారు.

శివారుప్రాంతాల్లో 'మందు'బాబుల బెడద


శివారుప్రాంతంలో రోడ్డు పక్కనే తిష్టవేసిన మందుబాబులు

శ్రీకాళహస్తి అర్బన్: శ్రీకాళహస్తి పట్టణంలోని పలు శివారుప్రాంతాల్లో మందుబాబుల బెడద అధికంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో రోడ్ల పక్కనే రాత్రింబవళ్ళు అనే తేడా లేకుండా మందుబాబులు బహిరంగంగా మద్యం సేవిస్తున్నారు. దీంతో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందుబాబులు శ్రుతిమించి ప్రవర్తిస్తూ శివారు ప్రాంతాల్లో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు.కొందరు విద్యార్థులు ఆకతాయిలతో చేరి కళాశాలలకు డుమ్మాకొట్టి, శివారుల్లో కాలక్షేపం చేస్తున్నారు. జనచైతన్యనగర్, రాజీవ్‌నగర్, చిలకావారికండ్రిగ తదితర ప్రాంతాల్లో ఈ బెడద ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. రాత్రైతే కంటి మీద కునుకు లేకుండా పోతోందన్నారు.ఉన్నతాధికారులు మందుబాబులు, ఆకతాయిల ఆటలు కట్టించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

'రూబెల్లా'ను సద్వినియోగం చేసుకోండి

బుచ్చినాయుడుకండ్రిగ: రూబెల్లా వ్యాక్సిన్ ను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్ సీ వైద్యుడు శేఖర్‌బాబు తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఆయన రూబెల్లా టీకాలను వేశారు.

SHREE Institute of Technical Education
www.site.edu.in
(Approved by AICTE & Affiliated to JNTU-A)
Krishnapuram (V), Tirupati - Srikalahasti Highway, Renigunta (M), TIRUPATI
B.Tech E-CET Spot Admissions 2017-18
Interested candidates may attend the spot admissions at the college campus on or before 14.08.2017 (Monday) with all Original Certificates and required fee for the few vacant seats in CIVIL, MECH, ECE, EEE, and CSE Branches.
Admissions will be made according to the guidelines of A.P. State Council of Higher Education. For further details please visit our website. - PRINCIPAL
Ph: 9440070333, 8498819396 Counseling Code: SHRE

ఈద్గా, కబరస్థాన్లకు నూతన కమిటీ

కలికిరి: కలికిరిలోని ఈద్గా, కబరస్థాన్ల నిర్వహణకు నూతన కమిటీని జామియా మసీదు ముతవల్లీ షాయర్, వేంపల్లె అబ్దుల్‌ఖాదర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా మాసుం రఫీ, ప్రధాన కార్యదర్శిగా ముస్తాఫా హజరత్, సంయుక్త కోశాధికారులుగా న్యామతుల్లా, ఖాదర్‌వల్లీ, కార్యవర్గ సభ్యులుగా హాజీఅల్లాబక్షు, హబీబ్, రహంతుల్లా, మస్తాన్, అన్సర్, ఇనయతుల్లా, హనీఫ్, సాహెబ్‌పీర్, ఖాదర్‌వల్లీ ఎన్నికయ్యారు. ముతవల్లీలు ఖాదర్‌బాషా, అబ్దుల్ ఖాదర్, ముస్తాఫా, ఖాదర్‌హుస్సేన్, వలీవుల్లా అబ్దుల్‌ఖాదర్ గౌరవ సలహాదారులుగా వ్యవహరించనున్నారు.

కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం



పంచాయతీ కార్మికులకు సమదుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచు హుమయూన్

పీలేరు: పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు సర్పంచు ఏఎస్ హుమయూన్ అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో 96మంది కార్మికులకు యూనిఫాం, సబ్బులు, నూనెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో మౌలిక వసతుల కల్పన, నిర్వహణలో కార్మికుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. కార్మికులు విధి నిర్వహణలో అంకిత భావంతో వ్యవహరించాలని, కార్మికులు చక్కగా పని చేసినప్పుడే పంచాయతీల్లో సమస్యలు లేకుండా పరిపాలన సాఫీగా సాగుతుందన్నారు. కార్మికుల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి వరప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనానికి బియ్యం వితరణ



పాఠశాలకు బియ్యం అందజేస్తున్న దాతలు

కలకడ: మండలంలోని కత్తివారిపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి పలువురు గ్రామస్తులు బియ్యంను వితరణగా అందజేశారు. సివిల్ సప్లయీస్ గోడౌన్ నుంచి పాఠశాలకు బియ్యం తక్కువగా సరఫరా అవుతున్నాయని తెలుసుకున్న గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కుమార్‌రెడ్డి 150కిలోల బియ్యాన్ని విరాళంగా హెచ్‌ఎం శ్రీనివాసరావుకు పాఠశాల వద్ద అందజేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి



కల్లూరులో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న ఈవోపీఆర్‌ఆర్‌డీ రాజేశ్వరి

కల్లూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పులిచెర్ల ఈవోపీఆర్‌ఆర్‌డీ రాజేశ్వరి అన్నారు. మంగళవారం పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా కల్లూరు పంచాయతీలో చేపట్టిన పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పరిశుభ్రత కోసం డంపింగ్‌యార్డు నిర్మాణాన్ని చేపడుతున్నామని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చూడాలని, పారిశుధ్య నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈమె వెంట సర్పంచు షబానా, కార్యదర్శి రెడ్డప్ప ఆచారి ఉన్నారు.

వర్మీకంపోస్టు ఎరువులను సద్వినియోగం చేసుకోండి

కేవీపల్లె: ప్రభుత్వం చెత్తసేకరణ కేంద్రాల ద్వారా తయారుచేసే వర్మీకంపోస్టు ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్పీ షణ్ముగరావు అన్నారు. మంగళవారం కేవీపల్లె మండలంలో ఏర్పాటుచేసిన వర్మీకంపోస్టు యూనిట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీలోని చెత్తను సేకరించి వర్మీకంపోస్టు ఎరువుగా తయారు చేసేందుకు నేటినుంచి శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. పంచాయతీ, ఉపాధిహామీ పథకం ద్వారా యూనిట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ తయారయ్యే ఎరువులను రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. తద్వారా పంచాయతీలో పారిశుధ్యం మెరగుపడడంతోపాటు రైతులకు చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో రామచంద్ర మాట్లాడుతూ కేవీపల్లె పంచాయతీలో చెత్తసేకరించి వర్మీకంపోస్టు యూనిట్‌కు తరలించేందుకు ఐదుగురు కార్మికులు కావాలన్నారు. ఆసక్తి కలిగినవారు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. కార్మికులకు రోజుకు రూ.200 చొప్పున ఉపాదిహామీ ద్వారా అందివవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచు కృష్ణయ్య, కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.



వర్మీ కంపోస్టు యూనిట్లను పరిశీలిస్తున్న అధికారులు

అర్హులందరికీ పక్కాగృహాలు

పీలేరు/రొంపిచెర్ల/కలకడ: గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీడీవో వసుంధర అన్నారు. మంగళవారం పీలేరు మండలం మేళ్లచెరువు, తలపుల, రేగళ్లలో పక్కాగృహాల లబ్ధిదారుల గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహించారు. ప్రజాసాధికార సర్వేలో గుర్తించిన ఇళ్లు లేని వారి వివరాలను చదివి వినిపించారు. అర్హులను ఎంపిక చేశారు. హౌసింగ్ ఏఈ మూర్తి, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు. ● రొంపిచెర్ల మండలం రొంపిచెర్ల, బొమ్మయ్యగారిపల్లె పంచాయతీల్లో హౌసింగ్‌శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో ఉమాలక్ష్మి, తహసీల్దార్ వెంకటకృష్ణుడు మాట్లాడుతూ మండలంలో 200మందికి పక్కాగృహాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఉయ్యాల రమణ, ఎంపీటీసీ ఇబ్రహీమ్‌ఖాన్, సర్పంచులు చల్లా సుప్రియారెడ్డి, సిరాజ్‌వున్నీసా, హౌసింగ్ ఏఈ వరదరాజులు, పంచాయతీ కార్యదర్శులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ● కలకడ మండలం ఎనుగొండపాళెం పంచాయతీ ఎగువపాళెం, కదిరాయచెరువులో గ్రామసభలు నిర్వహించి పక్కా గృహాల కోసం లబ్ధిదారులను గుర్తించారు. ఏఈ సుబ్రహ్మణ్యంనాయుడు, ఈసీ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



రేగళ్లలో మాట్లాడుతున్న ఎంపీడీవో వసుంధర

ప్రతి కూలీకి వందరోజుల పనికల్పించాలి

కల్లూరు/భాకరాపేట: ఉపాధిహామీ పథకంలో ప్రతి కూలీకి వంద రోజుల పని కల్పించాలని ఏపీవో సుజాత అన్నారు. మంగళవారం పులిచెర్ల మండలం పోశంవారిపల్లెలో ఉపాధిహామీ పథకం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతికూలీ ఆధార్ అనుసంధానం, బ్యాంకు ఖాతాతో లింకేజీ చేయాలని సూచించారు. పనుల కల్పనలో సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఈసీ రెడ్డప్ప, టీఏలు మహేంద్ర, పాపయ్య, ఎఫ్‌ఏ సుజాత పాల్గొన్నారు. ● చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట, చిట్టేచెర్ల, దేవరకొండ, దిగవూరు, నెల్లుట్లవారిపల్లె, ఎగవూరు, రంగన్నగారిగడ్డల పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఏపీవో బాల, ఏపీఎం రాధమ్మ మాట్లాడుతూ కూలీలు బ్యాంకు ఖాతాకు ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలని, మామిడి మొక్కల అనుమతులు పొందిన రైతులు వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. సర్పంచులు దేవప్రసాద్, రమేష్, నాగమ్మ, ఈశ్వరమ్మ, సావిత్రమ్మ, రెడ్డమ్మ, ఆర్‌వీ రమణారెడ్డి పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఏపీవో బాల

ఉన్మాదిలా ప్రవర్తిస్తున్న జగన్



మహల్‌లో మాట్లాడుతున్న ఇక్బాల్‌అహ్మద్‌ఖాన్

కలికిరి: ప్రతిపక్ష నేత జగన్ ఉన్మాదిలా ప్రవర్తిస్తున్నారని పీలేరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్‌ఖాన్ విమర్శించారు. మంగళవారం మహల్‌లో ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ కుటుంబం నుంచి వచ్చిన ప్రతిపక్ష నేత విధానాల్ని మార్చుకోలేదన్నారు. అనుక్షణం ప్రజాసేవ కోసం పరితపించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వైసీపీ ఎమ్మెల్యే రోజా మంత్రి అఖిలప్రియ వస్త్రధారణపై విమర్శలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. సమావేశంలో నాయకులు శ్రీరాం, నాయకులు పాలగంగయ్య, మురళి, అన్నయ్య, కరీముల్లా, సద్దామ్‌హుస్సేన్ పాల్గొన్నారు.

దాడి ఘటనలో ఆరుగురిపై కేసు

కలకడ: భర్తపై దాడి చేసి గాయపరిచిన భార్యతో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు కలకడ పోలీస్‌స్టేషన్ హెచ్‌ఎస్‌వో రాజేంద్రన్ తెలిపారు. ఆయన కథనం మేరకు... మండలంలోని ఎల్లమగుడిబండకు చెందిన చిన్నరెడ్డప్ప కుమార్తె రాజేశ్వరికి కోన దళితవాడకు చెందిన సహదేవతో 15 సంవత్సరాల క్రితం వివాహమైంది. గత 14 సంవత్సరాలుగా సహదేవ భార్య రాజేశ్వరితో కలిసి రాయచోటిలో నివాసం ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో రాజేశ్వరి రాయచోటికి చెందిన రాఘవతో వివాహేతర సంబంధం ఏర్పచుకుంది. విషయం తెలుసుకున్న సహదేవ భార్యతో గొడవపడి స్వగ్రామానికి వెళ్లాడు. ఈ నెల 3న సహదేవ కలకడకు వచ్చి స్వగ్రామానికి వెళుతుండగా ఎల్లమగుడిబండ సమీపంలోని తాటితోపు వద్ద ఆయనపై భార్య రాజేశ్వరితో పాటు రాఘవ, రామ్మూర్తి, రెడ్డిశేఖర్, వెంకటేష్, నాగసుబ్బయ్య దాడి చేసి గాయపర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌ఎస్‌వో తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం



కలికిరి: ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి కాపర్‌వైరును చోరీ చేసిన సంఘటన మండలంలో జరిగింది. మహల్‌కు చెందిన ఎస్. మహమ్మద్‌అలీ గుంటి వీరన్నపల్లె వద్ద ఉన్న తన భూమిలో రెండు వారాల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించుకున్నాడు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ సరఫరాను ఆపి ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి కాపర్ వైరును చోరీ చేశారు. దీని విలువ రూ.20వేలు ఉంటుందని రైతు తెలిపారు.

ప్రాణాంతక వ్యాధుల నివారణకే ఎమ్మార్ టీకా



విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు వేస్తున్న వైద్యాధికారి రమేష్‌రెడ్డి

కల్లూరు/రొంపిచెర్ల: ఎమ్మార్ టీకాతో ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని కల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, తీసుకోవాల్సిన పౌష్టికాహారం, అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం తాతయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ● ఎమ్మార్ టీకా పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని రొంపిచెర్ల వైద్యాధికారి రాజ అన్నారు. మంగళవారం కేజీబీవీ, ఉర్దూ పాఠశాలలో ఎమ్మార్ టీకాను వేశారు. విద్యార్థులకు ఆరోగ్య రక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈ మహమ్మద్‌రఫీ, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు కల్లూరులో గ్రామసభ

కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ రహంతుల్లా తెలిపారు. గ్రామసభలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రజలు పాల్గొని తమ భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

సినిమా గైడ్

షుకూర్	ఫిదా
ఎస్వీ మహల్	నక్షత్రం
ఎస్వీ డీలక్స్	దర్శకుడు
అజంతా	గౌతమ్‌నంద

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్



విజయపురం: మండలంలోని కేవీశ్రీరామాపురం కుశస్థలి నదిలో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి సమయంలో ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం ఎస్ఐ ప్రసాద్‌రావు సీజ్ చేశారు. రాత్రి వేళలో ఇసుకను తరలిస్తున్న కేవీశ్రీరామాపురానికి చెందిన మధు, స్టాలిన్‌పై కేసు నమోదు చేశారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

చిన్నారుల పాదాలకు ఎంత కష్టమో!

కంకర తేలిన రోడ్డుపై నడవడానికి ఇబ్బంది పడుతున్న మదనంబేడు ఉన్నత పాఠశాల విద్యార్థులు

సత్యవేడు: అన్నెపున్నెం ఎరుగని చిన్నారులు రోజూ కిలోమీటరు మేరకు నరక దారిలో పాఠశాలకు చేరుకుంటున్నారు. సూమారు కిలోమీటరుపైగా కంకర తేలిన రోడ్డుపై నడవలేక ధర్నా చేసినా పట్టించుకోవడం లేదని మదనంబేడు ఉన్నత పాఠశాల విద్యార్థులు వాపోతున్నారు. సత్యవేడు మండల పరిధిలోని మదనంబేడు ఉన్నత పాఠశాలను ఐదేళ్ల క్రితం గ్రామానికి దూరంగా సువిశాల ప్రాంగణంలో నిర్మించారు. ప్రభుత్వం నుంచి సరైన సమయంలో బిల్లులు అందకున్నా అప్పటి సర్పంచ్ యతిరాజులు నాయుడు తన సొంత నిధులు కొంత వెచ్చించి మరి భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. అయితే నిధుల లేమితో ప్రహరీ, పాఠశాలకు చేరుకునే రోడ్డు నిర్మాణం చేపట్ట లేకపోయారు. కంకరతోలి తాత్కాలికంగా రోడ్డు నిర్మించారు. ప్రస్తుతం రోడ్డు కంకర తేలి నడవడానికి ఇబ్బందిగా మారింది. తమ పాఠశాల వెళ్లేందుకు సిమెంటు రోడ్డు వేయాలని విద్యార్థులు పలుమార్లు రోడ్కెక్కారు. ఈ ఏడాది మార్చిలో కూడా ధర్నా చేశారు. అప్పుడు పోలీసులు వచ్చి సర్ది చెబుతున్నారు. అయితే అదే దారిలో తిరిగే అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం తమ సమస్యను పట్టించుకోవడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.



దుస్థితిలో ఉన్న పాఠశాలకు వెళ్లే రోడ్డు

సామాజిక తనిఖీలు నిష్పక్షపాతంగా జరగాలి: ఎంపీపీ

సత్యవేడు: ప్రభుత్వం సంక్షేమ పథకాలపై వెచ్చించే నిధులు దారి మళ్లకుండా ఉండేందుకే ఏటా సామాజిక తనిఖీ చేస్తున్నామని ఎంపీపీ మస్తాన్ చెప్పారు. సత్యవేడు మండల పరిధిలో 2016 ఏప్రిల్ నుంచి 2017జూన్ వరకు జరిగిన ఉపాధి పనులు, వాటి కోసం వెచ్చించిన నిధులపై సామాజిక తనిఖీ జరుపుతామని ఆయన చెప్పారు. స్టేట్ రిసోర్స్‌పర్సన్ దుర్గమ్మ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ 11మంది డీఆర్పీల ఆధ్వర్యంలో గ్రామాల్లో తనిఖీ జరుగుతుందన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా నిష్పక్షపాతంగా తనిఖీ నిర్వహించాలన్నారు. తనిఖీ జరిగిన తర్వాత సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులను సమన్వయ పరుచుకు గ్రామసభ ఏర్పాటు చేసి వెల్లడైన విషయాలను బహిరంగంగా చర్చించాలన్నారు. అక్కడ అభ్యంతరాలను మాత్రమే మండల కేంద్రంలో జరిగే సభ దృష్టికి తసుకురావాలన్నారు. స్టేట్ రిసోర్స్‌పర్సన్ దుర్గమ్మ మాట్లాడుతూ ఉపాధి, పంచాయతీరాజ్ శాఖలు సంయుక్తంగా చేపట్టిన పనులు, సామాజిక పింఛన్లు, వెలుగు ద్వారా అందుతున్న అభయహస్తం, విద్యార్థుల ఉపకారవేతనాలపై తనిఖీలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఉపాధి పథకం కింద ఇప్పటి వరకు రూ.4.77కోట్ల వెచ్చించి ఉన్నారని దీనిపై పూర్తిస్థాయిలో తనిఖీలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞానేశ్వర్, ఉపాధిహామీ ఏపీవో భాస్కరయ్య, ఉపాధి సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మస్తాన్

గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి

విజయపురం: నియోజకవర్గంలో జరిగే గ్రామసభను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ డీఈ సాంబశివరావు తెలిపారు. వారం రోజులు పాటు గ్రామాలలో సభలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సభల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి నిజమైన అర్హులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. గృహం లేని ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించాలనేది ప్రభుత్వం ఆశయమన్నారు. ప్రభుత్వ ఆశయం నెరవేరడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆలపాకంలో గ్రామసభ నిర్వహించారు. అర్హుల జాబితాను తయారు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దమయంతి, విజయపురం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ శివలింగం, గృహనిర్మాణ శాఖ ఏఈ బాలాజీ, సిబ్బంది సహ టీడీపీ నాయకుడు రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు.



ఆలపాకంలో గ్రామస్తులతో సమావేశమైన గృహనిర్మాణ శాఖ అధికారులు

వ్యవసాయాధికారుల సూచనలతో అధిక దిగుబడి

వెదురుకుప్పం: వేరుశనగ సాగులో వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తే అధిక దిగుబడికి అవకాశం ఉందని చిత్తూరు రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి ఎన్.మాధవి చెప్పారు. మంగళవారం మండలంలోని మాంబేడు, కొంగిపల్లెల్లో జరిగిన సమావేశాల్లో ఆమె పలు సూచనలు చేశారు. సమగ్ర సస్యరక్షణ, పోషక యాజమాన్య పద్ధతులతో దిగుబడి పెంచవచ్చన్నారు. జిప్సం వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను విశదీకరించారు చిత్తూరు రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారిణి జి.పద్మజ, వెదురుకుప్పం ఏవో సి.వి జయభాస్కర్, బీటీఎం ఎన్.గిరిధర్‌రెడ్డి, ఎంపీఈవో వై.నిత్యాదేవి పాల్గొన్నారు.

బోరు విషయమై ఇరు వర్గాల మధ్య ఘర్షణ

నాగలాపురం: నాగలాపురం మండలంలోని కారణి గ్రామంలో బోరు విషయమై రెండు వర్గాలు ఘర్షణ పడ్డాయి. కారణి గ్రామానికి చెందిన సర్పంచ్ కృష్ణయ్య, ఆయన కుమారుడు దయానిధి తమ భూమిలో బోరు వేయడానికి ప్రయత్నించాడు. సమీప పొలాలకు చెందిన రూపేష్ తమ బోరును అడ్డుకున్నారు. దీనిపై దయానిధి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా ఆమె స్థలాన్ని పరిశీలించారు. అలాగే బోరు విషయమై దయానిధి హైకోర్టును ఆశ్రయించి ఉన్నాయి. బోరు వేసుకోవడానికి కోర్టు ఉత్తర్యులు ఇచ్చింది. వాటిని తహసీల్దార్‌కు చూపగా బోరు వేసుకోవడానికి అనుమతి ఇచ్చారు. ఈ మేరకు క్రిష్ణయ్య, దయానిధి బోరు వేయడానికి కూలీలను తీసుకెళ్లారు. ఆ సమయంలో రూపేష్, సత్య, బాబురెడ్డి, అరవిందన్, బద్రి వారిని అడ్డుకున్నారు. అంతేకాకుండా బోరు వాహనం రాకుండా పొలాల చుట్టూ ముళ్లకంప వేశారు. దీంతో ఇరువర్గాల నడుమ ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో దయానిధి భార్య అనురాధ సొమ్మసిల్లి పడిపోయింది. వెంటనే కుటుంబీకులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా వారు అనురాధను సత్యవేడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీనిపై రెండు వర్గాల వారు పోలీసులను ఆశ్రయించారు. ఎస్ఐ మునిస్వామి బోరు వేయనున్న ప్రాంతాన్ని పరిశీలించారు. బోరు వేసుకోవడం వల్ల సమీప బోర్లను ఎటువంటి నష్టం జరగదన్నారు. ఇరువర్గాలతో చర్చిస్తానని చెప్పారు.

పల్లికొండేశ్వర ఆలయ కార్యాలయంలో రిటైర్డ్ ఈవో!



నాగలాపురం: సురుటుపల్లి పళ్లికొండేశ్వరాలయ కార్యాలయానికి మాజీ ఈవో వెంకటముని వచ్చి పోతుండడం చర్చనీయాంశ మవుతోంది. వెంకటముని పదవీ విరమణ పొంది సుమారు రెండు నెలలు కావస్తోంది. ఆయన స్థానంలో ఇన్‌చార్జి ఈవోగా మునిశేఖర్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అయితే మునిశేఖర్‌రెడ్డి సురుటుపల్లితో పా టూ మరో మూడు ఆలయాలకు ఈవోగా ఉండడంతో రెండు మూడు రోజులకు ఓ సా రి ఆలయానికి వస్తుంటారు. ఈవో ఆలయంలో లేనప్పుడు మాజీ ఈవో వెంకటముని అప్పుడప్పుడు ఆలయ కార్యాలయానికి వచ్చి బీరువాలోని పలు రికార్డులను పరిశీలించి వాటిలోని వివరాలను తమ రికార్డుల్లో నమోదు చేసుకుంటున్నారు. రిటైరయ్యాక కార్యాలయానికి వచ్చి రికార్డులు చూసుకోవడమేమిటని పలువురు ఆశ్చర్యపోతున్నారు.

చంద్ర గ్రహణానంతరం యథావిధిగా పూజలు



గ్రహణం తరువాత తెరిచి ఉన్న వేదనారాయణస్వామి ఆలయం

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వరాలయం, నాగలాపురం వేదనారాయణ స్వామి ఆలయాలను చంద్ర గ్రహణానంతరం మంగళవారం ఉదయం 6 గంటలకు తెరిచారు. సోమవారం చంద్ర గ్రహణం సందర్భంగా సాయంత్రం 4.30 గంటలకు మూసివేసిన ఈ ఆలయాలను మంగళవారం తెరిచి ఆలయ శుద్ధి చేసి, స్వస్తి పుణ్యాహవాచనం నిర్వహించారు. అనంతరం ఆలయంలోని మూలవర్లకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

అర్హులందరికీ పక్కా గృహాలు

పిచ్చాటూరు: అర్హులందరికీ పక్కా గృహాలు అందిస్తామని ఎంపీడీవో ఉషా సుందరి తెలిపారు. మంగళవారం మండలంలోని మడియూరు, రామగిరి పంచాయతీల్లో పర్యటించి లబ్ధిదారులను గుర్తించారు.మడియూరులో ఏడుగురిని అనర్హులుగా గుర్తించారు. ఎన్టీఆర్ పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు చేపట్టకుంటే జాబితా నుంచి తొలగిస్తామన్నారు. ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరికి బిల్లులు చెల్లిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వళ్లియమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేశమ్మ దేవాలయంలో ఘనంగా ఆడి పూజలు



సంతాన లక్ష్మిగా దేశమ్మ దర్శనం

నగరి: నగరి దేశమ్మ దేవాలయంలో ఆడి మంగళవారం ఘనంగా పూజలు జరిగాయి. నగరి, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. మూలస్థానంలోని అమ్మవారిని చందనంతో అలంకరించారు. అన్నదానం జరిగింది. దేశమ్మ ఉత్సవమూర్తిని సంతాన లక్ష్మిగా అలంకరించారు. ఆలయ ఈవో మునికృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తల్లిపాల వారోత్సవాలు



నగరిలో జరిగిన ర్యాలీ

నగరి: నగరిలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవ ర్యాలీ జరిగింది. ఐసీడీఎస్ కార్యాలయం నుంచి బజారు రోడ్డు టవర్‌క్లాక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఎంపీపీ మీర తెలిపారు. ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో శారద, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పైలెట్ ప్రాజెక్టు పరిశీలన

విజయపురం: మండలంలోని ఇళ్లత్తూరులో రాజీవ్ టెక్నాలజీ పైలెట్ ప్రాజెక్టును ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ దామోదరనాయుడు మంగళవారం పరిశీలించారు. జంబాడ, కోసలనగరం ప్రాంతాలలో లీకేజీలకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పంచాయతీకి తాగునీటి సమస్య లేకుండా సరఫరా చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

శికారీలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

సత్యవేడు: వరదయ్యపాళెం మండల పరిధిలోని చిన్నపాండురులో శికారీలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి వజ్రవేలు డిమాండ్ చేశారు. వరదయ్యపాళెం మండల పరిధిలోని శ్రోత్రియ భూములు రెవెన్యూ రికార్డుల్లో నక్కలమిట్టగా(నక్కలదిన్నె) నమోదై ఉందన్నారు. ఆ భూముల్లో శికారీలు జీవనం సాగించేవారన్నారు. అయితే ఆ భూములను ఆక్రమించుకున్నారు. వారం రోజుల క్రితం శికారీలు ఆ భూముల్లో గుడిసెలు వేసుకుంటుండగా భూస్వాములు వారిపై దాడులకు దిగారన్నారు. శికారీలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు.

పంట సంజీవిని పనులు పూర్తి చేయండి

సోమల: పంట సంజీవిని కుంటల పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం సోమల మండలం పెద్దఉప్పరపల్లెలో గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనులకు సంబంధించి ప్రణాళికలు సిద్ధంచేసి కూలీలకు అవసరమైన పనులు కల్పించడం జరుగుతుందన్నారు. పంటసంజీవిని పనులు చేయడం ద్వారా భూగర్భజలాలు పెరిగి ఎక్కడినీటిని అక్కడే భూమిలో ఇంకించడం రైతులకు లాభదాయకమన్నారు. సమావేశంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు యదుశేఖర్‌నాయుడు, వైస్ ఎంపీపీ ఉమాపతినాయుడు, ఏపీవో షౌకత్, క్షేత్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి



ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సోమశేఖర్

రామసముద్రం/పుంగనూరు రూరల్: ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఎస్ఐ సోమశేఖర్ సూచించారు. మంగళవారం రామసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు వేగంగా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని, ప్రతి విద్యార్థి లైసెన్స్‌ను తీసుకున్న తరువాత వాహనాలు నడపాలన్నారు. తల్లిదండ్రులు ఉన్నతాశయంతో పిల్లలను చదువులకు పంపుతారని, విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలుకాకుండా క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. అనంతరం ట్రాఫిక్ నింబంధనలపై విద్యార్థులకు వ్యాసరక్షణ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ● యువత అతి వేగంగా వాహనాలు నడపడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని పుంగనూరు ఎస్ఐ హరిప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీనివాస డిగ్రీ కళాశాలలో మైనర్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అతివేగంగా వాహనాలు నడపరాదని, లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగినా ప్రాణాపాయం ఉండదన్నారు. మద్యం తాగి వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. సమావేశంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కా గృహాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటసిద్దయ్య

రామసముద్రం: అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పక్కా గృహం మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో వెంకటసిద్దయ్య పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ ఏఈ సుబ్బరాయుడుతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో సాధికారిక సర్వే నిర్వహించామన్నారు. ఇళ్లు లేని 1954 కుటుంబాల జాబితా సిద్ధంచేసి సర్పంచ్, ఎంపీటీసీ, కార్యదర్శి, జన్మభూమి కమిటీ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు. త్వరలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. సమావేశంలో ఏపీవో శ్రీనివాసులు, కార్యదర్శి జనార్ధన పాల్గొన్నారు.

భూగర్భజలాలు పెంపొందించడానికి కృషి చేయండి



కూలీలకు కిట్లు పంపిణీ చేస్తున్న డ్వామా పీడీ కూర్మనాథ్

చౌడేపల్లె: భూగర్భజలాలు పెంపొందించడానికి కృషి చేయాలని డ్వామా పీడీ కూర్మనాథ్ అన్నారు. మంగళవారం ఆయన చౌడేపల్లె మండలం కాటిపేరిలోని సీఎల్‌డీపీ బ్లాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి సిబ్బందితో ఆయన మాట్లాడుతూ వ్యక్తి గత మరుగుదొడ్లు, పంట సంజీవిని కుంటలు, పండ్ల తోటల పెంపకం పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఉపాధి కూలీలకు ప్రథమ చికిత్స కిట్లు, టార్పాలిన్ పట్టలను పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకరయ్య సమావేశం ఏర్పాటు చేసి ఉపాధి పనులు వేగవంతం చేయాలని, ప్రతి పంచాయతీలోనూ వంద మంది కూలీలకు తగ్గకుండా కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ నందకుమార్, ఏపీవో శివశంకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యా బోధనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు



ఉపాధ్యాయులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కమిషనర్ వర్మ

పుంగనూరు: విద్యాబోధనలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ కెవిఎల్.వర్మ హెచ్చరించారు. మంగళవారం స్థానిక కొత్తయిండ్లు మున్సిపల్ పాఠశాలలో జరిగిన మున్సిపల్ పాఠశాల ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో బాటు క్రమశిక్షణ, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నడవడిక నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పిల్లల తల్లిదండ్రులు మనపై నమ్మకంతో పిల్లలను పాఠశాలకు పంపితే వారు చెడుకు అలవాటు పడకుండా జాగ్రత్తపడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఉందన్నారు. పిల్లలకు ఇష్టమైన, సులభమైన పద్ధతిలో బోధించడం వల్ల విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహిస్తారని అన్నారు. అనంతరం విద్యాబోధనకు ప్రభుత్వం మంజూరు చేసిన పాఠ్యపుస్తకాలను ఆయన ఉపాధ్యాయులకు అందజేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆవుల అమరేంద్ర, కౌన్సిలర్లు శోభారాణి, ప్రకాశ్, కుమార్‌రాజా, మేనేజర్ వెంకట్రామయ్య, హెచ్ఎంలు సుబ్రహ్మణ్యంరెడ్డి, మాధురి, భారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి



కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు

పుంగనూరు రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు అన్నారు. మంగళవారం మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్‌శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 114 అంగన్‌వాడీ కేంద్రాలుండగా 57 కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లో నడుస్తున్నాయని, మిగిలిన కేంద్రాలు ప్రైవేటు భవనాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటిలో 17 అంగన్‌వాడీ కేంద్రాలకు మరుగుదొడ్డి, తాగునీటి సౌకర్యం ఉందన్నారు. మిగిలిన కేంద్రాలకు ఈనెల 15వ తేదీలోపు తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మండలంలోని బోడేవారిపల్లె, బండ్లపల్లె పంచాయతీల్లోని గ్రామాలను ఈనెల 15లోపు స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మండలంలోని 22 పంచాయతీలను రెండు నెలల లోపు స్వచ్ఛ పంచాయతీలుగా తీర్చిదిద్దుతామన్నారు. సమావేశంలో కార్యదర్శులు హరిత, సరస్వతమ్మ, నరసింహులు, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మ ఆలయ పాలక మండలిని రద్దు చేయండి



మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

చిత్తూరు క్రైం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయ పాలక మండలిని రద్దుచేసి నూతన పాలక మండలిని ఏర్పాటు చేయాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. చిత్తూరు నగర ప్రెస్ క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొత్త పాలక మండలి ఆలయ ఆదాయానికి గండికొడుతోందని ఆరోపించారు. ఆలయ పవిత్రత, ప్రతిష్ఠ, భూముల పరిరక్షణపై ఆందోళనలు చేసి, అవకతవకలను సీఎం చంద్రబాబు, దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. పాలక మండలి ఏర్పాటులో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని వాపోయారు. అవకతవకలను ప్రశ్నించిన బీసీ సంఘం రైతు నాయకుడు గంపల గంగరాజుపై అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బీసీ సంఘం నాయకులు నారాయణస్వామి, కోదండ, మురుగయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రయోజన పథకాలను సద్వినియోగం చేసుకోండి

సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఆర్ఎం మాణిక్యంశెట్టి

సదుం: మహిళలు ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న భవిష్యత్ ప్రయోజన పథకాలైన జీవన జ్యోతి, జీవన సురక్ష, అటల్ పింఛన్ యోజన జీవిత బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఆర్ఎం మాణిక్యంశెట్టి సూచించారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో స్వయం సహాయక సంఘాల అభివృద్ధిపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ సంఘాల నిర్వహణ, ఆర్థిక క్రమశిక్షణ, బ్యాంక్ లింకేజీ రుణాలు, వడ్డీ రాయితీలు, పెంచిన రుణ పరిమితి, బ్యాంకు ఖాతాలకు ఆధార్, మొబైల్ నెంబర్ల అనుసంధానం తదితర అంశాలపై వివరించారు. అనంతరం ఆయన సంఘాలకు రూ.కోటి రుణాల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు రీజనల్ ఆఫీసర్ మహ్మద్‌అలీ, బ్యాంక్ మేనేజరు చంద్రానాయక్, ఏపీఎం సురేశ్‌రెడ్డి, సీసీలు వెంకటనారాయణరావు, రమణారెడ్డి, సంఘమిత్రలు, సభ్యులు పాల్గొన్నారు.

రాగిమాకులపల్లెలో చోరీ

రామసముద్రం: మండలంలోని రాగిమాకులపల్లెకు చెందిన వెంకటరమణ ఇంట్లో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితుడి కథనం మేరకు... సోమవారం రాత్రి చంద్రగ్రహణం సందర్భంగా గ్రామంలోని రామాలయంలో భజన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటరమణ కుటుంబసభ్యులు వెళ్లారు. ఈ సమయంలో దుండగులు ఇంటిముందున్న బల్బును పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. బీరువా తాళాలు ధ్వంసంచేసి అందులోని 15గ్రాముల రెండు జతల కమ్మలు, మాటీలు, రూ.10వేలు నగదును దోచుకెళ్లారు. బాధితుడు మంగళవారం ఎస్ఐ సోమశేఖర్‌కు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని చోరీపై ఆరాతీసి కేసు దర్యాప్తు ప్రారంభించారు.

స్పెయిన్ దేశీయులకు ఆత్మశాంతి కలగాలంటూ ర్యాలీ



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న యువత

పుంగనూరు రూరల్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్పెయిన్ దేశీయుల ఆత్మకు శాంతి జరగాలంటూ పుంగనూరు యువత మంగళవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించింది. స్థానిక నగిరివీధి నుంచి మౌనంగా కొవ్వొత్తులు వెలిగించుకుని బజారువీధి, తహసీల్దార్ కార్యాలయం, ఇందిరాసర్కిల్, ప్రైవేటు బస్టాండ్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ చేకురున్నారు. కార్యక్రమంలో గిరిధర్, రాజన్న, రమేశ్, వెంకటేశ్, పరమేశ్, మహ్మద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల రక్షణ కోరిన ప్రేమజంట

పుంగనూరు రూరల్: తల్లిదండ్రుల నుంచి తమకు రక్షణ కల్పించాలని ఓ ప్రేమజంట మంగళవారం పోలీసులను ఆశ్రయించింది. పుంగనూరు పట్టణంలోని మేలుపట్లకు చెందిన ఉమ(20) అదే కాలనీకి చెందిన వాహేబ్(22) మూడేళ్లుగా ప్రేమించుకున్నారు. రెండు రోజుల క్రితం వివాహం చేసుకున్నారు. మంగళవారం పోలీసుస్టేషన్ చేరుకుని తమకు పెద్దల నుంచి రక్షణ కల్పించాలని కోరారు. ఇరువురి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.

ఎమ్మార్ వ్యాక్సిన్‌పట్ల నిర్లక్ష్యం వద్దు

సోమల: చిన్నపిల్లలకు వేస్తున్న ఎమ్మార్ వ్యాక్సిన్ పట్ల నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిణి డాక్టర్ సోనియా అన్నారు. మంగళవారం సోమల మండలం పరిధిలోని గట్టువారిపల్లె, సంజాంపేట, కమ్మపల్లె పాఠశాల విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు వేశారు. అనంతరం ఎమ్మార్ టీకాపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రవిచంద్రన్, రహీమా, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	పిదా
తాజ్‌మహల్	గౌతమ్‌నంద
గోకుల్	దర్శకుడు
ఎస్ఎస్ఆర్	నక్షత్రం